epaper.vaartha.com

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

PUBLISHED FROM KARIMNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

WWW.VAARTHA.COM

8-2-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 8, పేజీలు : 8+16 వెల : 6.50

కరీంనగర్

fb.com/vaartha

గడపగడపకూ వెళ్లండి:
బిజెపి ఎంపీలకు ప్రధాని సలహా 5లో

అదానీకోసం రూల్స్ మార్చేశారు: రాహుల్

చావులోనూ వీడని బంధం

విపత్తులో కన్ను తెరచిన శిశువు

క్షతగాత్రుల తరలింపు

కూలిన ఇళ్ల మధ్యన ఇరుక్కున్న పిల్లలు

గూడు చెదిరె..

గుండెలు పగిలె!

టర్కీలో 4 వేలు.. సిరియాలో రెండువేలు దాటిన మృతులు

ఆస్పత్రుల్లో విలవిల్లాడుతున్న వేలాదిమంది

బాధితులకు అండగా భారత్ నుంచి సహాయక బృందాలు

మృతుల సంఖ్య 20 వేలు దాటవచ్చని డబ్ల్యూహెచ్ఒ అంచనా

అంకారా, ఫిబ్రవరి 7: టర్కీ, సిరియాదేశాల్లో సంభవించిన భూకంపంలో మృతుల సంఖ్య మంగళవారానికి భారీగా పెరిగింది. సోమవారం తెల్లవారుజామున మొదటి ప్రకంపనలు రాగా, ఆ తర్వాత 200కుపైగా సార్లు వరుస ప్రకంపనలు సంభవించడంతో ఆ రెండు దేశాల ప్రజలు ఊపిరి బిగపట్టుకొని జీవిస్తున్నారు. మంగళవారం రెండు దేశాల్లో కలిపి మృతుల సంఖ్య 5 వేలకుపైగా నమోదైంది. గాయపడినవారి సంఖ్య వేలల్లో ఉంది. శిథిలాలను తొలగించేకొద్దీ మృతుల సంఖ్య పెరుగుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఒ) పేర్కొంది. 20 వేలమందికిపైగా మరణించి ఉంటారని అంచనా వేసింది. ఒక్క టర్కీలోనే ఇప్పటివరకు 4 వేలకుపైగా మరణించారని ఓ సహాయక సంస్థ తెలిపింది. సిరియాలో మరణాల సంఖ్య 1600 దాటిందని తెలిపింది. టర్కీలో ≫2

మళ్లీ హైకోర్టుకు..

ఎమ్మెల్యేలకు ఎర కేసులో సిబిఐ విచారణపై స్టేకు పిటిషన్

చీఫ్ జస్టిస్ అనుమతి తీసుకోవాలని సింగిల్ బెంచ్ వెల్లడి..

సుప్రీం'లో దాఖలైన పిటిషన్‌పై నేడు విచారణ

హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: రాష్ట్రంలో సంచలనం రేపిన ఎంఎల్ఎలకు ఎర కేసుకు సం బంధించి సిబిఐ విచారణ జరగకుండా హైకోర్టు నుంచి స్టే పొందేం దుకు ప్రయత్నిస్తున్న రాష్ట్ర సర్కారు ఇదే విషయమై మంగళవారం ఉన్నత న్యాయస్థానాన్ని మరోసారి తలుపులు తట్టింది. దీనిపై ఈ కేసును మొదట విచారించిన సింగి ల్ బెంచ్‌లో సర్కారు పిటిషన్ దాఖలు చేయగా దీనిపై చీఫ్ జస్టిస్ అనుమతి పుంటేనే విచారిస్తామని బెంచ్ చెప్పడంతో పాటు తదుపరి విచారణను బుధవారానికి వాయి దా వేసింది. మరోవైపు ఇదే కేసుపై సర్కారు సుప్రీం కోర్టులోనూ అత్యవసర పిటిషన్ దాఖలు చేయగా దీనిపై బుధవారం విచారిస్తామని చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ తెలిపారు.

రాష్ట్రంలో ఫాం హౌస్ కుట్ర కేసుగా పిలువబడుతున్న ఎంఎల్ఎలకు ఎర కేసు ను సిబిఐ విచారణ నుంచి తప్పించేందుకు రాష్ట్ర సర్కారు శతవిధాల ప్రయత్నా లు చేయసాగింది. ఈ కేసు విచారణకు సిట్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణ యించగా సిట్‌ను రద్దు చేసిన హైకోర్టు సింగిల్ బెంచ్ ఈ కేసు విచారణను సిబి ఐకి అప్పగించడం తెలిసిందే. గత డిసెంబర్ 26వ తేదీన హైకోర్టు సింగిల్ బెంచ్ దీనిపై ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సర్కారు డివిజన్ బెంచ్‌కు వెళ్లడం విదితమే. డివిజన్ బెంచ్ సైతం సింగిల్ బెంచ్ తీర్పునే సమర్థిస్తూ సోమవారం నాడు తీర్పు చెప్పడంతో సర్కారుకు షాక్ తగిలింది. దీనిపై సుప్రీం కోర్టులో సవాల్ చేస్తామని. ఇందుకోసం సింగిల్ బెంచ్ తీర్పును మూడు వారాల పాటు సస్పెన్స్‌లో వుంచాలని సర్కారు కోరినా ఇందుకు డివిజన్ బెంచ్ అంగీకరించక పోవడం గమనార్హం. దీంతో సర్కారు చివరి ప్రయత్నం గా మంగళవారం నాడు ఓవైపు ఇదే విషయమై హైకోర్టు సింగిల్ బెంచ్‌లో మరోసారి అత్యవసర పిటిషన్ దాఖలు చేస్తూ సుప్రీం కోర్టుకు వెళ్లేందుకుగానూ సిబిఐ విచారణపై స్టే ఇవ్వాలని కోరింది. దీనికి స్పందించిన సింగిల్ బెంచ్ ఈ కేసుకు సంబంధించి చీఫ్ జస్టిస్ ఉజ్వల్ భుయాన్ అనుమతి పొందాలని, ఆయన అంగీకరిస్తేనే ఈ కేసును పరిశీ లిస్తామని తెలిపారు. బుధవారం నాడు సిజె అనుమతి తీసుకుంటామని సర్కా రు తరపున వాదించిన అడ్వకేట్ జనరల్ తెలిపారు. ఇదే సమయంలో ఈ కేసు కు సంబంధించి సిబిఐ ఇంత వరకు విచారణ ఏమైనా చేబట్టిందా? ఎఫ్ఐఆర్ దాఖలు చేసిందా? అని సింగిల్ బెంచ్ న్యాయమూర్తి ≫2

పాత బస్తీకి కొత్తరూపు!

వందల కోట్లతో అభివృద్ధి పనులు

మెరుగైన తాగునీటి సౌకర్యం

పర్యాటక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి

ఉన్నత స్థాయి సమీక్షలో మంత్రి కెటిఆర్

మంగళవారం పాతబస్తి అభివృద్ధిపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన మంత్రి కెటిఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: పాతనగరం అభివృద్ధిపై పురపాలకశాఖ మంత్రి కె.తారకరామారావు ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం తొలి రోజు నుంచి పాటు పడుతూ వస్తుందని, ఇప్పటికే హైదరాబాద్ నగరం నాలుగు దిశల విస్తరిస్తూ అద్భుతమైన ప్రగతితో ముందుకు పోతుందన్నారు. ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా నగరాన్ని నలుమూలల అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వం లక్ష్యమని, ఇప్పటి వరకు ఇదే ఆలోచనలతో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామన్నారు. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ కార్యాల యంలో జరిగిన సమావేశంలో మంత్రి మహమూద్ అలీ, ఎంఐఎం సభ పక్షనేత అక్బరుద్దిన్ ఓవైసి, చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యాదర్శి శాంతి కుమారి, పురపాలక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్‌కుమార్, జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ, జలమండలి, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

పాతబస్తీ ప్రాంతంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి వివరాలను అధికారులు ఈ సమావేశంలో అందజేశారు. జిహెచ్ఎంసి చేపట్టిన ఎస్ఆర్‌డిపి కార్యక్రమంలో పాతబస్తీ ప్రాంతంలోనూ భారీగా రోడ్ నెట్‌వర్క్ బలోపేతానికి సంబంధించి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. ఇందులో ఇప్పటికే పలు ఫ్లైఓవర్‌లు, రోడ్డు నిర్మాణం పూర్తయిందని మంత్రి కెటి ఆర్ తెలిపారు. ఈ కార్యక్రమం కింద దాదాపు వందల కోట్లతో నిధులతో అనేక పనులు కొనసాగుతున్నాయన్నారు. జిహెచ్ఎంసి చేపట్టిన సిఆర్ఎంసి కార్యక్రమం ద్వారా ప్రధాన రోడ్ల నిర్వహణ కూడా ప్రభావవంతంగా ≫2

జెఇఇ మెయిన్స్‌లో మెరిసిన తెలంగాణ విద్యార్థులు

6లో

ముగ్గురికి 100 ఎన్‌టిఎ స్కోర్

ఏప్రిల్‌లో రెండవ విడత పరీక్షలు

మెయిన్ మొదటి విడతలో 20 మందికి 100 ఎన్‌టిఎ స్కోర్

ఫలితాలను ప్రకటించిన ఎన్‌టిఎ

16 మంది డిఎస్పీల బదలీ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి7: రాష్ట్రంలో 16 మంది డిఎస్పీలను రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం రాత్రి బదిలీ చేసింది. ఈమేరకు రాష్ట్ర డిజిపి అంజనీకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. మహబూబాబాద్ ఎస్‌డిపిఓగా ఉన్న పి.సాదయ్య బెల్లంపల్లి ఏసిపీగా బదిలీ అయ్యారు. సైబరాబాద్ క్రైమ్స్ ఏసీపీగా ఉన్న ఎస్.వి. హరికృష్ణ ఎల్‌బి నగర్ ట్రాఫిక్ ఏసీపీగా బదిలీ అయ్యారు. నిజామాబాద్ టాస్క్‌ఫోర్స్ ఏసీపీగా ఉన్న ఎం.కిరణ్‌కుమార్ నిజామాబాద్ టవున్‌లో లా అండ్ ఆర్డర్ ఏసీపీగా బదిలీ అయ్యారు. నిజామాబాద్ లా అండ్ ఆర్డర్ ఏసీపీగా ఉన్న ఎ. వెంకటేశ్వర్లును చీఫ్ ఆఫీస్‌లో రిపోర్టు చేయాల్సిందిగా ఉత్తర్వులు ఇచ్చారు.రాచకొండ పీడీ సెల్ ఏసీపీ ఆర్.సంజయ్‌కుమార్ సైఫాబాద్ ఏసీపీగా బదిలీ అయ్యారు. సైఫాబాద్ ఏసీపీగా ఉన్న సిహెచ్.వేణుగోపాల్‌రెడ్డిని చీఫ్ ఆఫీస్‌లో రిపోర్టు చేయాల్సిందిగా ఉత్తర్వు లు ఇచ్చారు. హైదరాబాద్ సిసిఎస్ ఎసీపీ సిహెచ్ శ్రీధర్ బంజారాహిల్స్ ఏసీపీగా బదిలీ అయ్యారు. బంజారాహిల్స్ ఏసీపీగా ఉన్న ఎం.సుదర్శన్ జూబ్లీహిల్స్ ఏసీపీగా బదిలీ అయ్యారు.కొంపల్లి సిఐడి డిఎస్పిగా ఉన్న పి.సుబ్బయ్య జూబ్లీహిల్స్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన ఏసీపీ పోస్టుకు బదిలీ అయ్యారు. పోస్టింగ్ కోస వేచియున్న డిఎస్పి కె.వెంకట్‌రెడ్డికి మేడ్చెల్ ట్రాఫిక్ ఏసీపీగా పోస్టింగ్ ఇచ్చారు. జగిత్యాల డిఎస్పి బొజ్జా రామానుజం సత్తుపల్లి ఏసీపీగా బదిలీ అయ్యారు. హైదరాబాద్ ఇంటెలిజెన్స్ డిఎస్పిగా ఉన్న కస్తూరి శ్రీనివాస్ అంబర్‌పేట ఏసీపీ (కొత్తగా ఏర్పాటు)గా బదిలీ ≫2

అప్పుల ఊబిలోకి రాష్ట్రం

కెసిఆర్ కుటుంబ పాలనకు రోజులు దగ్గర పడ్డాయి

కాంగ్రెస్ పాలనలోనే సుభిక్షం: పిసిసి చీఫ్ రేవంత్

రామప్ప ఆలయం నుంచి పాదయాత్ర

ములుగు జిల్లాలో మంగళవారం రైతులతో ముచ్చటిస్తున్న రేవంత్‌రెడ్డి

ములుగు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త : కెసిఆర్ కుటుంబ పాలనను అంతం చేసి, తెలంగాణ రాష్ట్రంలో సుపరిపాలన అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అన్నారు. హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆధ్వర్యంలో రెండవ రోజు పాదయాత్ర వెంకటాపూర్ మండలంలోని యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం నుండి మంగళవారం ప్రారంభించారు. రామప్ప దేవాలయంలోని రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపి పాదయాత్ర ప్రారంభించారు. కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, మల్లు రవి, గంద్ర సత్యనారాయణ, ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడి పాలంపేట రామప్ప చెరువు మత్తడి నుండి కేశవాపూర్, నర్సాపూర్, సింగరకుంట పల్లె, పాపయ్య పల్లె, బండారు పల్లి గ్రామాల మీదుగా ములుగు కు చేరుకొని రోడ్ షోలో ఆయన ప్రసగించారు. పాలంపేట నుండి కాలినడకన ఆయన నర్సాపూర్ చేరుకొని అక్కడ భోజన విరామం తీసుకొని తిరిగి పాదయా త్రను ప్రారంభించారు. మండలంలోని కేశవాపూర్ గ్రామ శివా రులోని మిరప తోటలో రైతులు, కూలీలతో కలిసి మాట్లాడి వారి సమస్యలను తెలుసు కున్నారు. కూలీలు రేవంత్ రెడ్డికి, సీతక్కకు, మల్లురవికి కూలీలు తెచ్చుకున్న సద్దన్నం ముద్దలు తినిపించారు. ములుగులో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దుర్మా ర్గమైన కుటుంబ పాలన కొనసాగుతుందని, కేసిఆర్ పాలనను ప్రజలు త్వరలో అంతమొం దిస్తారని ఆయన తెలిపారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి తన స్వప్రయోజనాలకు పనిచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నా రు. గడిచిన ఎనిమిదేళ్లలో లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేశారని ఆయన విమర్శించారు. డబుల్ బెడ్రూం ఇళ్లు, నిరుద్యోగ భృతి, ఉద్యోగ అవకా శాలు, రుణమాఫీ, దళితులకు 3 ఎకరాల భూమి, ఫీజు రీ ఎంబర్స్‌మెంట్, ఎక్కడ పోయాయ ని, ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను కేసిఆర్ మోసం చేస్తున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన ఉద్యమకారుల కుటుంబాలను పట్టించుకోవడం లేదని, తెలంగాణ ద్రోహులకు పెద్దపీట వేసి మంత్రి పదవులు కట్టబెట్టిన కేసిఆర్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని రేవంత్ రెడ్డి అన్నారు. జనవరి 1 వ తేదీ 2024 న కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని, బలరాం నాయక్, సీతక్క నేతృత్వంలో ములుగు జిల్లాకు సమ్మక్క సారలమ్మ పేరుకు జీవో ≫2

కెసిఆర్ పెన్షన్ పేరుతో రైతులకు మరో వరం?

జాతీయ స్థాయిలో రైతులను ఆకర్షించే వ్యూహం

ఎన్నికల ముందు ప్రకటనకు కెసిఆర్ కసరత్తు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి7: బిఆర్ఎస్ అధినేత,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పార్టీ విస్తరణకు రైతులనే కేంద్రం చేసుకోనున్నారు. రైతులు రాజకీయాల్లోకి రావాలని ఆయన పిలుపునిస్తున్నారు. రైతులకు మరింత దగ్గరయ్యేందుకు 'కెసిఆర్ పెన్షన్' పేరుతో దేశం దృష్టిని మళ్లించే సంచలన స్కీమ్ ప్రకటనకు సర్వం సిద్ధం చేస్తున్నారని విశ్వసనీయంగా తెలిసింది. వ్యవసాయ భూమి పట్టా పాస్ బుక్ ఉన్న ప్రతి రైతుకూ ఈ పథకాన్ని వర్తింపజేయాలన్న కృతనిశ్చయంతో ఉన్నారు.ప్రభుత్వంవద్ద ఉన్న రైతుబంధు పథకం లెక్కల ప్రకారం 68లక్షల పైచిలుకు కుటుంబాలకు ఆర్థిక ≫2

10 మంది అధికారులకు ఐఐఎస్ హోదా

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి7: రాష్ట్రానికి చెందిన పదిమంది సీనియర్ అధికారులకు ప్రభుత్వం ఐఏఎస్ హోదా కల్పించింది. వీరిలో జల్ద అరుణశ్రీ.ఎ.నిర్మల కాంతివెస్లీ,కోటా శ్రీవాస్తవ,చెక్కా ప్రియాంక, బడుగు చంద్రశేఖర్,కోరం అశోక్‌రెడ్డి, హరిత,వెంకట నర్సింహారెడ్డి, కాత్యాయని, నవీన్ నికోలస్‌లకు ఐఏఎస్ హోదా దక్కింది. జనవరిలో ఢిల్లీలో రాష్ట్రఅధికారులకు యుపీఎస్సీ ఇంటర్వ్యూలు నిర్వహించింది. ఇంటర్వ్యూ ఫలితాలను రాష్ట్ర ప్రభుత్వానికి మంగళవారం పంపినట్లు తెలిపింది.ఐదు నాన్ స్టేట్ సివిల్ సర్వీస్ ఖాతాలో, మరో 5స్టేట్ సివిల్ సర్వీసెస్ ఖాతాలో 10 మందికి ఐఏఎస్‌కు ఎంపికయ్యారు. ఇందులో రెవెన్యూ కోటాలో ఐదుగురికి, నాన్ రెవెన్యూ కోటాలో ఐదుగురికి హోదా దక్కింది.

మే లో 'సెట్'లు పూర్తి

7లో

ఎంసెట్, ఇసెట్, ఐసెట్‌ల షెడ్యూలు విడుదల చేసిన మంత్రి సబిత

యాదాద్రి తరహాలో వేములవాడ

వేములవాడ, ప్రభాతవార్త: భారతదేశంలోనే దక్షిణకాశీగా పేరుగాంచిన ప్రసిద్ధ శైవక్షేత్రం వేములవాడకు రానున్న రోజుల్లో యాదాద్రి తరహాలో అత్యద్భుతంగా అభివృద్ధి చేస్తామని మంత్రి కేటిఆర్ పేర్కొన్నారు. మహాశివరాత్రి జాతరను పురస్కరించుకొని చేసే ఏర్పాట్లతో పాటు వేములవాడ క్షేత్రం అభివృద్ధిపై మంత్రి కేటిఆర్ ఎమ్మెల్యే రమేష్‌బాబు, అధికారులతో హైదరాబాద్‌లో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కేటిఆర్ మాట్లాడుతూ మహాశివరాత్రి ఉత్సవాలకు దేశంలోని అనేక ప్రాంతాల నుండి వేములవాడకు భక్తులు భారీగా విచ్చేస్తారని, ఆ మేరకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ముఖ్యంగా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా పట్టణం మొత్తంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ముందస్తు జాగ్రత్తగా అదనపు అంబులెన్స్‌లు, ఫైర్ అంబులెన్స్‌లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వేములవాడ జాతరకు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు అదనపు నిధులను కేటాయిస్తామని తెలిపారు.

ప్రతి ఏడాది శివరాత్రి వేడుకల సందర్భంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని, ఇం దుకోసం రాష్ట్ర సాంస్కృతిక శాఖతో సమ న్వయం చేసుకోవాలని సూచించారు. అలాగే వేములవాడ గుడిచెరువు బండ్‌ను వరంగల్ తరహాలో నిర్మించనున్నట్లు మంత్రి కేటిఆర్ పేర్కొన్నారు.

డిఎస్పీల బదలీ

>> అయ్యారు. రాజన్న సిరిసిల్ల డిసిఆర్‌బి డిఎస్‌పిగా ఉన్న బి.కిషన్ వరంగల్ లా అండ్ ఆర్డర్ ఏసీపీగా బదిలీ అయ్యారు. వరంగల్ లా అండ్ ఆర్డర్ ఏసీపీగా ఉన్న కె.గిరికి చీఫ్ ఆఫీస్‌లో రిపోర్టు చేయాల్సిందిగా ఉత్తర్వులు ఇచ్చారు. గతంలో చీఫ్ ఆఫీస్‌లో రిపోర్టు చేయాల్సిందిగా ఉత్తర్వులు పొందిన యాదాద్రి ఏసీపీ కె.నరసింహారెడ్డి ఇప్పుడు అక్కడే నియామకం అయ్యారు. భువనగిరి ట్రాఫిక్ ఏసీపీగా ఉన్న యాదిగిరిగుట్ట ఏసీపీగా బదిలీ అయ్యారు.

టర్కీలో క్షతగాత్రులను తరలిస్తున్న సహాయక సిబ్బంది

భూకంపబాధితులకు సహాయం చేయడానికి టర్కీ చేరుకున్న భారత సిబ్బంది

గూడు చెదిరె.. గుండెలు పగిలె!

>> 20 వేలమంది, సిరియాలో 2 వేలమంది గాయపడ్డారని పేర్కొంది. వరుస ప్రకంపనాలతో ఇరు దేశాల్లోనూ వేలాది భవంతులు నేలమట్టమయ్యాయి. శిథిలాల కింద చిక్కుకున్నవారి కోసం సహాయక సిబ్బంది గాలిస్తున్నారు. కొన్నిచోట్ల శిథిలాల అడుగు నుంచి బాధితులు ఆర్తనాదాలు చేస్తుండటంతో పరిస్థితి భయానకంగా మారింది. టర్కీలోని హతయ్ ప్రావిన్స్‌లో ఓచోట ఏడేళ్ల బాలికను శిథిలాల నుంచి రెస్క్యూ సిబ్బంది బయటకు తీయగా..ఆ బాలిక బయటకు రాగానే మా అమ్మ ఎక్కడ..? అని అడగటంతో రెస్క్యూ సిబ్బంది నివ్వెర పోయారు.

తీవ్రంగా దెబ్బతిన్న లిమాక్ ఓడరేవు, గ్యాస్ పైపు లైన్లు

మధ్యదరా సముద్రంలోని టర్కీ నగరం ఇసికందరన్‌లోని లిమాక్ ఓడరేవు భూకంపం వల్ల తీవ్రంగా దెబ్బతిన్నది. అక్కడ కంటైనర్లను ఉంచిన ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగింది. దాంతో, భారీగా అగ్ని కీలలు ఎగిసి పడుతున్నాయి. టర్కీలోని విద్యుత్ వ్యవస్థ, సహజవాయు పైపు లైన్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. గాజాయాంటెప్, హటే, కహ్రామన్మరాస్ ప్రావిన్సులకు పైపులైన్ ద్వారా జరిగే గ్యాస్ సరఫరాలను నిలిపివేసినట్లు టర్కీ ప్రభుత్వరంగ పైపులైన్ ఆపరేటర్ బోటాస్ తెలిపింది. కహ్రామన్మరాస్‌లోని పైపులైన్ భూకంప కేంద్రానికి అత్యంత సమీపంలో ఉండటంతో తీవ్రంగా దెబ్బతిన్నదని తెలిపింది. దాంతో, ఆస్పత్రులు, ఆహారశాలలకు గ్యాస్ సరఫరా, విద్యుత్ పునరుద్ధరణకు అత్యవసర సేవల కింద చర్యలు చేపట్టామని అధికారులు తెలిపారు. తమ మొబైల్ విద్యుత్ ప్లాంట్లను ఆయా ప్రదేశాలకు పంపినట్లు టర్కీ విద్యుత్ కార్పొరేషన్ తెలిపింది.

కూలిన జైలు భవనం, పారిపోయిన ఐఎస్ ఉగ్రవాదులు

సిరియాలో భూకంపం ఒవైపు అక్కడి ప్రజల జీవితాల్లో విషాదం నింపగా..మరోవైపు భూకంపానికి ఓ జైలు భవనం కూలిపోగా.. అదే అదనుగా భావించిన ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు జైలు అధికారులపై తిరగబడి పారిపోయారు.

నైరుతి సిరియాలోని రాజో ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. అక్కడి జైలులో దాదాపు 2వేలమంది ఖైదీలున్నారు. వారిలో దాదాపు 1300మంది ఐఎస్ ఉగ్రవాదులే. భూకంపానికి జైలు భవనం కూలిపోవడంతో అందులోని ఖైదీలు కొందరు తిరగబడ్డారు. ఆ క్రమంలో 20మంది ఐఎస్ ఉగ్రవాదులు పారిపోయారని జైలు అధికారులు తెలిపారు. జిహాదీలను విడిపించడం కోసం కొన్ని వారాల క్రితం అక్కడి రాఖా జైలుపై దాడి జరిగింది. వారాల వ్యవధిలోనే భూకంపం రావడంతో తాజా ఘటన జరిగింది.

టర్కీ, సిరియాలకు భారత సహాయక బృందాలు

భారీ భూకంపంతో అల్లకల్లోలంగా మారిన టర్కీ, సిరియా దేశాల్లోని ప్రజల్ని కాపాడేందుకు భారత ప్రభుత్వం తనవంతు సాయాన్ని అందిస్తోంది. శిథిలాల్లో చిక్కుకున్న బాధితుల్ని వెలికి తీసేందుకు నిపుణులైన ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు, వారికి అవసరమైన పరికరాలు, బాధితులకు ఔషధాలు, ఇతర సామగ్రిని భారత ప్రభుత్వం పంపిస్తోంది.

ఇప్పటికే కొన్ని బృందాలు టర్కీకి చేరుకున్నాయి. మంగళవారం ఉదయం వాయుసేనకు చెందిన సి 17 ఐఎఎఫ్ విమానంలో 50మంది సిబ్బందితోపాటు అవసరమైన సామగ్రిని పంపించారు. ఆ తర్వాత కాసేపటికే రెండో విమానం కూడా బయలుదేరింది. వైద్యులు, ఇతర సహాయక సిబ్బందితో మరో రెండు విమానాలను కూడా పంపించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. టర్కీ, సిరియాల్లో సహాయక చర్యలను భారత విదేశాంగశాఖ పర్యవేక్షిస్తోంది. టర్కీ, సిరియాలకు సహాయక బృందాలను పంపిస్తామని ప్రధానమంత్రి కార్యాలయం(పిఎంఒ) ఇప్పటికే ప్రకటించింది.

అప్పుల ఊబిలోకి రాష్ట్రం

>> ఇస్తామని ఆయన తెలిపారు. ములుగు జిల్లాలో అటవీ భూములు అధికంగా ఉన్నాయని, సుమారు లక్ష ఎకరాలు పోడు భూములు నిరుపేదలు సాగుచేసుకుంటున్నారని, ప్రభుత్వం వారికి పట్టాలివ్వడం లేదని ఆయనఅన్నారు.కాంగ్రేస్ అధికారంలోకి రాగానే పోడు భూముల రైతులకు పట్టాలిస్తామని తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన యూనివర్శిటీ ఏర్పాటులో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలునిర్లక్ష్యం వహిస్తున్నాయని, ఒకరి మీద ఒకరు బురదజల్లుకుంటూ కాలయాపన చేస్తున్నారని అన్నారు. ములుగు జిల్లాలోని కొత్త మండలాలైన మల్లంపల్లిని మండలంగా ప్రకటిస్తామని తెలిపారు. తెలంగాణ ఇచ్చింది సోనియా గాంధీ, తెచ్చింది కాంగ్రేస్ పార్టని, కేసిఆర్‌కు విశ్వాసం లేదని అన్నారు. ఈ బహిరంగ సభలో కాంగ్రేస్ నాయకులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, నామా కరంచంద్ గాంధీ, బైరెడ్డి భగవాన్ రెడ్డి, వంగ రవియాదవ్, ఎండీ. చాంద్ పాషా, చెన్నోజు సూర్యనారాయణ, చింతనిప్పుల బిక్షపతి, జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మంగళవారం భూటాన్ పార్లమెంటరీ బృందం రాష్ట్రపతి ముర్మును కలిసిన దృశ్యం

మళ్లీ హైకోర్టుకు..

>> ప్రశ్నించగా అటువంటిది జరగలేదని, అయితే సిబిఐ నుంచి కేసు బదలాయింపు కోసం ఒత్తిళ్లు వస్తున్నాయని అడ్వకేట్ జనరల్ తెలిపారు. సుప్రీం కోర్టుకు వెళ్లేందుకు ఎంత గడువు కావాలని న్యాయమూర్తి కోరగా వారం రోజుల గడువు కావాలని అడ్వకేట్ జనరల్ వెల్లడించారు. ఇదే సమయంలో ఈ కేసును సిబిఐకి బదలాయించే విషయంలో రాష్ట్ర సర్కారు స్పందించడం లేదని డిప్యూటీ సోలిసిటర్ జనరల్ న్యాయమూర్తికి వివరించారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి ఈ కేసు విచారణను బుధవారానికి వాయిదా వేసింది. మరోవైపు ఇదే కేసుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తరపున సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది దుశ్యంత్ దవే మంగళవారం నాడు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసును సిట్ విచారణ నుంచి తప్పించి సిబిఐకి ఇవ్వడం ఎంతమాత్రం సరికాదని దవే కోర్టుకు తెలిపారు. ఇలా చేయడం వల్ల సిట్ ఇప్పటి వరకు చేసిన దర్యాప్తు అంతా వృధాగా మారుతుందని ఆయన వెల్లడించారు. ఈ కేసులో తెలంగాణ హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పు సరైనది కాదని ఆయన సుప్రీం ధ ర్మాసనానికి తెలిపారు. ఈ కేసును బుధవారం విచారిస్తామని చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ తెలిపారు. దీంతో ఎంఎల్ఎలకు ఎర కేసులో సర్కారు ప్రయత్నాలు ఏ మేరకు ఫలిస్తాయన్నది బుధవారం తేలిపోనుంది.

అమెరికాలో మధిర విద్యార్థి మృతి

మధిర ప్రభాతవార్త: అమెరికాలో గన్‌మిస్ ఫైర్ అయి ఖమ్మం జిల్లా పరిధిలో మధిరకు చెందిన మహంకాళి అకిల్‌సాయి మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. 13నెలల కిందట అకిల్‌సాయి ఎంఎస్ చదివేందుకు అమెరికాలోని అప్పర్ను యూనివర్సిటీకి వెళ్ళాడు. అక్కడ పార్ట్ టైంగా గ్యాస్ స్టేషన్లో పనిచేస్తున్నాడు. అమెరికా కాలమానం ప్రకారం సోమవారం రాత్రి 10గంటల సమయంలో సెక్యూరిటీ గార్డు దగ్గర తుపాకీ చూస్తున్న సమయంలో మిస్‌ఫైర్ అయి తలలోకి బుల్లెట్ దూసుకుపోయింది. అప్రమత్తమైన సిబ్బంది అస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ అకిల్‌సాయి మృతి చెందాడని తల్లిదండ్రులకు సమాచారం వచ్చినట్టు తెలిపారు.

వారం - వర్జ్యం

8-2-2023 బుధవారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తి ధనిష్ఠ

తదియ, తె.04-23; పుబ్బ సా.06-49

వర్జ్యం రా.02-31 ల 04-13

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

వారాఫలం

మేషం: ఆరోగ్య సమస్యలుంటాయి. శుభ కార్యాలకు హాజరవుతారు.వాహన ప్రాప్తి.

వృషభం: ఆకస్మిక ప్రయాణం చేస్తారు. ధర్మ రక్షణకై పాటుపడతారు.

మిథునం: విలువైన వస్తువులు కొనుగోలు. శుభ వార్తలు వింటారు.

కర్కాటకం: వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

సింహం: ఆదాయానికి తగిన ఖర్చులు. క్రయ-విక్రయాలు లాభదాయకం.

కన్య: వృధా కాలక్షేపం చేస్తారు. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

తుల: ఆలోచనలు ఫలించే సూచనలున్నాయి. దేవాలయాలు సందర్శిస్తారు. గృహ యోగం.

వృశ్చికం: విలాసవంతమైన జీవితం పట్ల మక్కువ ఏర్పడుతుంది. చర్చలు వాయిదా.

వృశ్చికం: అకారణంగా ఆందోళనకు లోనవుతారు. స్త్రీలకు శుభ యోగం.

మకరం: చిరు వ్యాపారులకు సామాన్యం. క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

కుంభం: ఉత్సాహంగా గడుస్తుంది. సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు.

మీనం: విశేష వస్తువులు సమకూర్చుకుంటారు. నూతన వ్యక్తులతో పరిచయం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

కొత్తరూపు!

>> కొనసాగుతుందన్నారు. జనావాసాలు అధికంగా ఉన్న పాతబస్తీలాంటి ప్రాంతాల్లో రోడ్డు వైడనింగ్ కార్యక్రమం కొంత సవాలుగా మారిందన్నారు. అయితే రోడ్డు వైడనింగ్ తప్పనిసరి అయిన ప్రాంతాలలో ఇందుకు సంబందించిన పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పాతబస్తీలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల కోసం అవసరమైన మరిన్న భూసేకరణ నిదులను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇప్పటికే ట్రాఫిక్ జంక్షన్‌లతో పాటు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం, అవసరమైన చోట మూసిపై బ్రిడ్జిల నిర్మాణానిన వేగవంతంగా కొనసాగిస్తుందన్నారు. చార్మినార్ పాదచారుల ప్రాజెక్టు పనులు సైతం దాదాపుగా పూర్తికావొచ్చు అన్నారు.

ప్రతి ఒక్కరికి సరిపడా తాగునీరు అందించాలన్న ఒక బృహత్ సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకుపోతుందన్నారు. అందులో భాగంగా హైదరాబాద్ నగరంలో తాగునీటి సరఫరా సంతృపికర స్థాయిలో ఉందన్నారు. గత ఎనిమిది సంవత్సరాలలో పాతబస్తీ పరిధిలోనూ తాగునీటి సరఫరా మెరుగుపడిందన్నారు. ఇందుకోసం వివిధ తాగునీటి సౌకర్యాల అభివృద్ధి కోసం సుమారు1200 కోట్లకుపైగా ఖర్చుచేసిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఉచిత తాగునీటి సరఫరా పథకంలో భాగంగా పాతబస్తీ రెండున్నర లక్షలకుపైగా నల్లా కనెక్షల ద్వారా ఉచిత తాగునీరు అందుతుందన్నారు జలమండలి ద్వారా మురికి నీటి వ్యవస్థ బలోపేతానికి అనేక కార్యక్రమాలు తీసుకున్నట్లు తెలిపారు. ఇందుకోసం పాతబస్తీ పరిధిలో వివిధ ప్రాంతాలలో సివర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణంతో పాటు ఇతర కార్యక్రమాలను జలమండలి చేపట్టిన విషయాన్ని ఈ సందర్భంగా కెటిఆర్ ప్రస్తావించారు. హైదరాబాద్‌తో పాటు పాతబస్తీలోనూ విద్యుత్ సరఫరా వ్యవస్థ అద్భుతంగా మెరుగైందన్నారు. పారిశుద్య నిర్వహణ విషయంలోనూ జిహెచ్ఎంసి తీసుకున్న ప్రత్యేక చర్యల వల్ల పాతబస్తీలో పరిస్థితి, గతఎనిమిది సంవత్సరాలలో చాలా పురోగతి ఉందన్నారు. ప్రధానంగా చార్మినార్, చౌమహల్లా ప్యాలెస్, మదీనా, మక్కామసీదు, సాలర్‌జంగ్ మ్యూజియం వంటి పర్యాటక ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణపైన ప్రత్యేక దృష్టిసారించినట్లు తెలిపారు. వైద్య, ఆరోగ్య రంగంలోనూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల ప్రభుత్వ పథకాల అమలుతో పాటు, ప్రత్యేకంగా 84 బస్తీ దావాఖానాలను ఇప్పటిదాకా పాతబస్తీలో ఏర్పాటు చేసినట్లు కెటిఆర్‌తెలిపారు. ప్రభుత్వవ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మీరాలంమండి మార్కెట్ రిస్టోరేషన్ కోసం పురపాలక శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రణాళికలు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మీరాలంట్యాంక్‌పైనుంచి ఆరులైన్ల కేబుల్ బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదనలు సైతం డిపిఆర్ దశలో ఉన్నట్లు తెలిపారు. హైదరాబాద్ నగరంలో ఉన్న అనేక వారసత్వ కట్టడాలు, వారసత్వ సంపదన ప్రధానంగా పాతబస్తీలో ఉన్న నేపథ్యంలో, వాటిని రక్షించడంతో పాటు పునరుజ్జీవన కార్యక్రమాలను సైతం పెద్ద ఎత్తున చేపట్టిన అంశాన్ని కెటిఆర్ ప్రస్తావించారు. హైదరాబాద్ అభివృద్ధిలో పాతబస్తీ ప్రగతికి ప్రాధాన్యత ఇవ్వడంపై అక్బరుద్దిన్ ఒవైసి ప్రభుత్వానికి, మంత్రికెటిఆర్‌కు దన్యవాదాలు తెలిపారు. అదనంగా పాతబస్తీలోచేపట్టాల్సిన అంశాలను మంత్రి దృష్టికి తీసుకుని వచ్చారు.

రైతులకు మరో వరం?

>> లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా కొత్త పథకాన్ని రూపొందించారు. ఆది నుంచి రైతు సంక్షేమమే అజెండగా రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చిన ఆయన దేశం గర్వించదగిన అనేక కొత్త పథకాలు,కార్యక్రమాలు అమలు చేసి ఆదరాభిమానాలు పొందారు. రైతుబంధు,రైతు బీమా,ఉచిత చేప పిల్లలు,సబ్సిడీ గొరెలు,రుణమాఫీ, కోటీ ఎకరాలకు సాగునీరు. చెరువులతో ఆయకట్టు స్థిరీకరణ, కొరతలేని సబ్సిడీ ఎరువులు, సకాలంలో విత్తనాల సరఫరా తదితర ప్రతిష్మాత్మక కార్యక్రమాలతో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందినట్లుగా పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. రైతు రాజ్యమే కెసిఆర్ ఎన్నికల నినాదంగా కెసిఆర్ ఎంచుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ జాతీయ అజెండాలోనూ వ్యవసాయమే కీ రోల్ కావడంతో ఆ ఒరవడిని మరింత బలపరుచుకునేందుకు ఆయన కొత్త వ్యూహంతో ఉన్నారు. ఎన్నికలకు ముందు అందరూ తెలంగాణ వైపు దృష్టి సారించేలా ఈ కొత్త పథకం ఉండేలా రూపొందిస్తున్నారని తెలుస్తోంది. కాగా, ఈ ఏడాది ఎన్నికు జరగనున్న సందర్భంగా బడ్జెట్‌లో ఏదో కొత్త స్కీమ్ ఉంటుందని చాలా మంది భావించారు. కానీ, సాదాసీదా బడ్జెట్‌గానే మంత్రి హరీశ్‌రావు ప్రవేశపెట్టారు. రాష్ట్ర పరిధి దాటి జాతీయ స్థాయికి పార్టీని విస్తరింపజేస్తున్న కెసిఆరో అబ్ కీ బార్ కిసాన్ సర్కార్' అనే నినాదాన్ని ఎంచుకున్న విషయం తెలిసిందే. ఇలాంటి పరిస్థితుల్లో అబ్బురపడే స్కీమ్ రైతాంగానికి,వ్యవసాయానికి సంబంధించినదే అయి ఉంటుందని అంచనాలకు బలం చేకూరుతోంది. సరిగ్గా ఎన్నికల సమయంలో ఈ నూతన పథకాన్ని ప్రకటించాలని ఆలోచన ఉండొచ్చని, అందుకేతాజా బడ్జెట్‌లో దీని ప్రస్తావన లేదనే సంకేతాలు పార్టీ వర్గాల నుంచి వ్యక్తమయ్యాయి. ఇలానే 2018 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సిఎం కెసిఆర్ రైతుబందు స్కీమ్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఈ స్కీమ్‌ను బడ్జెట్‌లో ప్రవేశ పెట్టలేదు, అసెంబ్లీని రద్దు చేసే సందర్భంగా సిఎం కెసిఆర్ ఆకస్మికంగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈసారి కూడా ఎన్నికల ముందు సిఎం కెసిఆర్ రైతుల కోసంో కెసిఆర్ పెన్షన్' పేరుతో కొత్త స్కీమ్ ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. 2014లో కెసిఆర్ మొదటిసారి అధికార పగ్గాలు చేపట్టినప్పుడు రైతులందరికీ ఉచితంగా యూరియా,ఎరువులు తదితరాలను ఇవ్వనున్నట్లు ప్రకటించారు. కానీ రెండోసారి అధికారంలోకి వచ్చే సమయానికి ఆ అంశాన్ని ప్రస్తావించలేదు. ఇప్పటికీ అది అమలుకు నోచుకోని హామీగానే ఉండిపోయిందన్న రాజకీయ విమర్శలు ఉన్నాయి. కెసిఆర్ ప్రకటించబోయే కొత్త స్కీమ్ కారణంగా ప్రభుత్వానికి పెద్దగా ఆర్థిక భారమేమీ కాదని, 25లక్షల టన్నులను ఉచితంగా ఇచ్చేందుకు ఇబ్బంది కూడా ఏమీ లేదని స్వయంగా సిఎం ప్రకటించిన విషయం తెలిసిందే. కానీ ఇప్పుడు బిఆర్ఎస్‌తో ఇతర రాష్ట్రాల్లోకి ఎంట్రీ కావాలనుకుంటున్న కెసిఆర్ రైతులకు ఫించన్ ఇవ్వడంపై కసరత్తు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటి వరకు దేశంలో ఎక్కడా లేని ఈ విశిష్ట పథకాన్ని తెలంగాణలో ప్రారంభించాలని కెసిఆర్ సంకల్పించినట్లు సమాచారం. ఈ పథకాన్ని అమలు చేసి అన్ని రాష్ట్రాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలనే ఆలోచనతో సిఎం కెసిఆర్ ఉన్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా దాదాపు 8 నెలల సమయం ఉన్నందున బడ్జెట్‌లో పెడితే అప్పటి వరకు ఇది పాత స్కీమ్ అయిపోతుందని, ప్రజలు మర్చిపోతారని వాదనలు ఉన్న నేపథ్యంలో ఈ స్కీమ్ ద్వారా ఆశించిన లక్ష్యం,రాజకీయ ప్రయోజనం నెరవేరేందుకు ఎన్నికల సమయమే సరైనదని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:07/02/23

DAY - SINGAM SERIES Dr No:173	DAY - KUIL SERIES Dr No:173
1st Prize Rs.100000/- 459432	1st Prize Rs.100000/- 943851
2nd Prize Rs.7000/- 63507	2nd Prize Rs.7000/- 00924
3rd Prize Rs.3500/-	3rd Prize Rs.3500/-
01140 06530 16661 16985 23150	34482 63753 73013 73638 78362
30219 32766 53492 70934 79306	83939 84752 87905 91940 96316
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0375 0557 0567 2818 3122 4102 5854	0048 0127 0873 2277 4164 4389 5175
6175 9239 9419	5215 5368 6163
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
1255 2579 3548 5271 5423 6202 6247	0072 0287 0349 0682 1525 2626 5270
8428 8669 9970	5752 8200 9283
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0120 1690 3303 4653 6214 7720 8988	0050 1511 2633 4511 6209 6912 8681
0245 1731 3313 4835 6237 7776 9003	0305 1535 2686 4692 6213 7166 8824
0309 1859 3318 4879 6607 7988 9058	0374 1558 2851 4813 6242 7252 8880
0311 1905 3337 4971 6728 8109 9151	0383 1560 2921 5042 6298 7330 8897
0329 1949 3367 5263 6819 8141 9154	0687 1691 3026 5527 6353 7484 9071
0732 1969 3384 5294 6872 8200 9269	0693 1752 3069 5591 6390 7673 9121
0752 2093 3385 5383 6934 8316 9364	0787 1786 3207 5672 6420 7674 9636
0809 2291 3437 5533 7116 8404 9401	0819 1970 3268 5718 6467 7699 9759
0835 2321 3529 5633 7177 8594 9424	1043 2238 3422 5732 6637 7917 9940
0872 2436 3591 5636 7343 8686 9936	1118 2246 3861 5797 6668 7924 9969
0881 2651 3704 5732 7479 8733	1170 2288 3997 5939 6698 8016
1277 2846 3942 5734 7509 8814	1229 2447 4014 6096 6702 8233
1343 2904 3964 5855 7523 8947	1414 2458 4029 6137 6753 8279
1357 2960 4010 5857 7655 8955	1423 2547 4185 6166 6804 8380
1457 3229 4086 5872 7676 8983	1477 2556 4187 6167 6829 8511

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:07/02/23

DAY - ROSA SERIES Dr No:173	DAY - DEAR SERIES Dr No:173
1st Prize Rs.100000/- 682928	1st Prize Rs.100000/- 845965
2nd Prize Rs.7000/- 26193	2nd Prize Rs.7000/- 77758
3rd Prize Rs.3500/-	3rd Prize Rs.3500/-
11177 17366 31503 34352 48843	01021 06582 08977 20128 24313
63158 63889 72914 74839 82670	29396 31687 59944 74198 74732
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0266 0428 2284 3434 4183 4662 5076	0700 2707 4122 5510 6147 7530 8211
6528 8171 8827	8746 8905 9053
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
0595 1665 1961 2137 2242 3802 4560	2245 2276 2866 3016 4449 4524 4774
7103 7917 9931	5857 5917 7567
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0037 1995 3271 4760 6228 7263 8933	0062 1501 2649 4136 6187 7881 9702
0544 2089 3392 4769 6352 7274 9025	0098 1535 2777 4250 6448 8037 9739
0569 2456 3454 4859 6388 7749 9100	0222 1625 3193 4779 6514 8087 9741
0702 2502 3852 4905 6513 7827 9147	0244 1634 3242 4792 6684 8098 9761
0834 2515 3995 4974 6535 7828 9185	0311 1668 3262 5093 6799 8157 9833
1076 2604 4049 5089 6569 8157 9396	0583 1720 3294 5198 6834 8665 9883
1194 2632 4088 5255 6804 8287 9565	0638 1737 3338 5281 6897 8702 9914
1219 2803 4092 5321 6882 8393 9688	0832 1842 3367 5677 7085 8721 9920
1347 2851 4266 5358 6951 8404 9714	0838 1845 3411 5698 7102 8931 9947
1455 2990 4349 5490 6969 8544 9933	1244 1858 3412 5708 7204 9001 9970
1464 2999 4350 5594 7038 8570	1284 1999 3438 5785 7284 9112
1599 3029 4512 5954 7087 8613	1304 2005 3866 5895 7294 9178
1699 3089 4522 5984 7097 8636	1319 2060 3920 5950 7427 9183
1711 3146 4633 6092 7162 8656	1382 2333 3954 5954 7460 9414
1723 3163 4718 6101 7230 8831	1442 2403 4071 6023 7657 9434

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:07/02/23

DAY - THANGAM SERIES Dr No:173	DAY - VAIRAM SERIES Dr No:32
1st Prize Rs.100000/- 374674	1st Prize Rs.50000/- 232687
2nd Prize Rs.7000/- 26223	2nd Prize Rs.7000/- 59746
3rd Prize Rs.3500/-	3rd Prize Rs.3500/-
31509 36771 42151 53069 58044	36404 53492 61519 74675 88845
71419 85534 89490 92448 96545	88923 90696 91506 93939 97784
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0536 0583 1950 2025 3947 4129 5575	0129 0754 3144 3534 3790 4671 6871
6336 6386 6886	7091 7870 9966
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
2380 2630 4696 5070 5944 6303 6704	0832 4390 5087 6891 7023 7245 7467
9674 9812 9993	8422 8649 9808
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0023 1662 3124 4423 6120 7123 8874	0069 1634 3412 4402 5689 6722 8302
0106 1759 3157 4570 6130 7144 8910	0125 1711 3544 4439 5723 6754 8365
0308 1851 3231 4619 6151 7332 9065	0135 1809 3601 4440 5775 6926 8456
0383 1865 3278 4728 6186 7621 9464	0321 1849 3614 4504 5853 6937 8711
0435 1953 3391 4831 6248 7806 9484	0433 1889 3763 4554 5898 7402 9022
0722 2000 3441 5114 6264 7843 9493	0746 1933 3800 4654 5899 7563 9111
0767 2261 3465 5228 6274 7852 9509	0826 1945 3804 4723 5953 7613 9117
0844 2361 3661 5371 6332 7930 9740	0899 2072 3893 4787 6068 7779 9305
0874 2386 3696 5424 6524 8146 9826	0982 2141 3964 4821 6101 7910 9405
0889 2535 3765 5457 6538 8199 9831	1050 2458 4055 4848 6225 8083 9792
0957 2611 4066 5478 6583 8240	1054 2558 4232 5144 6261 8112
1137 2649 4092 5688 6707 8364	1144 2632 4291 5240 6329 8138
1241 2717 4168 5762 6714 8685	1150 2955 4292 5254 6335 8172
1354 2959 4327 5775 6984 8788	1317 3054 4294 5280 6563 8216
1575 2982 4382 6068 7022 8822	1384 3383 4397 5505 6699 8228

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:07/02/23

DAY - NALLANERAM SERIES Dr No:173	DAY - MANI SERIES Dr No:32
1st Prize Rs.50000/- 477214	1st Prize Rs.50000/- 647509
2nd Prize Rs.7000/- 61925	2nd Prize Rs.

అదానీ అక్రమాలపై జెపిసి వేయాల్సిందే

పార్లమెంటులో చర్చంటే భయమెందుకు?

సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు

హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: అదానీ పెట్టుబడులు, షేర్ల పతనానికి సంబంధించిన అక్రమాలపై నిగ్గు తేల్చేందుకు జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జేపీసీ) వేయాలని సీపీఐఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు డిమాండ్ చేశారు. అదానీ అక్రమాలపై పార్లమెంటులో చర్చంటే బీజేపీ ఎందుకు భయపడుతుందని ప్రశ్నించారు. త్రిపురలో ఎన్నికలు స్వేచ్ఛగా జరిగేలా జాతీయ ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెండు రోజులపాటు జరగనున్న సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాల సందర్భంగా మంగళవారం సమావేశాల అనంతరం సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, విజయరాఘవన్, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. అదానీ అక్రమాల గురించి ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాయనీ, చర్చ చేపట్టాల్సిందేనంటూ రెండు రోజులుగా పార్లమెంటును స్తంభింప చేశాయని బీవీఆర్ తెలిపారు. కానీ కేంద్రం మాత్రం మొండిగా వ్యవహరిస్తోందని మండ పడ్డారు. అదానీ అక్ర మా లపై చర్చించేం దుకు కేంద్రానికి భయ మెందుకని రాఘవులు ప్రశ్నించారు. దేశ ప్రజల సొమ్ము అదానీ సంస్థ కాజేస్తుంటే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. అదానీపై కుట్ర జరుగుతోందని.. అక్రమాల్లేవంటూ ప్రభుత్వ ప్రతినిధులు చెప్తున్నారని.. భారత్‌కు వ్యతిరేకంగా విదేశీ శక్తులు చేస్తున్న కుట్ర అంటూ ఆర్ఎస్ఎస్ నాయకులంటున్నారని ఆయన విమర్శించారు. అదానీ వ్యవహారంపై ప్రతిపక్షాలు పట్టుబడుతున్నట్టుగా జేపీసీ వేయాల్సిందేనని డిమాండ్ చేశారు. న్యాయవ్యవస్థ అధ్వర్యంలో ఉన్నతస్థాయి విచారణ జరపాలని బీవీ రాఘవులు డిమాండ్ చేశారు. కులవ్యవస్థ, అంటరానితనానికి కారణం పండితులు(పూజారులు) అంటూ ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ వ్యాఖ్యానించారని గుర్తు చేశారు. శ్రమ గౌరవాన్ని పెంచాలనీ,, అది లేకుండా పోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కుల వ్యవస్థను కాపాడుకోవాలనే పద్ధతి తప్ప మరొకటి లేదన్నారు. దళితులు, ఇతర వెనుకబడిన కులాలను మోసం చేసే కుట్ర ఇందు లోదాగి ఉందన్నారు. ఈ నెల 16న త్రిపురలో అసెంబ్లీ ఎన్నికలు జరగ బోతున్నాయని.. అక్కడ శాంతి యుతంగా ఎన్నికలు జరిగే పరిస్థితులు లేవని రాఘవులు ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రూ. 2.90 లక్షల కోట్ల బడ్జెట్‌లో కేటాయింపులు చేస్తున్న వాటిని పూర్తిస్థాయిలో ఖర్చు చేసేలా చూడాలని తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలు, వృత్తిదారులు, పేదల సంక్షేమానికి మరిన్ని నిధులు కేటాయించాలని కోరుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి లేఖ రాస్తానని చెప్పారు. ఎన్నికలప్పుడే పొత్తులపై నిర్ణయం తీసుకుంటామని తమ్మినేని స్పష్టం చేశారు. త్వరలోనే తాము సీపీఐతో పొత్తులపై చర్చిస్తామన్నారు. ఆ తరువాత ఎవరితో పొత్తులు పెట్టుకోవాలో ఆలోచిస్తామని తెలిపారు.

విజయవంతంగా ముగిసిన హరికథా మహోత్సవాలు

కళాకారులందరికీ పండుగ రమణాచారి జన్మదినం: సారిపల్లి కొండలరావు

డా.కె.వి.రమణాచారిని ఘనంగా సత్కరిస్తున్న కొండలరావు, సుబ్బారావు, రఘురామ్, మూర్తి తదితరులు

హైదరాబాద్ (రవీంద్రభారతి), ఫిబ్రవరి 7, ప్రభాతవార్త : ఒక పారిశ్రామికవేత్తగా తన ఆదాయం, సంపద సద్వినియోగానికి మూలకారణం కేవలం డా. కె.వి.రమణాచారి అని, గత మూడున్నరేళ్లు ప్రతీనెలా తెలుగు రాష్ట్రాలకు చెందిన వివిధ కళాకారులకు నెలకు లక్ష రూపాయల చెప్పున ఆర్థిక సహాయం అందించే మహత్‌భాగ్యం కల్పించింది ఆయనేనని సారి పల్లి కొండలరావు అన్నారు. అశ్వినీ సుబ్బారావు మాట్లాడుతూ సమాజ కళ్యాణానికి మారు పేరైన డా. కె.వి.రమణాచారి ఆర్థిక సహాయం, సేవాతత్పరత ఎనలేనిది, అనితర సాధ్యమైందని, విదితమే.

కిన్నెర ఆర్ట్ థియేటర్స్, కిన్నెర కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు ఛైర్మన్ డా. కె.వి.రమణాచారి 71వ జన్మదినోత్సవాన్ని పురస్కరిం చుకొని జరుగుతున్న హరికథా మహోత్సవాల ఆఖరిరోజు జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅథితులుగా సారిపల్లి కొండలరావు, అశ్వినీ సుబ్బారావులు, విశిష్ట అతిథులుగా భోగరాజు మూర్తి, మద్దాళి రఘురామ్, భాగవతారిణి డి.లక్ష్మీమహేష్ తదితరులు పాల్గొని డా. కె.వి.రమణాచారిని ఘనంగా సత్కరించి ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మద్దాళి రఘురామ్ స్వాగతోపన్యాసంలో కళాకారులందరికీ డా. కె.వి.రమణాచారి జన్మదినం పండుగ రోజని, అందరికి కళాకారుల గుండెల్లో ఆయన సజీవంగా నిలిచే ఉంటారని పేర్కొనగా అనంతరం అతిథుల చేతులమీదుగా ముందుగా డా. కె.వి.రమణాచారి ఘనంగా సత్కరించారు. తదుపరి ఈరోజు శ్రీనివాస కళ్యాణం హరి కథాగానం చేస్తున్న డి.లక్ష్మీ మహేష్ భాగవ తారిణిని, సంగీత కళాకా రులను ఘనంగా సత్కరించారు. డా. కె.వి.రమణా చారి తన స్పందనలో సర్వకళల సమాహారం హరికథలని, వాటి నేపథ్యాన్ని అందరికీ అర్థమయ్యే రీతిలో విశదీకరించి హరికథ కళను, హరి కథలను, భాగవతార్‌లను కాపాడు కోవడం, ప్రోత్సహించడం, బతికించడం మనందరి బాధ్యతని, తాను బతికు న్నంత కాలం తన శాయశక్తులా అందరు కళాకారులకు సహాయసహకారాలు అందిస్తానని భరోసానిచ్చారు. సభకుముందు కర్నూలుకు చెందిన డి.లక్ష్మీమహేష్ భాగవతారిణి శ్రీనివాస కళ్యాణం హరికథాగానం ఎంతో ఆసక్తికరంగా విచ్చేసిన ప్రేక్షకులకు వీనుల విందు కావించింది.

ఇంటర్ ఆన్‌లైన్ వాల్యూయేషన్ టెండర్లలో అక్రమాలు

గవర్నమెంట్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: ఈ ఏడాది చేపట్టనున్న ఇంటర్మీడియట్ జవాబు పత్రాల ఆన్‌లైన్ వాల్యూయేషన్ కోసం పిలిచిన టెండర్లలో అక్రమాలు జరిగాయని తెలంగాణ గవర్నమెంట్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్(జీజేఎల్ఏ) రాష్ట్ర అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి ఆరోపించారు. టెండర్ల విషయంలో జరిగిన పరిణామాలపై సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన సంఘం కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన మీడియాతో మాట్లాడారు. గతంలో ఇంటర్ పరీక్షల నిర్వహణ.. ఫలితాల ప్రకటన చేసిన గ్లోబరీనా సంస్థ.. మరో పేరుతో ఈ సారి టెండర్లలో పాల్గొన్నదని తెలిపారు. సదరు సంస్థకు టెండర్లను కట్టబెట్టడం కోసం టెండర్ల విధివిధానాలను మార్చారని తెలిపారు. ఇంటర్ జవాబు పత్రాల ఆన్‌లైన్ మూల్యాంకనంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా సవ్యంగా నిర్వహించి విద్యార్థులకు నష్టం జరగకుండా చూడాలన్నారు. అయితే గతంలో పలు అవకతవకలకు పాల్పడిన సంస్థ మరోపేరుతో టెండర్లలో పాల్గొన్నదని.. అదే సంస్థకు టెండర్లు వస్తే విద్యార్థులు ఇబ్బందులు పడతారని కాబట్టి అలా జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆన్‌లైన్ వాల్యూయేషన్‌లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. ఇంటర్ వార్షిక పరీక్షలకు 9 లక్షల మందికిపైగా విద్యార్థులు హాజరవుతారని గుర్తు చేశారు. గతంలో 2020లో జరిగిన మాదిరిగా ఫలితాల్లో ఇబ్బందులు వస్తే విద్యార్థులకు ఎటువంటి నష్టం జరగకుండా.. ఎటువంటి ఘటనలు జరగకుండా ఉండేలాగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. టెండర్ల ప్రక్రియలో కోట్లాది రూపాయల అక్రమాలు జరిగాయని.. కాబట్టి వాటిపై సమగ్ర విచారణ జరిపించేలా ముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రి జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 9 వరకు టెండర్లు వేయడానికి అవకాశం ఉందని గుర్తు చేశారు.

ఎస్సై సాయికుమార్ (ఫైల్) కానిస్టేబుల్ నరేష్ (ఫైల్)

బేగంపేట పోలీస్‌స్టేషన్‌లో ఎసిబి దాడులు

స్టేషన్ బెయిల్, వాహనం ఇచ్చేందుకు లంచం అడిగిన ఎస్సై, కానిస్టేబుల్

ఇరువురిపై కేసు నమోదు

హైదరాబాద్ (బేగంపేట), ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: బేగంపేట పోలీస్ స్టేషన్‌లో ఏసీబీ అధికా రులు మంగళవారం దాడులు నిర్వ హిం చారు.ఈ దాడుల్లో ఓ కేసులో బాధితునికి స్టేషన్ బెయిల్‌తో పాటు జప్తు చేసిన వాహనాన్ని తిరిగి ఇచ్చేందుకు రూ 12,000లు లంచం డిమాండ్ చేసిన బేగంపేట పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న సబ్‌ఇన్స్‌పెక్టర్ సాయికుమార్, కానిస్టేబుల్ నరేష్‌లపై అవినీతి నిరోధక శాఖ అధికారులు కేసు నమోదు చేసారు.కారంపేట రాఘవేందర్ అనే వ్యక్తిపై గడచిన సంవత్సరం డిసెంబరు 21న బేగంపేట పోలీస్‌స్టేషన్‌లో 420,417సెక్షన్ల కింద కేసు నమోదైంది.ఈ కేసులో స్టేషన్ బెయిల్ ఇవ్వడం,సీజ్ చేసిన ద్విచక్ర వాహనాన్ని తిరిగి ఇవ్వడ ం ఇతరత్రా సహాయం చేయడం కోసం ఎస్సై సాయికుమార్ రూ 15వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసాడు.ఎస్సైతో పాటు కానిస్టేబుల్ నరేష్ కూడా తనకు రూ 3వేలు ఇవ్వాలని అడిగాడు.లంచం డబ్బులతో పాటు బెయిల్ ఇవ్వడం కోసం (ఎఫ్‌డీఆర్) మరో రూ 5వేలు ఇవ్వాలని బాధితునికి చెప్పారు.జనవరి 3వ తేదీన ఎఫ్‌డిఆర్ కోసం రూ 5వేలను బాధితుడు రాఘవేందర్ చెల్లించాడు.అదే సమయంలో కానిస్టేబుల్ నరేష్‌కు రూ 1000లు ఇచ్చాడు.ఈ క్రమంలో బాధితుడి అభ్యర్థన మేరకు ఎస్సై సాయికుమార్ లంచం డబ్బును రూ 15వేల నుంచి రూ 12వేలకు తగ్గించాడు.ఇక అప్పటి నుంచి రూ 12వేల కోసం రాఘవేందర్‌ను ప్రతి రోజు వేధిస్తుండటంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో రాఘవేందర్ అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించారు.బాధితుడు,వీడియో,ఆడియో ఆధారాలు సమర్పించడంతో ఏసీబీ అధికారులు ఎస్సై,సాయికుమార్,కానిస్టేబుల్ నరేష్‌లపై కేసు నమోదు చేసారు.మంగళవారం సాయంత్రం బేగంపేట పోలీసు స్టేషన్‌లో సోదాలు చేసారు.

అసలు ఏమి జరిగింది?

హైదరాబాద్‌కు చెందిన ఓ మహిళలకు భర్త చనిపోయాడు.ఆమెకు ఇద్దరు సంతానం ఉన్నారు.రాఘవేందర్‌కు ఆ మహిళతో పరిచయం ఏర్పడింది.వీరిద్దరు సహజీవనం చేస్తున్నారు. ఆ మహిళ రాఘవేందర్‌కు కొంత బంగారంతో పాటు ఒక ద్విచక్ర వాహనం,కొంత నగదును రాఘవేందర్‌కు ఇచ్చింది.ఈ క్రమంలో తనను వివాహం చేసుకోవాలంటూ కోరింది.అందుకు రాఘవేందర్ నిరకరించడంతో గత డిసెంబరు నెలలో బేగంపేట పోలీస్ స్టేషన్‌లో బాధితురాలు ఫిర్యాదు చేసింది. తన వద్ద ఉన్న నగదు,బైకు,బంగారు నగలు తీసుకున్నాడని,పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసాడంటూ పోలీస్‌స్టేషన్‌లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసింది.ఈ క్రమంలో ఎస్సై సాయికుమార్ సాయికుమార్ రాఘవేందర్ వద్ద ఉన్న బైకును పోలీస్‌స్టేషన్‌కు తెప్పించాడు.ఈ క్రమంలో రాఘవేందర్ ఫీటింగ్ కేసులో బెయిల్ ఇప్పిస్తామంటూ సాయికుమార్,కానిస్టేబుల్ నరేష్‌లు రూ 15వేలు డిమాండ్ చేసి రూ 12వేలకు బేరం కుదుర్చుకున్నాడు.ఈ విషయాన్ని రాఘవేందర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించి తనను ఎస్సై 15వేలు లంచం అడిగితే 12వేలు ఆన్‌లైన్ ట్రాన్స్‌ఫర్ చేసానని అధికారులకు సమాచారం ఇచ్చాడు.ఆన్‌లైన్‌లో డబ్బులు పంపినట్లు రికార్డును రాఘవేంద్ర అధికారులకు వినిపించాడు.దీంతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు ఎస్సై,కానిస్టేబుల్‌ను బేగంపేట పోలీస్‌స్టేషన్‌లో విచారణ చేసారు.

లంచం డిమాండ్ చేస్తే 1064టోల్‌ఫ్రీకి కాల్ చేయండి

ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే 1064టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి సమాచారం ఇవ్వవచ్చని ఏసీబీ అధికారులు తెలియజేసారు.

దీక్షలో పాల్గొనేందుకు వచ్చిన మంద కృష్ణ మాదిగ అరెస్టు

ప్రొ.కాశీంతోపాటు మరో 15 మంది విద్యార్థి సంఘాల నేతలు కూడా..

హైదరాబాద్ (తార్నాక), ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: యూనివర్సిటీలల్లో అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ప్రొ.కాశీం ఒయు ఆర్ట్స్ కాలేజ్ ఎదుట చేపట్టిన దీక్షను పోలీసులు భగ్నం చేశారు. ఆయనకు మద్దతుగా వచ్చిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగతోపాటు మరో 15మంది విద్యార్థి నేతలను కూడా పోలీసులు అరెస్టు చేశారు. మంద కృష్ణ, ప్రొ.కాశీంను బొల్లారం పిఎస్‌కు తరలించారు. దీక్షకు అనుమతి లేదని ప్రొ. కాశీంకు మొదట నోటీసు ఇచ్చిన పోలీసులు సాయంత్రం అరెస్టు చేశారు. కాగా మంద కృష్ణను పోలీసులు అరెస్టు చేయడాన్ని విద్యార్థులు అడ్డుకోవడంతో విద్యార్థులకు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. దీంతో పోలీసులు గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు. అదేవిధంగా నిరుద్యోగ విద్యార్థి నేత చనగాని దయాకర్, ఉదయ్, కోట రమేష్‌తో పాటు పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

పొగమంచు కారణంగా డిసిఎంను ఢీకొన్న కారు

ముగ్గురు మృతి.. పెంబర్తిలో ప్రమాదం

జనగామ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త : జనగామ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పొగమంచు కారణంగా ముగ్గురు కుటుంబాలను చిదిమేసింది. ఆగి ఉన్న డీసీఎం వాహనాన్ని కారు ఢీకొట్టడంతో ఈ ప్రమాదంలో ముగ్గురు మృతిచెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడిన సంఘటన మంగళవారం తెల్లవారుజామున జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి... యాదాద్రి భువనగిరి జిల్లా తిరుమలగిరికి చెందిన మిరియాల దేవేందర్‌రెడ్డి-శ్రావణి దంపతులు వారి కుమార్తె శ్రీహిత వీరు తిరుపతికి వెళ్లి సోమవారం రాత్రి కాజీపేట పద్మావతి ఎక్స్‌ప్రెస్‌రైలు దిగి బంధువుల ఇంటికి వెళ్లారని, అక్కడినుంచి కారులో హన్మకొండ నుంచి హైదరాబాద్‌కు వెళ్లతుండగా జనగామ జిల్లా పెంబర్తి సమీపానికి రాగానే కారు టైరు పేలింది. దీంతో కారు అదుపుతప్పి రోడ్డుపై ఆగి ఉన్న డీసీఎం వాహనాన్ని ఢీకొట్టింది. ఈఘటనలో డీసీఎం టైర్ పంక్చర్ ఎక్కిస్తున్న డ్రైవర్, క్లీనర్‌లపై కారు అదుపుతప్పి పల్టికొట్టి వీరిపై పడడంతో వారు అక్కడికక్కడే మృతిచెందగా, కారు వెనుకసీట్లో కూర్చున్న చిన్నారి శ్రీహిత(8) వాహనం నుంచి ఎగిడిరిపడి తీవ్రగాయాలు కాగా, జనగామ జిల్లాఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతిచెందింది. కాగా, సూర్యాపేట జిల్లా తుంగతుర్తికి చెందిన డీసీఎం వాహన డ్రైవర్ వాటర్ రాజశేఖర్, క్లీనర్ రహీంఖాన్ సంఘటన స్థలంలోనే అక్కడికక్కడే మృతిచెందారు. కారులో దేవేందర్‌రెడ్డి, శ్రావణి సీట్ బెల్ట్ ధరించి ఉండడంతో వారు ప్రాణాలతో బయటపడ్డారని తెలిసింది. సమాచారం తెలుసుకున్ను పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మిరప తోటలో కూలీగా మారిన రేవంత్‌రెడ్డి

రేవంత్‌రెడ్డికి సద్దన్నం ముద్దలు పెట్టిన కూలీలు

కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ప్రజల కష్టాలు తీరుతాయి

కేశవాపూర్‌లో మిర్చి తోటలో కూలీలను కలిసిన రేవంత్‌రెడ్డి

ములుగు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త : హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి వెంకటాపూర్ మండలంలోని కేశవాపూర్ గ్రామంలో మిరప తోటలో పనిచేస్తున్న కూలీలను కలిశారు. రెండో రోజు పాదయాత్రలో భాగంగా ఆయన మంగళవారం రామప్ప నుండి ములుగు వెళ్తున్న క్రమంలో ఆయన ములుగు ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి సీతక్కతో కలిసి మిరప తోటలో పనిచేస్తున్న కూలీలు, రైతులతో ఆయన మాట్లాడారు.

ఈ సందర్భంగా రైతులు, కూలీలతో వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పంట గిట్టుబాటు ధర గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళా కూలీలతో కలిసి మిరప వరుగు ఏరారు. మహిళా కూలీలు రేవంత్ రెడ్డికి, సీతక్కకు, మల్లు రవికు సద్దన్నం ముద్దలు తినిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని, తెలంగాణ రాష్ట్రంలో కాం గ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆయన తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే ప్రజల కష్టాలు తీరుతాయని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో పేదలందరికీ ఇల్లు ఇస్తామని, ఇళ్ల నిర్మాణానికి ఒక్కొక్క కుటుంబానికి రూ. 5 లక్షలు మంజూరీ చేస్తామని అన్నారు. తమ ప్రభుత్వం వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని, కేసిఆర్ రాష్ట్రంలో చేసిన అభివృద్ధి ఏమి లేదని ఆయన తెలిపారు. ఆయన వెంట కా ంగ్రెస్ నాయకులు మల్లాడి రాంరెడ్డి, బైరెడ్డి భగవాన్ రెడ్డి, చెన్నోజు సూర్యనారాయణ, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్ రూపకల్పన విధానం మారాలి

వ్యక్తి కేంద్రంగా బడ్జెట్ రూపొందించాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: బడ్జెట్ రూపకల్పన విధానం మారాలని.. లేకపోతే ఎన్నేళ్లయినా అసమానతలు ఇలాగే కొనసాగుతాయని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అనానరు. ఎన్నడూ లేని విధంగా నేడు పేదల భారత్.. సంపన్నుల భారత్‌గా విడిపోయిందన్నారు. ఆర్థిక విశ్లేషకులు డి పాపారావుతో కలిసి ఆయన మంగళవారం సీపీఐ రాష్ట్ర కార్యాలయం ముగ్దూమ్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. బ్రిటిష్ కాలంలో 1920-30లో 1 శాతం ప్రజల చేతుల్లో 20 శాతం సంపద ఉన్నదని.. ఆ తరువాత మిశ్రమ ఆర్థిక వ్యవస్థ, ప్రభుత్వరంగ సంక్షేమ పథకాల ప్రభావంతో 1980 నాటికి దేశంలో 1 శాతం ప్రజల్లో 6 శాతం మాత్రమే సంపద ఉండేదని గుర్తు చేశారు. 1990 నుంచి ప్రపంచీకరణ నేపథ్యంలో అసమానతలు భారీగా పెరిగిపోయాయని అన్నారు. 1 శాతం ప్రజల చేతిలో 40 శాతం సంపద ప్రోగుపడగా.. ప్రస్తుతం 10 శాతం మందిలో 80 శాతం సంపద చేరిందన్నారు.

ప్రజల మేలుకోరే బడ్జెట్ కాదు..

సొంత ప్రయోజనాల కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్: పొన్నాల

హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల మేలు కోరే బడ్జెట్ కాదని, సొంత ప్రయోజనాల కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్ అని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గత సంవత్సరం రూ. 2.5లక్షల కోట్ల బడ్జెట్‌ని ప్రవేశపెట్టారని, 1.80లక్ష కోట్లు ఖర్చుదాటలేదన్నారు.బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రస్తుత బడ్జెట్‌లో 70వేలకోట్ల ఖర్చు పెట్టడానికి అవకాశాలు కూడా కనిపించడం లేదన్నారు.

ఈ సంవత్సరం రెండు లక్షల 90 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. గత సంవత్సరం దళితబందుకు రూ.17500కోట్లు ప్రతిపాదించగా, ఒక్కపైగా విడుదల చేయలేదన్నారు. రుణమాఫీ కింద రూ.5225 కోట్లు పెట్టగా ఒకన రూపాయి విడుదల చేయలేదని, నిరుద్యోగ భృతికి మూడు వేల కోట్ల గతంలో ప్రవేశపెట్టగా ఆ పథకమే ప్రారంభించలేదన్నారు. గొర్రెల పెంపకానికి రూ.1000కోట్లు ప్రతిపాదించగా, ఒక్క రూపాయి విడుదల చేయాలేదన్నారు. ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన నిధులను విడుదలు చేయాలేదన్నారు. ఎనిమిది సంవత్సరాల తరువాత ఖాళీలు భర్తీ చేయడం గొప్ప తప్ప కొత్త ఉద్యోగాలు ఇవ్వడం గొప్పనా ప్రశ్నించారు.

ఇంట్లో అద్దెకు.. ఆపై అందినకాడికి దోచుకున్నాడు

21 తులాల బంగారం, 19 తులాల వెండి చోరీ

జార్ఖండ్‌లో మహబూబ్ అన్సారీ పట్టివేత

సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టలేడన్నది నిన్నటి మాట. ఉంటున్నాడు. జనవరి 14న కుసంగి అనసూయ తన తల్లిగారి ఊరైన జోగిపేటకు వెళ్లింది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో మెహబూబ్ అన్సారి కులాసాగా అనసూయ ఇంట్లో దాచుకున్న 21 తులాల బంగారు ఆభరణాలు (బంగారు గాజులు, సీతారామ హారం, పుస్తెల తాడు, నల్లపూసలు, చెవి కమ్మలు, మాట్టీలు, నెమలి పించం, గెంతీలు, రింగు, చిన్న కమ్మలు, సేట్స్, చింతగింజ పుస్త, చైన్స్,63 గుండ్లు), 19 తులాల వెండి ఆభరణాలను (12 లక్షల రూపాయల విలువ) తస్కరించి జార్ఖండ్‌కు పరారయ్యాడు. ఇంటికి తిరిగొచ్చిన అనసూయ ఇంట్లో దొంగతనం జరిగినట్లు గ్రహించి జనవరి 16న రూరల్ పోలీసు ఠాణాలో ఫిర్యాదు చేసింది. కుసంగి అనసూయ ఫిర్యాదు మేకు జనవరి 16న కేసు నమోదు చేసి సీసీ కెమెరాల ఆధారంగా మెహబూబ్ అన్సారి దొంగతనం చేసినట్లు గుర్తించి ప్రత్యేక టీంను ఝార్ఖాండ్‌కు పంపి ఝార్ఖాండ్‌లోని దియోఘర్ జిల్లా మహన్పూర్ పోలీసులు ఠాణా, లతసారే గ్రామానికి పంపి నిందితుడు మెహబూబ్ అన్సారిని అదుపులోకి తీసుకుని చోరి సొత్తును స్వాధీనం చేసుకుని మంగళవారం రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్‌పి మహేందర్‌రెడ్డి వివరించారు. కేసును చేధించడంతో పాటు ఝార్ఖాండ్ నుంచి నిందితుడిని పట్టుకుతీసుకురావడంతో ప్రత్యేక కృషి చేసిన రూరల్ సిఐ, ఎస్ఐ, ప్రత్యేక బృంధం సభ్యులు ఎస్ఐ జి కృష్ణయ్య, హెడ్ కానిస్టేబుల్ పర్వేజ్ ఆహ్మద్, కానిస్టేబుల్ ముక్తార్ ఆహ్మద్‌లను డిఎస్‌పి ప్రత్యేకంగా అభినందించారు.

పోలీసుల అదుపుల్లో జార్ఖండ్ వాసి మెహబూబ్ అన్సారీ దృశ్యం

తెలంగాణ ప్రభుత్వం
జిల్లా అటవీ శాఖ కార్యాలయం, వరంగల్
ఇ-టెండర్ ప్రకటన

ఈ కార్యాలయము 2022-23లో నర్సంపేట రేంజ్ వరంగల్ జిల్లా అశోక్‌నగర్ సెక్షన్‌లో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్/డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ క్వార్టర్ నిర్మాణం కోసం ఇ-టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. పూర్తి టెండరు ప్రకటన కొరకు, ఆన్‌లైన్‌లో పాల్గొనుటకు https://tender.telangana.gov.in వెబ్‌సైట్‌ను తేది: 08.02.2023 నుండి 15.02.2023 వరకు సంప్రదించగలరు. వివరముల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెం. 948519551, 9398810058.
జిల్లా అటవీ అధికారి, వరంగల్
DIPR.No.3439-DP/CL/Advt/1/2022-23, తేది: 07.02.2023

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రాక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

నిజామాబాద్ జిల్లాలో నిట్ నెం.103/2022-23, తేది: 04.02.2023 ద్వారా '1'2bhk పనికి టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. టెండరుదారులు టెండరు షెడ్యూళ్లు మరియు ఇతర వివరములను https://tender.telangana.gov.in నుండి 10.02.2023 వరకు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. చివరి తేది: 17.02.2023.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీరు, (R&B) సర్కిల్, నిజామాబాద్
DIPR.No.3441-DP/CL/Advt/1/2022-23, తేది: 07.02.2023

తెలంగాణ ప్రభుత్వం
జిల్లా పంచాయతీ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘము లి., ఆదిలాబాద్ (యస్.సి.కార్పొరేషన్)
ఆర్.సి.నం.ఖ్య.SC/B/675/2022 షార్ట్ టెండరు ప్రకటన తేది:03.02.2023
ఆదిలాబాదు జిల్లా షెడ్యూళ్ళ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘము లి.ద్వారా ప్రత్యేక ప్యాకేజి కింద యస్.సి.వ్యవసాయదారులకు బోరుబావులను త్రవ్వించడానికి షార్ట్ టెండరు నోటీసును జారీ చేయుచునది. కావున ఆదిలాబాదు జిల్లాలోని అధీకృత డీలర్లు సంబంధిత అనుమతులు ఆన్ని అనగా వాల్టా (WALTA), GST మరియు సంబంధిత రిగ్గు యొక్క రిజిస్ట్రేషన్ గల వారు మాత్రమే టెండర్ వేయడానికి అర్హులు. ఇట్టి టెండర్

వార్త

మాటల వలన స్నేహం, విరోధం, తెలివి, మనస్తాపం, ధర్మం, పాపం, సుఖవృద్ధి, దుష్టత్వం కలుగుతాయి. కనుక నేర్పుగా మాట్లాడాలి.

-విదురనీతి

ప్రకృతి విలయం

ప్రపంచ యావత్తునూ తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేస్తూ టర్కీ, సిరియాలో ప్రకృతి ఘోర విలయం సృష్టించింది. సోమవారం నిమిషాల వ్యవధిలో అత్యంత శక్తివంతమైన ప్రకంపనల ధాటికి ఆ రెండుదేశాల్లో అనేక ప్రాంతాలు చిగురుటాకులా కంపించాయి. భారీభవనాలు సైతం పేకమేడల్లా కూలిపోయాయి. పెద్ద పెద్ద శబ్దాలు, దట్టమైన ధూళి మేఘాలతో ఆ ప్రాంతమంతా మహావిలయాన్ని తలపింప చేసింది. గాఢనిద్రలో ఉన్న అక్కడిపౌరుల్లో కొందరు ఏం జరిగిందని తెలుసుకునే అవకాశంలేకుండానే శాశ్వత నిద్ర లోకి వెళ్లిపోయారు. వేలసంఖ్యలో క్షతగాత్రులయ్యారు. మరికొందరుప్రాణాలు చేతిలో పెట్టుకుని పరుగులుతీశారు. శిథిలాల దిబ్బల కింద ఎంతమంది చిక్కుకుపోయారో ఇంకా లెక్కలకు అందడం లేదు. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం దాదాపు ఐదు వేల మందికి పైగా మరణించగా మరో ఇరవై వేల మందికిపైగా క్షతగాత్రులైనట్లు అక్కడి అధికార వర్గాలు చెప్తున్నాయి. మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశాలున్నట్లు తెలుస్తున్నది. మానవుడు ఎంత విజ్ఞానం సముపార్జించినా, మరెంత పురోభివృద్ధి సాధించినా ప్రకృతిముందు తలవంచని పరిస్థితుల నుండి బయట పడలేకపోతున్నాడనే వాస్తవాన్ని చాటుతూ ఈ విపత్తులు మానవజాతిపై ప్రభావాన్ని చూపెడుతూనే ఉన్నాయి. భూకంపాలు ప్రపంచానికేమీ కొత్తకాదు. టర్కీ చరిత్ర పరిశీలించినా భూకంపాల పరంపర అక్కడ ఏనాటినుంచో కొనసాగుతూనే వున్నది. ఆ దేశంలోని తొంభైశాతానికిపైగా భూభాగానికి భూకంప ముప్పు ఉందని శాస్త్రజ్ఞులు ఏనాటి నుంచో చెప్తున్నారు. భౌగోళికంగా ఎంతో క్లిష్టమైన కూడలిలో ఉండటంతో పాటు ఈ భూకంపాలను ఎదుర్కొనేందుకు స్పష్టమైన ప్రణాళిక, ఆచరణలేకపోవడమే ఆ దేశానికి శాపాలుగా పరిణమిస్తున్నాయి. ప్రస్తుతం ఆగ్నేయ టర్కీ, ఉత్తర సిరియాలో సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకున్న మొదటి భూకంపం రిక్టర్ స్కేల్‌పై 7.8గా నమోదైంది. ఇది టర్కీలోని గాజియాంటెప్ నగరానికి ఉత్తరాన 33కిలోమీటర్ల దూరంలో పద్దెనిమిది కిలోమీటర్ల లోతున ఈ భూకంపకేంద్రాన్ని గుర్తించారు. తొలిభూకంపం వచ్చిన తరువాత మరో రెండు భూకంపాలు సంభవించాయి. రెండో భూకంపం మధ్యాహ్నం ఒకటిన్నర గంటల సమయంలో వస్తే, సాయంత్రం ఆరుగంటల సమయంలో మరో మూడో భూకంపం చోటు చేసుకున్నది. మంగళవారం కూడా మరో భూకంపాలు కొనసాగుతున్నట్లు వార్తలందుతున్నాయి. భూకంపాలముప్పు తమ దేశాలకు తీవ్ర స్థాయిలో పొంచివున్నప్పటికీ ఆ ప్రకంపనాలకు దీటుగా తట్టుకునే విధంగా భవనాల నిర్మాణం జరగకపోవడం కూడా ఈభారీ ప్రాణ,ఆస్తి నష్టానికి కారణాలవుతున్నాయి. పటిష్ఠమైన చట్టాలు వున్నప్పటికీ సమర్థవంతమైన పర్యవేక్షణ లేకపోవడంతో నాసిరకంమెటీరియల్‌తో నిర్మించడం వల్లనే ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయనే వాదనలను తోసిపుచ్చలేం. అంతేకాక టర్కీలో పేదరికంతో పాటు 36 లక్షల మంది సిరియన్ శరణార్థులు తలదాచుకోవడంతో అనేక ప్రాంతాల్లో బలహీనంగా నిర్మాణమైన భవనాల్లో వీరు నివాసం ఉండడంతో ప్రకృతి విపత్తుల సమయాల్లో ప్రాణనష్టం ఎక్కువగా జరుగుతున్నది. ఏదిఏమైనా ఆపదలో వున్న ఆ నగరాల పౌరులను ఆదుకుని ఆపన్నహస్తం అందించేందుకు భారత్, అమెరికా,జర్మనీ, రష్యా, తైవాన్ తదితర యాభైదేశాలు ముందుకువచ్చాయి. టర్కీ,సిరియా దేశాల్లో భూకంపం సృష్టించిన బీభత్సంపై భారతప్రధాని నరేంద్రమోడీ ట్విట్టర్ వేదికగా తీవ్ర విచారంవ్యక్తం చేస్తూ అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సంసిద్ధంగా వున్నట్లు ప్రకటించారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ దళాలతో పాటు వైద్య బృందాలు, సహాయ సామగ్రిని పంపించనున్నట్లు తెలిపారు. భూకంపాలను నిరోధించలేకపోయినా కనీసం ముందుగా పసిగట్టే సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇంకా పూర్తిగా సంపాదించలేకపోయామనే చెప్పొచ్చు. అయితే టర్కీలో భారీ భూకంపం వచ్చే అవకాశంఉందని మూడు రోజుల ముందే ఒక పరిశోధకుడు హెచ్చరించినట్లు చెప్తున్నారు. నెదర్లాండ్స్ సంస్థ 'సోలార్ సిస్టమ్ జియోమెట్రిక్ సర్వే'కు చెందిన భూగర్భ పరిశోధకుడు ఒకరు దక్షిణ మధ్య టర్కీలో జోర్డాన్, సిరియా, లెబనాన్ ప్రాంతాల్లో 7.5 తీవ్రతతో భూకంపం సంభవించే అవకాశం ఉందని ఈ నెల 3వ తేదీనే ఓ ట్వీట్ చేశారు. గ్రహ సంబంధిత సంక్లిష్ట రేఖాగణితం ఆధారంగా భూకంపం వచ్చే సమయాన్ని అంచనా వేసినట్లు ఆయన తెలిపారు. అయితే భూకంపాలను అంచనా వేసేందుకు కచ్చితమైన విధానమేదీ అందుబాట్లో లేదంటూ కొందరు వాదిస్తున్నారు. ఏదిఏమైనా భూకంపాలను పసిగట్టే సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించేందుకు అవసరమైన పరిశోధనలకు పాలకపెద్దలు చేయూతనివ్వాలి. భారీగాప్రాణ,ఆస్తినష్టాలు కలిగించే ప్రకృతివిపత్తుల్లో తుఫాన్‌లు, కరవు- కాటకాలు కూడా ఉంటాయి. అయితే వీటిరాక గురించి ముందస్తుగా అంచనాలు వేయవచ్చు. అనూహ్యంగా, ఆకస్మికంగా వున్నట్టుండి విరుచుకుపడే భూకంపాల రాకను ఏమాత్రం పసిగట్టలేకపోవడం వల్ల ప్రపంచంలోని అనేక దేశాలు భారీమూల్యాన్ని చెల్లిస్తున్నాయి. ముందస్తు సంసిద్ధతతోనే వాటి నష్టాలను కొంతవరకు తగ్గించవచ్చు. అందుకోసం భూ ప్రకంపనల తీరుతెన్నులు, స్వభావాన్ని పరిశీలించి పరిశోధనా కేంద్రాల వ్యవస్థ మరింతగా విస్తృతపరచాలి. భూమి అడుగుపొరల్లో నిరంతరం సంభవించే పరిణామాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ పర్యావరణ హితకరమైన ప్రణాళికబద్ధమైన అభివృద్ధి, సహజ వనరులను క్రమపద్ధతితో, విచక్షణతో వినియోగించడం ద్వారా కొంత మేరకైనా ప్రకృతి విపత్తులకు అడ్డుకట్ట వేయవచ్చు.

డిజిటల్ మాధ్యమంతో పఠన సంస్కృతికి పెద్దపీట!

ఈ సంవత్సరపు కేటాయింపు గత సంవత్సరంతో పోలిస్తే 0.19 అదనపు కేటాయింపుతో వరిమితంచేసింది. ఏదిఏమైనప్పటికీ రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు పాఠశాల, ఉన్నత విద్యారంగానికి ఒక ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి కోల్పోయిన విద్యార్థుల విద్యాసామర్థ్యాలను మెరుగుపరచడం, ప్రస్తుత తరగతివారీ సామర్థ్యాలను సులభంగా సాధించేలా పాఠశాలలను తీర్చిదిద్దడం బాలలందరినీ 21వ శతాబ్ద నైపుణ్యాలకు దీటుగా తీర్చిదిద్దడం ఒక ప్రధాన ఎజెండాగా గుర్తించినప్పుడే భారత బాలల భవిష్యత్తు బంగారుమయమవుతుంది. దేశం రూపొందించిన నూతన విద్యావిధానానికి ఒక రూపం ఏర్పడుతుంది. అందుకు ప్రభుత్వం, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక సంస్థలు, తల్లిదండ్రులు కలిసికట్టుగా కృషిచేయాలి. అప్పుడే అనుకున్న సుస్థిరాభివృద్ధి ప్రణాళిక ఫలితాలు సాధించడం సులభం.

మల్లాడి శ్రీనగేష్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన బడ్జెట్ ప్రతిపాదనలు సామాన్యులకు ఆమోదయోగ్యంగా ఉందని, గిరిజన కుటుంబాలకు, వ్యవసాయాధారిత రంగాలకు పెద్దపీటవేశారని, మధ్యతరగతి స్థాయి ఉద్యోగులకు ఆదాయపు పన్ను భారంపై వెసులుబాటు ఒక ప్రముఖ నిర్ణయమని విభిన్న అభిప్రాయాలు వినబడుతున్నాయి. అయితే ప్రతి బడ్జెట్ ప్రతిపాదనల్లో తరగు-మెరుగు ఇవన్నీ సామాన్యమే. అయితే కొవిడ్ కష్ట కాలాన్ని పరిగణనలోకి తీసుకొని కొన్ని కేటాయింపులు చేయడం ద్వారా లోటు పాట్లను సరిదిద్దడం ప్రభుత్వానికి పెద్దసవాలే అయినప్పటికీ భారత భవిష్యత్తు దాని పరిణామక్రమం ముఖ్యంగా విద్య ఆరోగ్యం, వ్యవసాయం, ఉపాధి కల్పన వంటి కీలకాంశాలపైనే ఆధారపడి ఉంటుందనేది బడ్జెట్ ప్రతిపాదనల్లో ప్రస్ఫుటమైంది. ఈ సంబంధిత రంగాలపై ప్రభుత్వ కేటాయింపులను మరింత సూక్ష్మ దృష్టితో పరిశీలించాల్సిన అవశ్యకత కూడా ఉంది. ముఖ్యంగా కొవిడ్ కారణంగా కుదేలు అయిన మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితులు, తద్వారా ప్రత్యేకించి భారత పునర్నిర్మాణానికి పునాదులైన బాలల భవిష్యత్తు, పాఠశాలవిద్య దానికి కేటాయించిన నిధుల విషయాలు పరిశీలిస్తే గత బడ్జెట్ ప్రతిపాదనలకన్నా 8.2 శాతం అధికంగా అనగా 1.12 లక్షల కోట్ల రూపాయల విద్యారంగానికి కేటాయించడం ద్వారా పాఠశాల విద్యలో ఉన్న ప్రధాన సమస్యలు అనగా విద్యార్థుల్లో తగ్గిన విద్యా సామర్థ్యాలను పరిపుష్టి చేయడం, ఉపాధ్యాయులకు శిక్షణాసదుపాయం వంటి విషయాలు ప్రధానంగా భావించినట్లు తేటతెల్లమవుతుంది. ఈ సంవత్సరం విద్యారంగ బడ్జెట్ విషయాన్ని ప్రస్తావిస్తే విద్యార్థుల కోల్పోయిన సామర్థ్యాలను పునరుద్ధరించడానికి కావలసిన నైపుణ్యాలలో ఉపాధ్యాయులను సంసిద్ధపరచడం, కుదేలైన విద్యాస్థాయిలను కుదుటపరచడం బడ్జెట్ ప్రతిపాదనలో ప్రధాన అంశాలుగా చెప్పవచ్చు. అంతేకాక విద్యార్థుల్లో పఠనాశక్తిని పెంచడం కోసం పఠనా సంస్కృతిని పెంపొందించేలా నేషనల్ డిజిటల్ లైబ్రరీల ఏర్పాటు ద్వారా కోల్పోయిన విద్యాసామర్థ్యాలను పెంపొందించేలా కృషిచేయడం, గ్రామ పంచాయతీ స్థాయిలో లైబ్రరీల ఏర్పాటు ద్వారా పిల్లల్లో చదువుకునే ఆసక్తిని పెంపొందించడం, పాఠశాల పుస్తక విజ్ఞానానికి అదనంగా విద్యాసముపార్జనకు వెసులుబాటు, కిశోర బాలికల చదువు, అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ ప్రత్యేకించి 500 అస్పిరేషన్ బ్లాకులలో గిరిజన కుటుంబాల అభివృద్ధికి పి.వి.టి.జి అభివృద్ధి కమిషన్ ఏర్పాటు ద్వారా రాబోవు మూడు సంవత్సరాల్లో ప్రతి గిరిజన కుటుంబానికి కనీస వసతులను అనగా గృహ కల్పన, కనీస వసతులు, విద్య, ఆరోగ్యం విషయాలలో ప్రత్యేక దృష్టి తద్వారా సుస్థిరాభివృద్ధి ప్రణాళికా లక్ష్యాలను సాధించడం వంటి విషయాలను ప్రత్యేకించి బడ్జెట్ ప్రతిపాదనలు చేశారు. ఈ ప్రతిపాదనలు గిరిజన కుటుంబాల అభివృద్ధి, వారి ప్రగతికి ప్రత్యేకించి గిరిజన తెగకు చెందిన బాలలకు విద్యాఫలాలు అందించడానికి ఒక చక్కని అవకాశమని చెప్పవచ్చు. అయితే ఈ విషయాలను గ్రామీణ స్థాయి పరిస్థితులతో లేదా నూతన విద్యావిధాన ప్రణాళిక ప్రతిపాదనలతో, విద్యాహక్కు చట్టం ఏర్పరచిన నియమాల దృక్కోణంలో, దేశంలో గల ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లే పేద విద్యార్థుల నేపథ్యంలో లెక్కిస్తే కొన్ని ప్రత్యేక వ్యూహాలను రచించుకోవాల్సి ఉంది. ఎందుకనగా ఉపాధ్యాయుల- విద్యార్థుల నిష్పత్తి డిజిటల్ తరగతులకు సంసిద్ధంగా, వెసులుబాటు లేని గ్రామీణ ప్రాంత వెనుకబడిన విద్యార్థుల సమస్యలను విశ్లేషిస్తే ప్రభుత్వం ప్రతిపాదించిన డిజిటల్ లైబ్రరీల ద్వారా పఠనాసంస్కృతిని పెంపొందించడానికి, విద్యావ్యవస్థను తిరిగి నాణ్యతా పట్టాలపైకి తీసుకురావడానికి మరిన్ని నిధులు, కార్యక్రమాలు పొందుపరిస్తే ప్రస్తుత బడ్జెట్ ప్రతిపాదనకు మరింత పరిపుష్టి సంతరించేది. ఉదాహరణకు 38వేల ఏకలవ్యమోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఉపాధ్యాయాల నియామకానికి ప్రతిపాదన చాలా ఆమోదయోగ్యం. కానీ దేశంలో ఇప్పటికే ఖాళీగా ఉన్న సుమారు 12,54,773 ఉపాధ్యాయుల భర్తీ గురించి యోచిస్తే మరింత బాగుండేది. విద్యాహక్కు చట్ట నియమాలకు ఊపిరి పోసినట్టు అయ్యేది. ఎందుకనగా యూడైస్ లెక్కల ప్రకారం పాఠశాలల్లో దేశవ్యాప్తంగా నమోదు శాతం చాలా పెరిగింది. యూడైస్ 2020-21 ప్రకారం 13,49,04560 మంది, 134,32,40480 మంది పిల్లలు, 2021-22 సంవత్సరంలో అదనంగా పిల్లలు పాఠశాలల్లో చేరినట్టు తెలుస్తోంది. దీనిప్రకారం పిల్లల ఉపాధ్యాయుల నిష్పత్తి సమపాళ్లలో ఉండాలంటే ఉపాధ్యాయుల నియామకం అన్ని పాఠశాలల్లో తప్పనిసరిగనుక తగిన నిధులకల్పన తప్పనిసరి. దీనికితోడు నూతన విద్యా విధాన ప్రతిపాదనల అమలుకు,విద్యావ్యవస్థలో మూలస్తంభాలుగా ఉన్న జిల్లా, బ్లాకుస్థాయి వ్యవస్థలను బలోపేతం చేయడానికి మరిన్ని నిధుల అవసరం. ముఖ్యంగా అభ్యాసనకు దూరమైన విద్యార్థులు, బాలికలు, గ్రామీణ ప్రాంతవిద్యార్థులు అనగా డిజిటల్ పాఠశాలకు చేరువలో లేని వారి చదువు కొనసాగింపు వంటి దీర్ఘకాల విషయాలపై దృష్టి సారించడం అనివార్యం. అదనంగా చదువు సామాగ్రిని విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం, ఉపాధ్యాయులకు ఇప్పటికే నిష్టా కార్యక్రమం ద్వారా అందించిన శిక్షణలను మరలా తిరిగి నిర్వహించడం, నిపుణ్ భారత్ ద్వారా రూపొందించిన కార్యక్రమాలకు మరింత ప్రాచుర్యం, ప్రభావంతం చేయడం తప్పనిసరి. ఉపాధ్యాయులను సంసిద్ధపరచడం, తగిన వస్తు సామాగ్రిని పాఠశాలలకు అదనంగా అందించడం, సుమారు రెండు సంవత్సరాలు బడికిదూరమైన విద్యార్థుల తరగతి,వయసువారీ విద్యానైపుణ్యాలను మెరుగుపరచడానికి కావలసిన ప్రత్యేక కార్యక్రమాల కల్పన, కోల్పోయిన విద్యార్థుల విద్యాసామర్థ్యాల సాధనకు కావలసిన ప్రత్యేక కార్యక్రమాల ఏర్పాటు, పెరుగుతున్న పాఠశాల డిమాండ్లకు అనువైన ప్రణాళికలు,నిధులు సమకూర్చడం ప్రధానమని కేంద్రప్రభుత్వం గుర్తించినప్పటికీ ఈ కార్యక్రమాల అమలుకు మూలాధారమైన సమగ్రశిక్షా అభియాన్ నిధులను కనీస రీతిలో కేటాయించలేకపోయింది. ఈ సంవత్సరపు కేటాయింపు గత సంవత్సరంతో పోలిస్తే 0.19 అదనపు కేటాయింపుతో పరిమితంచేసింది. ఏదిఏమైనప్పటికీ రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు పాఠశాల, ఉన్నత విద్యారంగానికి ఒక ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి కోల్పోయిన విద్యార్థుల విద్యాసామర్థ్యాలను మెరుగుపరచడం, ప్రస్తుత తరగతి వారీ సామర్థ్యాలను సులభంగా సాధించేలా పాఠశాలలను తీర్చిదిద్దడం బాలలందరినీ 21వ శతాబ్దనైపుణ్యాలకు దీటుగా తీర్చిదిద్దడం ఒక ప్రధాన ఎజెండాగా గుర్తించినప్పుడే భారత బాలల భవిష్యత్తు బంగారుమయమవుతుంది. దేశం రూపొందించిన నూతన విద్యావిధానానికి ఒక రూపం ఏర్పడుతుంది. అందుకు ప్రభుత్వం, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక సంస్థలు, తల్లిదండ్రులు కలిసి కట్టుగా కృషి చేయాలి. అప్పుడే అనుకున్న సుస్థిరాభివృద్ధి ప్రణాళిక ఫలితాలు సాధించడం సులభం. ●

దేశ అభివృద్ధి మాటల్లోనేనా?

పూసాల సత్యనారాయణ

అభివృద్ధి పేరిట నవ నాగరికత ముసుగులో మనిషి తన గొయ్యి తానే తవ్వుకొంటున్నాడు. మతిస్థిమితం లేని వాడిలా కళ్లున్న కబోదిలా వింతగా ప్రవరిస్తున్నాడు. దాని ఫలితమే భూమి వేడెక్కి ఉత్తరాన హిమాలయాలు కరిగి కన్నీరు ధారలైపారుతున్నాయి. కాటేస్తున్న కాలుష్యానికి పంచభూతాలు వెంటి లేటరోపై మరణం అంచున కొట్టుమిట్లాడుతున్నాయి. పర్యాటకులు విచ్చలవిడిగా తిరుగుతూ కొండలలో కోనలలో ప్లాస్టిక్ వాడి పారేస్తున్నారు. సౌందర్యాన్ని కోల్పోతున్న ప్రకృతి కాలుష్య కోరల్లో చిక్కి విలవిల్లాడుతుంది. భూగర్భ పరిశోధన నిపుణులు హెచ్చరికలు చేసినా పాలకులు పెడచెవిన పెట్టి అభివృద్ధి మంత్రం జపిస్తూ పవర్ ప్లాంట్ కొరకు పర్వతాల్లో పేలుళ్లు డ్రిల్లింగ్ చేయడం, కొండలను తొలగించడం వలన, భారీ ప్రాజెక్టులు కట్టడాల కారణాల వలన ప్రకృతి అందాలకు మారుపేరు అయిన నేటి జోషిమఠ్ భూమి పొరల్లోకి కుంగిపోతుంది. ఇది ఆందోళన కలిగించే విషయం. ఇది చదువుకున్న మనుషులు చేసే పనేనా! ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదు. దీనికి మూల్యం చెల్లించుకోవాల్సింది అక్కడ నివసించే ప్రజలే మరి. రాజకీయాలతో సంబంధం లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలి. అసలే ప్లాస్టిక్ వ్యర్థాలను జీర్ణించుకోలేక అవస్థలు పడుతున్న భూమి దానికి డ్రిల్లింగ్‌తో జల్లెడ చిల్లులు చేసి ఎక్కిఎక్కి ఏడిపించే వారిని నేరస్తులుగా పరిగణించి జైలులో పెట్టినప్పుడే పుడమి తల్లి శాంతిస్తుంది. అన్ని జీవరాశులకు అన్నం పెట్టే అడవులను నిర్దాక్షిణ్యంగా నరికివేస్తున్నారు. బడాబాబులు చెరువులను, కుంటలను నాలాలను ఆక్రమించుకొని రియల్‌ఎస్టేట్ వ్యాపారం దర్జాగా చేస్తున్నారు. అట్టివారికి అవినీతి మునిసిపాలిటీ అధికారులు కొండంత అండగా ఉన్నారు. ఇదేనా అభివృద్ధి అంటే. అక్రమ కట్టడాలతో భవనాలు కుప్పకూలి వలస కార్మికులు సజీవ దహం అవుతున్నారు. సారవంతమైన భూములను ఎడారి చేస్తున్నారు. మరో దిక్కు ప్లాస్టిక్ ఉత్పత్తి వాడకం కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది. వాటిని నిషేధించితే కానీ కాలుష్యం కొలిక్కిరాదు. ప్రజాసంక్షేమానికి తిలోదకాలిచ్చారు. దబ్బున్నవారిదే రాజ్యం అయింది. ఆదాయానికి మించిన ఖర్చులు పెట్టి ప్రభుత్వ ఖజానా ఖాళీ చేసి తిరిగి చెల్లించలేనంతగా వేలకోట్లు బ్యాంకుల నుండి అప్పులు తెచ్చి ఆర్థికసంక్షోభానికి పూలబాటలు వేస్తున్నారు. పన్నులు పెంచి సామాన్యుడి తలపై మోయలేనంత బరువు పెట్టి నడ్డివిరుస్తున్నారు.హైటెక్కాలజీ మనిషిని సోమరిగా తయారు చేస్తుంది. నూతన ఆవిష్కరణకు కొత్త ఊపిరిలు పోయాలి అనే ఆరాటం లేదు. శాస్త్ర సాంకేతిక విజ్ఞానంతో మాత్రమే దేశం అన్నికోణాల్లో అభివృద్ధి చెందుతుంది. కాని మూఢత్వంతో మాత్రం ముమ్మాటికీ కాదు. మానవునిలో మార్పు రావాలి. మానవ వాదానికి ప్రాముఖ్యత ఇచ్చి మానవీయ విలువలను మంగళవాయిద్యాలతో ఆహ్వానించినప్పుడు మాత్రమే ప్రభుత్వాలు పదికాలాలపాటు నిలిచిపోతాయి. ●

ఓటర్లు మారితేనే నాయకులు మారుతారు!

డా. లచ్చయ్య గాండ్ల

మా పార్టీ అధికారంలోకి వస్తే హైదరాబాద్‌కు సముద్రాన్ని తెస్తానంటూ ఓ సినిమా డైలాగ్ తెలిసిందే! ఇది ఎలా సాధ్యమని ఒకరు ప్రశ్నిస్తే ఎన్నికల హామీలు ఎందరు నెరవేర్చారని ఎదురు ప్రశ్న! దర్జీ కొన్నసూది మట్టిలో పడిపోతే సూది దొరికితే కొబ్బరికాయ కొడుతానని దేముడికి మొక్కినా అది దొరక్కపోతే రెండు,మూడు కొబ్బరికాయల్ని కొడుతానంటూమొక్కుతుంటే కొబ్బరి కాయల పైసలతో పది సూదులు కొనుకోవచ్చుగా అని ఓ దానయ్య ప్రశ్నిస్తే అబ్బా సూదైతే దొరకని, కొబ్బరికాయల సంగతి తర్వాత ఆలోచిద్దాం అన్నాడట దర్జీ! మన ఏడుదశాబ్దాల స్వాతంత్ర్య ఎన్నికల దొంగాటకు ఇంతకన్నా మంచి ఉదాహరణ అవసరం లేదనుకుంటా! సాధారణ ఎన్నికలకు ఇంకా యేడాదికి పైగా సమయం ఉంది. ప్రజల మౌలిక అవసరాలు ఏంటి అనేది కాదు. రాజకీయ పార్టీలు వెదజల్లే తాయిలాలే అవసరాలుగా ఎదిగించిన ప్రజాస్వామ్యవ్యవస్థ మనది. జాతీయోద్యమ నేపథ్యంలో ఏర్పడిన కాంగ్రెస్, కేవలం వలసవాదుల నుండి పాలక పగ్గాల్ని అందుకోవాలనే ఏకైక ఎజెండా తప్ప దేశ ముఖచిత్రాన్ని మార్చాలనే తపన ఏనాడూ చర్చకు రాలేదు. ఇలా ఆలోచించే అధినాయకుడు నాటి కాంగ్రెస్‌లో గాంధీ, నెహ్రూలతో సహా ఎవరికి లేకపోవడం గమనార్హం! నాడు బలంగా ఉన్న కమ్యూనిస్టులు, ఒక్క తెలంగాణలో తప్ప తుపాకీ ఎత్తింది లేదు. పిడికిళ్లు బిగించింది లేదు. చివరికి పోలీసుచర్య తర్వాత రెండుగా చీలిన కమ్యూనిస్టులు ఒకరు కాంగ్రెస్‌కు తోకగా మారితే, మరొకరు పార్లమెంటరీ రాజకీయాలు బహు వసందు అంటూ రాగమెత్తుకున్నారు. ఇప్పటికీ వీరి తంతు మారలేదు. ఇలా వలసవాద వ్యతిరేక ఉద్యమం, భూస్వామ్య జమీందారీ, జాతీయపెట్టుబడిదారీ వ్యతిరేక ఉద్యమంగా మార్చే సైద్ధాంతిక ఆలోచన ఏ ఒక్క రాజకీయ పార్టీకి, నాయకుడికి లేకపోగా, అటువైపుగా ఆలోచించడమే తప్పు అన్న భావన గాంధీ లాంటి నాయకుడికి ఉండడంతో జాతీయోద్యమం, ఇచ్చేవాడు, పుచ్చుకునేవాడు అనే ధోరణితో సాగడంతో, తిరుగుబాటు ఉద్యమాలు ఎక్కడికక్కడ అణచివేయబడ్డాయి. దీంతో ఒకప్పటి భూస్వామ్య జమీందారీ వర్గమే జాతీయ పెట్టుబడిదారీ వర్గంగా ఎదిగి చట్టసభల్లో పాగా వేసి అధికారాన్ని హస్తగతం చేసుకొని, తామే నిజమైన ప్రజాతంత్ర వాదులుగా చెలామణి అవుతున్నారు.అలా స్వతంత్రం,గణతంత్రం పేరున స్వల్ప సంఖ్యలో ఉన్న ఉన్నతవర్గాలే గత ఏడు దశాబ్దాలుగా ఈ దేశాన్ని తమ చెప్పచేతల్లో పెట్టుకుంటున్నారు. బడుగు, బలహీనవర్గాల ఉద్ధరణ పేరున రాజకీయం చేసుకుంటూ తిరిగి గణతంత్ర దేశంలో రాచరిక వ్యవస్థని మరింత బలోపేతం చేసుకుంటున్నారు. నాటి రాజులే నేటి నాయకులుగా రూపాంతరం చెందారు. రాచరిక కుటుంబాలు, రాజకీయ కుటుంబాలుగా మారి ప్రజలపై పెత్తనం చెలాయిస్తున్నారు. వీరికితోడుగా కొత్తగా ఎదిగిన బూర్జువా వర్గం కూడా రాజకీయ ప్రవేశం చేసి ఉన్నతవర్గాల శ్రేయస్సే అశేష ప్రజల శ్రేయస్సని ప్రజల్ని భ్రమింపచేస్తూ, ఎన్నికల జూదంలో వీరు పావులుగా మారి ప్రజల్ని ఓటుబ్యాంకుగా సమిదల్ని చేస్తున్నారు. దీన్ని గుర్తించలేని ప్రజానీకం ఓటును ఓ పవిత్రమైన హక్కుగా భావించి, నేరస్తుల్ని ప్రజావ్యతిరేకుల్ని తాకట్టుదారుల్ని చట్టసభలకు పంపిస్తూ తమ తలరాతింతేనంటూ రాజీపడుతున్నారు. తిన్నవాడు మరవడని, విశ్వాసమనే ఓటుతో తమకు ఎల్ల కాలం రక్షకులుగా ఉంటారని, ఉండాలని ఉండడం తమ బాధ్యతని గుర్తు చేయడానికే ఈ ఉచితాలని గుర్తించని వైనం ఓటరు దేవుళ్లది. ఈ లోపాయికారీ విధానాన్ని, ఎన్నికల డొల్ల తనాన్ని విడమర్చి చెప్పే పార్లమెంటరీ రాజకీయపార్టీలు ఒక్కటి లేకపోగా, ఉరితాళ్లను ఉచితంగా ఇస్తామని ఓ పార్టీ అంటే అబ్బే మీకెందుకా శ్రమ, మేమే ఉచితంగా ఉరి తీస్తామంటుంది మరో పార్టీ. ప్రజల శ్రమని, బలహీనతల్ని ఎన్నికలనే జూదంలో పణంగా పెట్టి శవాలపై పేలాలు చల్లుతూ, అందులో కలిపిన డబ్బులు ప్రజాసంక్షేమానికేనంటూ ఇదే సామాజికాభివృద్ధి అంటూ ప్రజల్ని నమ్మించడంలో దాదాపు అన్ని రాజకీయ పార్టీలు పోటీ పడుతున్నాయి. మా కర్మ ఇంతేనంటు,బోటుకు రంధ్రం పడిందని తెలిసినా విధిలేక ప్రయాణించినట్లు రాజకీయ రొంపిలో ప్రజలు ఈదాల్సి వస్తుంది. ఓటు పవిత్రమని ప్రవచించే ఏరాజకీయ పార్టీ న్యాయబద్ధంగా, బాధ్యతతో ఓట్లను ఆశించని స్థితి. పార్టీని చూసి ఓటేస్తే గెలిచి పార్టీమారి, ఓటరుకే షాక్ ఇస్తారు. వ్యక్తిని చూద్దామంటే వ్యక్తుల మిథ్యా ప్రతిబింబమే గాని నిజప్రతిబింబంవెతికినా కానరాదు. ఇక అభ్యర్థుల నేరచరిత్ర ఏ స్థాయిలో ఉంటుందో అసోసియేషన్ ఆఫ్ డెమోక్రాటిక్ ఫోరమ్ ప్రతిసారీ పతాక శీర్షికన చూపుతూనే ఉంది. మరోవైపు ఓటర్లు మనీకీ, మద్యానికి అమ్ముడుపోతున్నారని, ఓటుకు ఇంత అంటూ రేటు అడుగుతున్నారని నర్మగర్భంగా కొంతమంది రాజకీయ నాయకుల ప్రత్యారోపణలు! ఓ సిద్ధాంతంతో లేదా రాజకీయ, సామాజిక దృక్పథంతో త్యాగధనుల బాటలో నడవాలనే ఆకాంక్షతో ప్రజాసేవ చేయాలనేది ఒక నాటి వ్యక్తిగత ఆలోచన. ఇప్పుడైతే కుటుంబాలకు కుటుంబాలే ప్రజాసేవ చేసి తరించాలని చూస్తున్నాయి. చెట్టుపేరు చెప్పి కాయ లమ్మినట్టు, పార్టీ పేరు చెప్పి అధినాయకుడి పేరు చెప్పి, భర్త, తండ్రి, తాతల పేరు చెప్పి సెంటిమెంట్ అనే సుతిమెత్తని ఆయుధంతో ఓటరు మనసును జయించడమే నేటి అసలైన రాజకీయం. సహజంగా ప్రధాన శత్రువును ఓడించడానికి శత్రువుతోనైనా ఐక్య సంఘటన కట్టడం రాజకీయాల్లో సహజం! ఈ ఐక్యత వ్యవస్థీకృత మార్పునకు దోహదపడాలి. ఎమర్జెన్సీ తర్వాత మాత్రమే జయప్రకాష్ నాయకత్వంలో నాటి ఇందిరాకాంగ్రెస్‌ను ఎదుర్కోవడానికి ఈ దేశ రాజకీయ పార్టీలు ఒక్క తాటిపైకివచ్చి విజయం సాధించాయి. కానీ ఓ సిద్ధాంతమంటూ లేకపోవడంతో అది అనేక చీలికలకు దారితీసింది. తర్వాత ప్రాంతీయంగా అనేక కొత్త పార్టీలు ఆవిర్భవించడం, అధికారంలోకి రావడం, తిరిగి కాలగర్భంలో కలవడం, లేదా సైద్ధాంతిక నాయకత్వ లేమితో కొట్టుమిట్టాడడం జరుగుతున్నది. నిజానికి అవగాహనలో, ఆలోచనలో వెనుకంజలో ఉన్న దేశ ప్రజానీకం ఆవిర్భవించిన ప్రతీ రాజకీయ పార్టీకి అధికారాన్ని అప్పచెప్పారు. అప్పుచెప్పుతూనే ఉన్నారు. కానీ ఏ ఒక్క రాజకీయ పార్టీ, దేశ మౌలిక సమస్యల్ని పట్టించుకోకపోగా, ఆ దిశగా ఆలోచించని వైనం.నిజం చెప్పాలంటే జాతీయ పార్టీలతో పాటు, ప్రాంతీయ పార్టీలకు ఓ సామాజిక అవగాహన, రాజ్యాంగ స్ఫూర్తి ఆయా సమాజాల, వర్గాల సంస్కృతి, ఆర్థిక సామాజిక సంబంధాలు బొత్తిగా తెల్వవవు. తెల

మరోసారి దుర్బుద్ధిని చాటుకున్న పాకిస్థాన్

టర్కీ, సిరియాకు సాయం చేసే విమానాలను అనుమతించని వైనం

ఇస్లామాబాద్, ఫిబ్రవరి 7: ఆర్థికంగా తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నా, పాకిస్థాన్ తాజాగా వ్యవహరించిన తీరుపై ప్రపంచవ్యాప్తంగా విమర్శలు వస్తున్నాయి. టర్కీ, సిరియాకు సాయం చేసేందుకు మంగళవారం తెల్లవారుజామున టర్కీకి వెళ్తున్న భారత వైమానిక దళానికి చెందిన విమానాలను పాకిస్థాన్ తన గగనతలం నుంచి వెళ్లేందుకు పాక్ నిరాకరించింది. దీంతో పాక్‌పై ప్రపంచవ్యాప్తంగా విమర్శలు వస్తున్నాయి. సోమవారం తెల్లవారుజామున టర్కీ, సిరియాలో

7.9 తీవ్రతతో కూడిన భూకంపం వచ్చింది. ఈ తీవ్ర భూకంపంతో టర్కీ, సిరియా అతలాకుతలమయ్యాయి. భారీ ప్రాణ నష్టంతో పాటు తీవ్ర ఆస్తి నష్టం కూడా సంభవించింది. ఈ భూకంపం కారణంగా దాదాపు 4,800 మందికిపైగా మరణించినట్లు తెలిసింది. 20వేల మందికిపైగా గాయపడినట్లు తెలుస్తోంది. ఇప్పటికే చాలా మంది శిథిలాల కిందే ఉన్నట్లు సమాచారం. దీంతో ఐక్యరాజ్యసమితి టర్కీ, సిరియాలకు సాయం చేయాలని ప్రపంచదేశాలను కోరాయి. అప్పటికే టర్కీ, సిరియాకు సాయం చేయాలని నిర్ణయించిన భారత్ ఇండియన్ నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డిఆర్ ఎఫ్) బృందాలు, ఆధునిక డ్రిల్లింగ్ పరికరాలు, మెడిక్స్, రెస్క్యూ డాగ్‌లతో టర్కీవెళ్లాయి. అదానా విమానాశ్రయంలో దిగాయి. అయితే పాకిస్థాన్ తన గగనతలాన్ని ఉపయోగించడానికి విమానానికి అనుమతి నిరాకరించి నందుకు భారత బృందాలు మరో మార్గంలో వెళ్లాల్సి వచ్చింది. మంగళవారం తెల్లవారుజామున ఉత్తరప్రదేశ్‌లోని హిండెన్ ఎయిర్‌బేస్ నుంచి బయలుదేరిన విమానం పాకిస్థాన్ మీద వెళ్లేందుకు అనుమతి అడిగారు. దానికి పాక్ నిరాకరించడంతో మరో మార్గంలో వెళ్లాల్సి వచ్చిందని తెలిసింది. ఇప్పటికే టర్కీ చేరుకున్న భారత బృందాలు శిథిలాల కింద చిక్కుకున్న బాధితులను రక్షించే పనిలో నిమగ్నమయ్యాయి. టర్కీకి చెందిన డిజాస్టర్ అండ్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ అథారిటీ శిథిలాల కింద చిక్కుకున్న ప్రజలను రక్షించడంలో ఇబ్బం దులను ఎదుర్కొంటోంది. సిరియాలో సిబ్బంది కొరత, సరైన పరికరాలు లేకపోవడంతో బాధితులను రక్షించేందుకు సమయం పడుతుంది. భారత్‌లోని టర్కీ రాయబార కార్యాలయం అందించిన సహాయానికి భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపింది టర్కీ. ఎన్‌డిఆర్‌ఎఫ్ ప్రత్యేక శోధన అండ్ రెస్క్యూ బృందాలు, శిక్షణ పొందిన డాగ్ స్క్వాడ్‌లతో పాటు భూకంప సహాయక సామగ్రి మొదటి బ్యాచ్ ఇప్పుడే టర్కీకి చేరుకుంది. మీ మద్దతు, సంఘీ భావానికి భారత్‌కు ధన్యవాదాలు అని టర్కీ రాయబార కార్యాలయం ఒక ట్వీట్‌లో పేర్కొంది. అయితే భారత్‌ను ఇతర దేశాలకు సహాయం చేయకుండా పాక్ ఆపడం ఇది రెండోసారి. 2021లో ఆఫ్ఘానిస్తాన్‌ను తాలిబాన్లు స్వాధీనం చేసుకున్న సమయంలో ఆఫ్ఘానిస్తాన్ దెబ్బతిన్నది. ఆ దేశాన్ని ఆదుకోవడానికి భారత్ ఆఫ్ఘానిస్తాన్‌కు 50వేల మెట్రిక్ టన్నుల గోధుమలను పంపాలని భారత్ నిర్ణయించింది. ఇస్లామాబాద్ మీదుగా ఆఫ్ఘానిస్తాన్‌కు వస్తువులను వాఘా సరిహద్దు పాయింట్ నుంచి పాకిస్థాన్ ట్రక్కులలో రవాణా చేయాలని ప్రతిపాదించింది. కానీ దీనికి పాకిస్థాన్ ఒప్పుకోలేదు.

గత ఇరవై యేళ్లలో 5 భారీ భూకంపాలు

టర్కీ, ఫిబ్రవరి 7: వరుస భూకంపాలతో టర్కీ అతలాకుతలం అవుతోంది. వందలాది బిల్డింగ్‌లు నేలమట్టమయ్యాయి. క్షణక్షణానికి మృతుల సంఖ్య పెరుగుతోంది. సోమవారం నుంచి మంగళవారం ఉదయం వరకు 100 సార్లు భూకంపం సంభవించింది. టర్కీలో రిక్టర్ స్కేలుపై 5.6 పాయింట్ల తీవ్రతతో భూమి కంపించింది. టర్కీతో పాటు సిరియాలో భూకంపం వల్ల చనిపోయిన వారి సంఖ్య 4,300లకు చేరింది. భవనాల శిథిలాల కింద ఇప్పటికీ వేలాది మంది చిక్కుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. గడయిన 20యేళ్లలో అత్యంత వినాశనం సృష్టించిన భూకంపాలలో ఇదొకటని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో గత 20యేళ్లలో భారీ వినాశనానికి కారణమైన టర్కీ, సిరియా సహా ఐదు భూకంపాల వివరాలు ఇలా ఉన్నాయి.

2004లో సుమత్రా దీవులు:ఇండోనేషియాలోని సుమత్రా దీవుల్లో 2004వ సంవత్సరంలో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 9.2 తీవ్రతతో భూమి కంపించింది. దీంతో సుమత్రా దీవుల్లో కనీవినీ ఎరుగని విధ్వంసం నెలకొంది. ఈ దుర్ఘటనలో 2,30,000 మంది ప్రాణాలు కోల్పోయారు.

2011లో జపాన్: జపాన్‌లోని తొహకు ఏరియా 2011వ సంవత్సరంలో వణికిపోయింది. భూకంపం ధాటికి భారీ నిర్మాణాలు నేలమట్టమయ్యాయి. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 9.1 పాయింట్లుగా నమోదైంది. ఈ విధ్వంసంలో 15,899 మంది చనిపోయినట్లు జపాన్ ప్రభుత్వం తెలిపింది.

పాకిస్థాన్: 2013వ సంవత్సరంలో వెస్ట్రన్ పాకిస్థాన్‌లో భారీ భూకంపం ఏర్పడింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 7.7గా నమోదైంది. ఈ భూకంపం ధాటికి వేలాది ఇళ్లు నేలకూలాయి. పెద్ద సంఖ్యలో జనం నిరాశ్రయులయ్యారు. మొత్తంగా 350 మంది చనిపోయినట్లు అధికారులు అంచనా వేశారు.

నేపాల్‌లో: 2015వ యేడాది నేపాల్‌లోని గోర్ఖా వాసులకు ఎంతో విషాదాన్ని మిగిల్చిన సంవత్సరంగా నిలిచింది. ఉన్నట్టుండి కాళ్లకింద భూమి కంపించడంతో ప్రజలు వణికిపోయారు. కళ్లముందే పెద్దపెద్ద భవనాలు నేలకూలుతుంటే భయంతో ఆర్తనాదాలు చేశారు. ఈ దుర్ఘటనలో మొత్తం 8,964 మంది ప్రాణాలు కోల్పోగా 21,952 మందికి గాయాలపాలయ్యారు. సుమారు 35 లక్షల మంది నిరాశ్రయులయ్యారని నేపాల్ ప్రభుత్వం వెల్లడించింది.

అదానీ కోసం రూల్స్ మార్చేశారు

ప్రధాని మోడీ వల్లే గౌతమ్ అదానీ కుబేరుడయ్యారు

ముంబయి విమానాశ్రయం అప్పగించడానికి జివికెపై సిబిఐ, ఇడిలను ప్రయోగించారు

లోక్‌సభలో నిప్పులు చెరిగిన రాహుల్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: ప్రధాని మోడీతో సన్నిహిత సంబంధాల వల్లే గౌతమ్ అదానీ అతికొద్ది కాలంలోనే ప్రపంచ కుబేరుడిగా అవతరించారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ విమర్శించారు. అదానీ కోసం ప్రభుత్వ నిబంధనలనే మార్చేశారని రాహుల్ దుయ్యబట్టారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్‌సభలో రాహుల్‌గాంధీ మంగళవారం మాట్లాడారు. ఈ సందర్భంగా గౌతమ్ అదానీ అంశాన్ని ప్రధానంగా రాహుల్ ప్రస్తావించారు.' విమానాశ్రయాల నిర్వహణలో పూర్వ అనుభవం లేనివారికి వాటి బాధ్యతలను అప్పగించకూడదని నిబంధన లున్నాయి. కానీ, ఆ నిబంధనలను కేంద్ర ప్రభుత్వం మార్చివేసింది. ఏకంగా దేశంలోని ఆరు విమానాశ్రయాలను అదానీకి కట్టబెట్టింది. అత్యంత లాభదాయక విమానాశ్రయాల్లో ఒకటైన ముంబయి ఎయిర్‌పోర్టును అదానీకి అప్పగించింది. అందుకోసం జివికె గ్రూప్‌పై సిబిఐ, ఇడిలను ప్రయోగించింద్ఙి అంటూ ప్రభుత్వంపై రాహుల్ విరుచుకుపడ్డారు. 2014లో 8 బిలియన్ డాలర్లుగా ఉన్న అదానీ సంపద, 2022నాటికి 140 బిలియన్ డాలర్లకు ఎలా పెరిగిందని యువత అడుగుతున్నారు. భారత్ జోడో యాత్రలో భాగంగా తమిళనాడు, కేరళ, హిమాచల్‌ప్రదేశ్. ఇలా పాదయాత్ర చేపట్టిన ప్రతి

చోటా.. అదానీ పేరు వినిపిం చింది. ఆయన అడుగు పెట్టిన ప్రతి వ్యాపా రంలోనూ ఎలా సక్సెస్ అవుతున్నారంటూ ప్రజలు ఆశ్చర్యపోతున్నారు అని రాహుల్ అన్నారు. ' ప్రధాని మోడీ ఆస్ట్రేలియాకు వెళితే అదానీ గ్రూప్‌నకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక బిలియన్ డాలర్ల రుణం ఇచ్చింది. ప్రధాని బంగ్లాదేశ్ వెళితే అక్కడి పవర్ డెవలప్‌మెంట్ బోర్డు అదానీకి 25 యేళ్ల కాంట్రాక్టు ఇచ్చింది. ఇదేం మ్యాజిక్ అని రాహుల్ ప్రశ్నించారు. శ్రీలంకలో అదానీకి విండ్ పవర్ ప్రాజెక్ట్ ఇవ్వాలని ప్రధాని మోడీ నుంచి అధ్యక్షుడు రాజపక్స పై ఒత్తిడి ఉన్నదని 2022లో శ్రీలంక విద్యుత్ బోర్డు చైర్మన్ ఆ దేశ పార్లమెంటరీ కమిటీకి సమాచారమిచ్చారని రాహుల్ ఆరోపించారు. ఇప్పటివరకు అదానీతో కలిసి ఎన్నిసార్లు విదేశాలకు వెళ్లారు. విదేశాల్లో ఎన్నిసార్లు అదానీని కలిశారు..? బిజెపికి గత 20 యేళ్లలో అదానీ ఎంతిచ్చారు..? అంటూ రాహుల్ ప్రశ్నించారు. అగ్నివీర్ స్కీంను రాహుల్ తప్పు పట్టారు. ఆర్మీని ఈ పథకం బలహీనపరుస్తుందని సీనియర్ సైనికాధికారులు ఆవేదన వ్యక్తం చేశారని రాహుల్ తెలిపారు. అగ్నివీర్ యోజన అనేది సైనికాధికారుల ఆలోచన కాదని, అది ఆర్ఎస్ఎస్, హోంమంత్రిత్వశాఖ ఆలోచన అని రాహుల్ అన్నారు. లోక్‌సభలో రాహుల్ ప్రసంగిస్తుండగా.. అధికారపక్ష సభ్యుల నుంచి పలుమార్లు అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. నిరాధారమైన ఆరోపణలు చేయొద్దంటూ కేంద్రమంత్రి కిరణ్ రిజిజ్..రాహుల్‌కు సూచించారు.

ఒక్కరోజులో కరోనా కేసులు 89

దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,83,543

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి7: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 89 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,83,543 కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,51,027మంది కోలుకోగా 1771 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,745కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,212కి చేరగా,79,88,713 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.

2001 గుజరాత్ భూకంపాన్ని గుర్తు చేసుకొని కన్నీటి పర్యంతమైన ప్రధాని

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: ప్రధాని నరేంద్రమోడీ మంగళవారం జరిగిన బిజెపి పార్లమెంటరీ బోర్డు సమావేశంలో కన్నీళ్లు పెట్టుకున్నారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. టర్కీ, సిరియాల్లో సోమవారం

సంభవించిన భూకంపాల్లో వేలాదిమంది ప్రాణాలు కోల్పోవడం పట్ల ప్రధాని భావోద్వేగానికి గురయ్యారని వారు పేర్కొన్నారు. 2001లో గుజరాత్‌లో సంభవించిన భూకంపం వల్ల జరిగిన నష్టాన్ని ఆయన గుర్తు చేశారని బిజెపి ఎంపి మనోజ్ తివారీ తెలిపారు. సమావేశం వివరాలను మనోజ్‌తివారీ వెల్లడించారు. టర్కీ, సిరియాల్లో జరిగిన నష్టం గురించి తమకు ప్రధాని వివరించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని భావోద్వేగానికి గురై కన్నీటిపర్యంత మయ్యారని పేర్కొన్నారు. 2001లో గుజరాత్‌లో సంభవించిన భూకంపంలో దాదాపు 13వేలమంది చనిపోయిన విషయాన్ని ప్రధాని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆ విషాదానుభవం టర్కీ ప్రజల కష్టాలను అర్థం చేసుకునేలా చేసిందన్నారు. పలు దేశాలు భూకంపం వల్ల బాధలు పడుతున్న ఆ రెండు దేశాలకు సహాయమందిస్తున్నాయి. భారత్ నుంచి ఎన్‌డిఆర్ ఎఫ్ బృందాలతోపాటు మందులు, డాగ్‌స్క్వాడ్స్, ఇతర సామగ్రిని ఆ దేశాలకు పంపించారు.

న్యాయమూర్తిగా ఎల్సీవీ గౌరి నియామకం సరైందే: పిటిషన్ కొట్టివేసిన సుప్రీం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: మహిళా న్యాయవాది లక్ష్మణ చంద్ర విక్టోరియా గౌరిని మద్రాసు హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు మంగళవారం కొట్టివేసింది. సరైన కారణాలు లేకుండా వేసిన ఈ పిటిషన్‌ను తాము అంగీకరించబోమని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బి.ఆర్ గవాయ్‌తో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. మరోవైపు సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుండగానే, మంగళవారం ఉదయం మద్రాసు హైకోర్టు న్యాయమూర్తిగా గౌరీ ప్రమాణస్వీకారం చేశారు. మద్రాసు హైకోర్టుకు చెందిన మదురై ధర్మాసనం విచారించే కేసుల్లో న్యాయవాది గౌరీ కేంద్రం తరపున వాదించారు. ఆమెకు బిజెపితో రాజకీయ సంబంధాలున్నాయనే విమర్శలతో పాటు క్రిస్టియన్లు, ముస్లింల గురించి విద్వేష ప్రసంగాలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఆమెను మద్రాసు హైకోర్టు అదనపు న్యాయమూర్తి పదవికి సిఫార్సు చేయడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. సోమవారం ఆమె నియామకానికి కేంద్రం నోటిఫికేషన్ జారీచేసిన నేపథ్యంలో ఈ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం మంగళవారం అసాధారణ రీతిలో ప్రత్యేక ధర్మాసనం ఏర్పాటు చేసి అత్యవసర విచారణ చేపట్టింది. ఈ పిటిషన్‌లో లేవనెత్తిన అంశం గౌరీ అర్హతలకు సంబంధించినది కాదు. ఆమె అనుకూలమైన వ్యక్తి కాదా అన్నదాని గురించి. ఈ రెండింటి మధ్య తేడా ఉంది. అర్హతలను సవాల్ చేయొచ్చు. కానీ అనుకూలతల విషయానికొస్తే కోర్టు అందులో జోక్యం చేసుకోదు. ఇక ఆమె రాజకీయ సంబంధాల విషయానికి వస్తే, అవన్నీ పరిశీలించిన తర్వాతే కొలీజియం ఆమె పేరును సిఫార్సు చేసింది. అంతేకాకుండా ప్రస్తుతం ఆమెను అదనపు న్యాయమూర్తిగానే నియమించారు. ఈ పదవీకాలం పూర్తయిన తర్వాత ఆమెను శాశ్వత న్యాయమూర్తిగా సిఫార్సు చేసే సమయంలో కొలీజియం తన నిర్ణయాన్ని పునఃపరిశీలించుకోవచ్చు. అదనపు న్యాయమూర్తుల పనితీరు సంతృప్తికరంగా లేకపోతే వారిని శాశ్వత జడ్జీలుగా నియమించని సందర్భాలు గతంలో చాలా ఉన్నాయి' అని ధర్మాసనం వెల్లడించింది. ఆమె జడ్జీగా ప్రమాణస్వీకారం చేయకుండా తాము ఆదేశాలు జారీచేయలేమని స్పష్టం చేస్తూ, పిటిషన్‌ను కొట్టివేసింది.

కనిపించకుండా పోయిన కిమ్

ప్యాంగ్యాంగ్, ఫిబ్రవరి 7: ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ దాదాపు నెల రోజుల నుంచి బాహ్య ప్రపంచానికి కనిపించడం లేదు. ఈ వారం ఆ దేశ రాజధాని ప్యాంగ్యాంగ్‌లో కొరియన్ పీపుల్స్ ఆర్మీ 75వ వార్షికోత్సవ పరేడ్ జరగనుంది. ఈ సమయంలో దేశాధినేత సుదీర్ఘకాలం పాటు కనిపించకపోవడం అనుమానాలు రేకెత్తిస్తోంది. ఇప్పటికే ఆయన ఆరోగ్యం బాగోలేదని ప్రచారం జరుగుతోంది. 2014 తర్వాత కిల్ దాదాపు 40 రోజుల పాటు అదృశ్యం కావడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఆదివారం జరిగిన పొలిట్ బ్యూరో సమావేశానికి కూడా ఆయన హాజరుకాలేదు. ప్యాంగ్యాంగ్‌లో ఉత్తరకొరియా సైన్యం సైనిక కవాతుకు ఏర్పాట్లు భారీగా జరుగుతున్నాయి. ఆ సైన్యం ఏర్పడి 75 యేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ ఉత్సవాలకు ప్రాధాన్యం ఏర్పడింది. ఆ దేశం సొంతంగా తయారు చేసిన క్షిపణులు, అణ్వాయుధాలను ఈ పరేడ్‌లో ప్రదర్శించే అవకాశాలున్నట్లు నిపుణులు భావిస్తున్నారు. ఇప్పటికే ఉత్తరకొరియా సాధన చేస్తున్న దృశ్యాలను వాణిజ్య ఉపగ్రహాలు గుర్తించాయి. సోమవారం జరిగిన మిలటరీ కమిషన్ సమావేశానికి మాత్రం కిమ్ అధ్యక్షత వహించినట్లు పేర్కొన్నారు. కానీ ఎలాంటి ఫోటోలను విడుదల చేయలేదు. కీలక రాజకీయ సైనిక అంశాలపై ఆయన చర్చించినట్లు వెల్లడించింది. యుద్ధ సన్నద్ధతను మరింత పెంచుకోవాలని ఆయన పేర్కొన్నట్లు కొరియన్ పీపుల్స్ ఆర్మీ పేర్కొంది. అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ దక్షిణ కొరియా సందర్శించడాన్ని ఉత్తరకొరియా తప్పుబట్టింది.

నాకు ఉద్దేశపూర్వకంగానే పాస్‌పోర్టు తిరస్కరిస్తున్నారు!

జమ్మూకాశ్మీర్ మాజీ సిఎం కూతురు ఇల్తిజాముఫ్తీ ఆరోపణ

శ్రీనగర్, ఫిబ్రవరి 7: తన పోలీస్ ధ్రువీకరణపై ఆరు నెలలకుపైగా సిఐడి ఆర్.ఆర్ స్వాయిన్, అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు (ఎడిజిపి) ఎటువంటి స్పష్టత ఇవ్వడం లేదని పిడిపి అధ్యక్షురాలు మెహా బూబా ముఫ్తీ కూతురు ఇల్తిజా ముఫ్తీ ఆరోపణలు చేశారు. అలాగే తన పాస్‌పోర్టును ఉద్దేశపూర్వకం గానే తిరస్కరిస్తున్నారని ఆమె అన్నారు. ఈ మేరకు గత నెల 9న ఎడిజిపికి ఆమె లేఖ రాశారు. విదేశీ ప్రయాణం చేసే హక్కు అనేది తన ప్రాథమిక హక్కు అని, ప్రతివాది, విచారణ ఏజెన్సీలు సుదీర్ఘకాలంగా విచారణ నిర్వహిస్తూ తనను నిరే ్ధతుకంగా నిర్బంధించడం తగదని ఆ లేఖలో ఆమె పేర్కొన్నారు. తన ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నారని, దాంతో తాను ఎంతో మనోవేదన చెందుతున్నాననే విషయాన్ని లేఖ ద్వారా మీకు విన్నవిస్తున్నానని ఇల్తిజాముఫ్తీ అన్నారు. తానెప్పుడూ చట్టాన్ని ఉల్లంఘించలేదని, చట్టానికి, న్యాయానికి కట్టుబడిన ఓ పౌరురాలినని ఈ దృష్టికి తెస్తున్నానని అన్నారు. అయితే ఇల్తిజాముఫ్తీ పాస్‌పోర్టు గడువు గత యేడాదిలోనే ముగిసిపోగా, పాస్‌పోర్టు రెన్యువల్ కోసం గత యేడాది జూన్ 8వ తేదీన ఆమె దరఖాస్తు చేసుకున్నారు. అయితే తనకు ఇంతవరకు కొత్త పాస్‌పోర్టు అందలేదని, దాంతో తాను తీవ్ర అసంతృప్తికి లోనయ్యాయని, తన దరఖాస్తు తాజా పరిస్థితిని ఆన్‌లైన్‌లో వెతకగా, అది ఇంకా పెండింగ్‌లో ఉన్న విషయం తెలిసింది. బద్గామ్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో వ్యక్తిగత పోలీసు ధ్రువీకరణ జరగాల్సి ఉందని తేలిందని, దాంతో తాను తీవ్ర నిరాశకు గురయ్యాయని ఎడిజిపి కార్యాలయానికి రాసిన లేఖలో ఇల్తిజాముఫ్తీ పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమం త్రి, తన తల్లి అయిన మెహబూబాముఫ్తీని 2019 పోలీసులు అరెస్టు చేసిన నిర్బంధంలో ఉంచినప్పుడు ఆ సందర్భంగా ఇల్తిజాముఫ్తీ వెలుగులోకి వచ్చారు. ఇకపోతే.. జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి మెహబూబాముఫ్తీ సహా కుటుంబసభ్యులందరి పాసుపోర్టులను తిరస్కరించారు. దాంతో మాజీ సిఎం తల్లి గుల్షన్ నాజిర్ గత యేడాది వెళ్లాల్సిన మక్కా ప్రయాణం కూడా పాస్‌పోర్టు తిరస్కరణ కారణంగా నిలిచిపోయింది.

కాగా, ఈ విషయమై స్పందించిన జమ్మూ కాశ్మీర్ హైకోర్టు నాజిర్‌కు కొత్తగా పాస్‌పోర్టు జారీ చేసే విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని గత నెల లో పాస్‌పోర్టు ఆఫీసర్‌ను ఆదేశించింది.

బెంగళూరులో అదుపు తప్పి పలు వాహనాలను ఢీకొట్టిన కారు

ఇద్దరు మృతి.. వాహనంపై బిజెపి ఎమ్మెల్యే స్టిక్కర్

బెంగళూర్, ఫిబ్రవరి 7: బెంగళూర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మరణించగా, నలుగురు గాయపడ్డారు. రద్దీగా ఉండే రహదారిలో సోమవారం ఈ ప్రమాదం జరిగింది. ఎస్‌యువి వాహనం అదుపుతప్పి పలు వాహనాలను ఢీకొట్టడంతో ఈ ఘోరం జరిగింది. ప్రమాదానికి కారణమైన వాహనంపై బిజెపి ఎంఎల్ఎ హర్తాల్ హలప్పకు సంబంధించిన స్టిక్కర్ ఉంది. అయితే, ప్రమాద సమయంలో ఎంఎల్ఎ అందులో లేరు. వాహనం కూడా ఆయనది కాదు. ఆయన కుమార్తె సుస్మితా హలప్ప మామ రామూసురేశ్ పేరుతో ఆ వాహనం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కిమ్స్ ఆస్పత్రిలో పని చేసే సుస్మితను తీసుకొచ్చేందుకు వాహనం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. వాహనాన్ని నడుపుతున్న డ్రైవర్ మోహన్(48)ను పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రమాద సమయంలో డ్రైవర్ తాగినట్లు ఏమీలేదని పోలీసులు తెలిపారు. వాహనాన్ని అదుపు చేసే క్రమంలో బ్రేకులు వేయకుండా యాక్సలేటర్‌ను తాకడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. అదుపు తప్పిన కారు పలు వాహనాలను ఢీకొట్టింది.

యుపిలో మరో ఘోరం ఓ వ్యక్తిని 10 కిలోమీటర్లు ఈడ్చుకెళ్లిన కారు

మథుర, ఫిబ్రవరి 7: ఇటీవల ఢిల్లీలో ఓ యువతిని కారు దాదాపు 20 కిలోమీటర్లు లాక్కెళ్లిన ఘటనలాంటిదే తాజాగా ఉత్తర్‌ప్రదేశ్‌లోనూ జరిగింది. కారు కింద చిక్కుకుపోయిన వ్యక్తిని 10 కిలోమీటర్లమేర ఈడ్చుకెళ్లారు. మథురలో యమునా ఎక్స్‌ప్రెస్‌వేపై మంగళవారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. ఈ కేసులో వాహనం నడిపిన ఢిల్లీవాసి వీరేంద్రసింగ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే, కారు కింద ఉన్న వ్యక్తి వేరే ప్రమాదంలో చనిపోయాడని, పొరపాటున తన వాహనం కింద చిక్కుకున్నాడని నిందితుడు అంటున్నాడు. వీరేంద్రసింగ్ మంగళవారం తెల్లవారుజామున 4 గంటలకు యమునా ఎక్స్‌ప్రెస్‌వేపై ఆగ్రా నుంచి నోయిడాకు వెళ్తుండగా..మథుర సమీపంలోని టోల్‌గేట్ వద్ద అతని కారు కింద ఓ వ్యక్తి మృత దేహం ఇరుక్కుపోయి ఉన్నట్లు అక్కడి సిబ్బంది గుర్తించారు. అప్పటికే మృతదేహం ఛిద్రమైంది. దట్టమైన పొగమంచు వల్ల దారి సరిగ్గా కనబడలేదని, ఈ క్రమంలోనే వేరే వాహనం కింద పడి చనిపోయిన వ్యక్తి తన కారు కింద చిక్కుకుపోయాడని నిందితుడు పోలీసులకు తెలిపాడు. దీనిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరపనున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడి వివరాలు తెలుసుకునేందుకు సిసి కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.

సెస్సులు,సర్ ఛార్జీలలో రాష్ట్రాలకు వాటా లేదు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: కేంద్రం వసూలు చేసే సెస్సులు,పన్నులపై విధించే సర్ ఛార్జీలు, ఇతర సుంకాలలో రాష్ట్రాలకు వాటా ఉండదని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ స్పష్టం చేశారు. రాజ్యసభలో మంగళవారం వైఎస్ఆర్‌సిపి ఎంపి విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానమిచ్చారు. సెస్సులు,సర్ ఛార్జీలు, ఇతర సుంకాల పేరుతో వసూలు చేసే మొత్తాలను కేంద్ర ప్రభుత్వమే వినియోగిస్తుందని ఆమె తెలిపారు. 2014..15 నుంచి 2021..22 వరకు సెస్సుల రూపంలో కేంద్రం వసూలు చేసిన మొత్తాలను ఆమె పేర్కొన్నారు. 2014..15లో సెస్సుల కింద కేంద్రం వసూలు చేసిన మొత్తం రూ.82,914 కోట్లు కాగా, 2021..22 ఆర్థిక సంవత్సరంలో సెస్సుల కింద వసూలైన మొత్తం 3 లక్షల 52 వేల 728 కోట్లు అని ఆమె తెలిపారు. కేంద్రం వసూలు చేసే పన్నుల్లో రాష్ట్రాల వాటాల గురించి అడిగిన మరో ప్రశ్నకు కూడా ఆమె సమాధానమిచ్చారు. 15వ ఆర్థిక సంఘం సిఫారసుమేరకు కేంద్ర పన్నుల్లో 41 శాతం రాష్ట్రాలకు పంపిణీ చేస్తామని తెలిపారు. 2020..21 నుంచి 2025..26 వరకు రాష్ట్రాలకు పన్నుల వాటా విషయంలో 15వ ఆర్థిక సంఘం చేసిన సూచనలను ఆమె వివరించారు. రాష్ట్ర జనాభాకు 15 శాతం, భౌగోళిక విస్తీర్ణానికి 15 శాతం, అటవీ, పర్యావరణానికి 10 శాతం, ఆదాయ వనరులకు 45 శాతం చొప్పున వెయిటేజీ ఇవ్వాలని ఆర్థిక సంఘం ప్రతిపాదించిందని ఆర్థికమంత్రి తెలిపారు. ఈ ప్రాతిపదికన పన్నుల పంపిణీలో బీహార్‌కు 10 శాతం, ఉత్తర్‌ప్రదేశ్‌కు 17 శాతం, మధ్యప్రదేశ్‌కు 7 శాతం, ఆంధ్రప్రదేశ్‌కు 4 శాతం దక్కనున్నాయి.

టర్కీ భూకంపం శిథిలాల కింద సజీవంగా స్టార్ ఫుట్‌బాలర్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: టర్కీ, సిరియా దేశాల్లో సంభవించిన భూకంపం ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేసింది. పావుగంట వ్యవధిలో రెండుసార్లు భూమి కంపించడంతో వేలాది మంది శిథిలాల కింద చిక్కుకుని ప్రాణాలు వదిలారు. తాజా సమాచారం ప్రకారం 4800కు పైగా మృతదేహాలను శిథిలాల నుంచి రెస్క్యూ టీంలు వెలికి తీశాయి. వందల సంఖ్యలో భారీ బిల్డింగ్‌లు కూలిపోవడం, అర్ధరాత్రి కావడంతో గాఢనిద్రలో ఉండడంతో ప్రజలు బయటకు పరుగులు తీసేందుకు కూడా వీల్లేకుండా పోయింది. వేలాది మంది ఇంకా శిథిలాల కిందే చిక్కుకున్నట్లు తెలుస్తోంది. టర్కీ, సిరియాలో ఎంతెంత మంది మరణించారనే సమాచారంపై స్పష్టత రావా

ఐటిఐఆర్‌పై బహిరంగ చర్చకు సిద్ధమా?

● మంత్రి కెటిఆర్‌కు బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు సవాల్

హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: కేంద్ర ప్రభు త్వం ఐటిఐఆర్ ఇవ్వడం లేదంటూ విమర్శలు చేయ డం సరికాదంటూ దుబ్బాక బిజెపి ఎమ్మెల్యే రఘు నందన్‌రావు మండిపడ్డారు. మంగళవారం పార్టీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం తన వంతుగా చేయాల్సిన పనులను చేయకుండా పదేపదే కేంద్రంపై ఆరోపణలు, విమర్శలు చేయడం పద్ధతి కాదని సూచించారు. ఐటిఐఆర్‌పై బహిరంగ చర్చకు రావాలంటూ మంత్రి కెటిఆర్‌కు సవాల్ విసిరారు. ఐటిఐ ఆర్‌పై కెసిఆర్ ప్రభుత్వం అబద్దాలు చెబు తుందన్నారు. ఐటిఐఆర్‌ను రెండు విడుతలుగా చేయాలని నాటి యుపిఎ ప్రభుత్వం నిర్ణయం తీసుందని గుర్తుచేశారు. ఐటిఐఆర్ కోసం కేంద్రం విడుదల చేసిన నిధులను ప్రాజెక్టు కోసం ఖర్చుచేయలేదన్నారు.

ఐటిఐఆర్ ప్రాజెక్టు మొదటి దశ కోసం కేంద్ర ప్రభుత్వం 2015లోనే రూ.85కోట్లు ఖర్చుచేసిందని అయినా ఫలితం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడిపై పద్ధతి ప్రకారం దాడి చేస్తుందన్నారు. ఐటిఐఆర్‌పై బిఆర్ఎస్ ప్రభుత్వం వైపు నుంచి శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేవారు. ఐటిఐఆర్‌కు ఇవ్వాల్సిన దానికంటే ఎక్కువ నిధులనే కేంద్రం మంజూరు చేసిందన్నారు. డిపిఆర్‌లు సమర్పించకుంటే కేంద్రం నిధులు ఎలా కేటాయిస్తోందని రఘునందన్‌రావు ప్రశ్నించారు. తెలంగాణలో హైవేలు, రైల్వేల అభివృద్ధికి కేంద్రం కంకణం కట్టుకుందని, ఐటిఐఆర్‌పై బిఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రాన్ని అనవసరంగా బదనాం చేస్తుందన్నారు. ఐటిఐఆర్ అంటే భవనాలు కాదు, పెట్టుబడులను ఆకర్షించేందుకు రోడ్లు, మెట్రో రైలును అభివృద్ధి చేస్తామంటున్నారన్నారు.

ఇమ్లిబన్ బస్టాండ్ నుంచి ఫలకునుమా వరకు మెట్రో ఎందుకు రాలేదని ప్రశ్నించారు. మెట్రో రాకపోవడానికి బిఆర్ఎస్‌తో పాటు ఎంఐఎం కూడా బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఎంఐఎంకు పాతబస్తీ అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదన్నారు. ఫలకునుమా నుంచి శంషాబాద్ వరకు కొత్త మెట్రో రైల్ ఏర్పాటు చేయాల్సిన బాధ్య త రాష్ట్ర ప్రభుత్వానిదే అన్నారు. కొత్త రైల్వే లైన్ కోసం డిపిఆర్ పూర్తి చేకుండా, స్థలం సేకరించ కుండా కేంద్రాన్ని బదనాం చేస్తున్నారన్నారు. రాష్ట్రం పై కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపడం లేదని స్పష్టం చేశారు. కేవలం కేంద్రానికి ఉత్తరాలు రాస్తే కంపెనీలు రావని, డిపిఆర్ఎస్‌లు ఇస్తే పనులు సాగుతాయన్నారు. సిరిసిల్లా, సిద్దిపేటలో ఎంఐఎం తన పరపతిని చూపాలన్నారు. దమ్ముటే దుబ్బాకు రావాలంటూ మంత్రి కెటిఆర్ సవాల్ విసిరారు. వచ్చే ఎన్నికల్లో ఎంఐఎం 50 కాదు 119 స్థానాలలో పోటీ చేయాలన్నారు. అక్బర్ కూడా బిహార్‌కు చెందిన వారేనన్న అనుమానం వస్తుందన్నారు. 93 మంది ఐపిఎస్‌ల బదిలీలలో తెలంగాణవారికి ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు.

ఏడుగురు ఎస్పిల బదలీ

హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఏడుగురు ఎస్పిలను బదలీ చేస్తూ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. ఇందులో ఇద్దరు ఐపిఎస్ అధికారులుండగా మిగతా వారు నాన్‌కేడర్ ఎస్పిలు కావడం గమనార్హం. వెయిటింగ్‌లో వున్న ఎస్పి స్థాయి ఐపిఎస్ అధికారి రంగారెడ్డిని పోలీసు కంప్యూటర్ సైన్స్ విభాగంలో నియమించగా గ్రేహౌండ్స్‌లో అసిస్టెంట్ సూపరింటెండెంట్‌గా వున్న యోగేష్‌గౌతంను పదోన్నతిపై సైబరాబాద్ పరిపాలనా విభాగం డిసిపిగా బదలీ చేశారు. వెయిటింగ్‌లో వున్న నాన్‌కేడర్ ఎస్పిలు వెంకటేశ్వర్లును సిఐడిలో, రాఘవేందర్‌రెడ్డిని రైల్వే పరిపాలనా విభాగం ఎస్పిగా నియమించారు. వరంగల్ పిటిసిలో నాన్ కేడర్ ఎస్పిగా వున్న పూజను తెలంగాణ పోలీసు అకాడమీలో డిప్యూటీ డైరక్టర్‌గా బదలీచేయగా, డిజిపి కార్యాలయంలో లీగల్ సెల్‌లో వున్న నాన్‌కేడర్ ఎస్పి సతీష్‌ను వరంగల్ పిటిసి ప్రిన్సిపాల్‌గా నియమించారు. వెయిటింగ్‌లో వున్న నాన్ కేడర్ ఎస్పి మురళీధర్‌ను వరంగల్ క్రైం విభాగం డిసిపిగా నియమించారు.

ఆధార్‌కార్డుతో ఓటరు ఐడి అనుసంధానానికి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి

చీఫ్ ఎలక్టోరల్ అధికారికి పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ లేఖ

హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: ఓటరు ఐడి కార్డును ఆధార్‌తో అనుసం ధాననికి సంబం ధించిన ప్రక్రియపై అన్ని పార్టీల ప్రజాప్రతినిధులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ పేర్కొన్నారు. ఈమేరకు చీఫ్ ఎలక్ట్రోల్ అధికారి వికాస్‌రాజ్‌కు లేఖ రాసారు. ఫోటోలకు సంబంధించిన సిమిలర్ ఎంట్రీల విషయంలో చర్యలు తీసుకో వాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పరిస్థితులను సమీక్షించారు. రాష్ట్రంలోని నియోజకవర్గ అంతా పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు గుర్తింపు కార్డుతో ఆధార్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాని ఈసి ఆదేశించడంతో పాటు జిల్లా ఎన్నికల అధికారులు సంబందిత ఓటరు అనుమతి తీసుకోకుండా, ఫారం-6బి విషయంలో చర్యలు తీసుకో వాలన్నారు. దీని కోసం అన్ని రాజకీయ పార్టీల నేతలతో సమీక్షా సమావే శాన్ని నిర్వహించాలన్నారు.

మంచిర్యాల కమిషనర్ భార్య ఆత్మహత్య

ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ భార్య జ్యోతి (32) మంగళవారం తన నివాసంలో ఉరి వేసు కోని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంచి ర్యాలలో కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న నల్లమల్ల బాలకృష్ణ కుటుంబసభ్యులతో కలిసి జిల్లా కేంద్రంలోని ఆదిత్య ఎన్‌క్లేవ్‌లో నివాసం ఉంటున్నారు. భర్త ప్రవర్తనపై జ్యోతి అనుమానం పెంచుకుందని, దాంతో తరుచూ భార్యాభర్తలు గొడవ పడుతుంటారని, ఈ కుటుంబ కల హాలతో విసుగుచెందిన జ్యోతి తాను నివాసం ఉంటున్న అపార్ట్‌మెంట్‌లోనే ఓ గదిలో ఆమె చున్నీతో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఆత్మహత్యకు ముందు భర్తకు మెసేజ్ చేసినట్లుగా సమాచారం. దీంతో విధి నిర్వహణలో ఉన్న బాలకృష్ణ హుటాహుటిన ఇంటికివచ్చి చూడగా, తలు పునకు లోపలినుంచి బెడంవేసి ఉండడంతో, భార్యను ఎంత పిలిచినా బయ టికి రాకపోవడంతో తలుపు బద్దలుకొట్టి లోనికి వెళ్లాడు. అప్పటికే భార్య ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలుకు కూతురు భవిష్య (5), కొడుకు రిత్విక్‌చౌదరి (8) ఉన్నారు. ఆ చిన్నారులకు అమ్మ ప్రేమను దూరం చేస్తూ అఘాయిత్యానికి ఎందుకు పాల్పడిందో తెలియదు. సంఘటన స్థలాన్ని స్థానిక డిసిపి, ఎసిపిలు పరిశీలించారు. మృతురాలు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నెల్కి సుగుణకర్ తెలిపారు.

దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ఆత్మహత్యాయత్నం

ఖమ్మం రూరల్, ప్రభాతవార్త: ఖమ్మం దేవాదయ, ధర్మాదాయ శాఖలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న సమత ఆత్మహత్యాయత్నంతో జిల్లాలో కలకలం రేపింది. ఖమ్మం రూరల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్యే కందాల అనుచరుడు బెల్లం వేణుగోపాల్ రూరల్ మండలం రెడ్డిపల్లిలోని మారెమ్మ దేవస్థానం పాలకవర్గం విషయమై తనకు ఫోన్ చేసి ఇష్టారీతిన మాట్లాడారంటూ మనస్థాపానికి గురైన సమత తన కార్యాలయంలోనే నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నారు. అంతేకాకుండా తన విధి నిర్వహణలో బెల్లం వేణు ఎంతో వేధిస్తున్నారని, మారెమ్మ గుడి ట్రస్ట్ బోర్డు నోటిఫికేషన్ గురించి తనకు ఎందుకు చెప్పలేదని హుంకరించారని ఆమె ఆవేదన వెలిబుచ్చారు. రెండు నెలల క్రితమే నోటిఫికేషన్ ఇచ్చామని, ఈ ప్రకటనను నోటీస్ బోర్డులో మండల కార్యాలయంలో, పత్రికలలో కూడా ప్రచురించామని తెలిపినా కూడా సీక్రెట్‌గా అలా ఎలా చేస్తారని ప్రశ్నించటమే కాకుండా బెదిరించినట్లు తెలియజేశారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సమత ఆత్మహత్యాయత్నంతో ఆ శాఖ ఉద్యోగులు ఖమ్మం ప్రభుత్వ ఆస్పుత్రి ప్రధాన ద్వారం వద్ద ఆందోళన నిర్వహించారు. నిబంధనల ప్రకారం తమ ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తున్న ఉద్యోగులపై అధికార పార్టీ పెద్దలు దౌర్జన్యాలను ఖండించారు. సమత ఆత్మహత్యాయత్నంకు కారకులైన బీఆర్ఎస్ రూరల్ మండల అధ్యక్షులు బెల్లం వేణుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఘటనపై జడ్జి సమక్షంలో వాంగ్మూలం నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

కెసిఆర్‌కు జనం కన్నా ఓట్లే ముఖ్యం!

జఫర్‌గడ్‌లో కొనసాగిన వైఎస్ షర్మిల పాదయాత్ర

జఫర్‌గడ్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త : జనగామ జిల్లా జఫర్‌గడ్ మండలం లోని కూనూరు, రఘునాథ పల్లి గ్రామాల్లో వైఎస్ఆర్‌టిపి జిల్లా అధ్యక్షురాలు చేవట్టిన వైఎస్.షర్మిల పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో షర్మిల కూలీలు, ప్రజలతో ముచ్చటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాజన్న రాజ్యం రావాలంటే ప్రజలందరు దీవించాలని కోరారు. ప్రజాసమస్యలను ప్రభుత్వం గాలికి వదిలేసిందని అన్నారు. వైఎస్ఆర్ పథకాలు ఇంకా ప్రజల గుండెల్లో నిలిచే ఉన్నాయని, ఆరోగ్యశ్రీ, ఫీజురియంబర్స్‌మెంట్, రుణమాఫీ, 108, పావులావడ్డీకే రుణాలు లాంటి పథకాలను ప్రజలు మరిచిపోలేదన్నారు. ఐదేళ్లలో వైఎస్ఆర్ 46లక్షల పేద కుటుంబాలకు పక్కాఇళ్లు ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రి అంటే వైఎస్ఆర్ పరిపాలన అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వస్తే ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేస్తామని అన్నారు.

గిరిజనులను మళ్లీ మోసగించిన సిఎం కెసిఆర్

● మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్

హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ గిరిజనులను మరోసారి మోసం చేశాడని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ మండిపడ్డారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మునుగోడు ఎన్నికల్లో గిరిజన బందు ప్రకటించిన, బడ్జెట్‌లో ప్రస్తావన తీసుకురాకపోవడం అన్యాయం అన్నారు. కనీసం 10శాతం నిధులను కేటాయించాలన్నారు. సేవాలాల్ జయంతి సెలవు దినంగా ప్రకటించమంటే ఎవరు నోరు మొదపలేదన్నారు. గిరిజనులు సమస్యల మీద పోరాటడానికి మీకు ఓట్లు వేసి గెలిపిస్తే ఇప్పుడు కెసిఆర్ భజన చేస్తున్నాన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సేవాలాల్ జయంతికి ఖచ్చితంగా సెలవు ఇస్తామన్నారు. చిత్తవుద్ది ఉంటే బుధవారం జిరో హవర్‌లో ముఖ్యమంత్రిని నిలదీయాలన్నారు. అసెంబీలలో ఉన్న గిరిజన శాసనసభ్యులు 12 మంది ఉన్నప్పటికీ నోరు మొదపడం లేదన్నారు. గురువారం అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి సిఎం, పిఎం చేసే అన్యాయాలను ప్రతి తండాకు తీసుకుపోతామన్నారు. గిరిజన హక్కుల కోసం పోరాడానికి పంపితే, కెసిఆర్ దగ్గర బానిస బతుకులు బతుకుతున్నారన్నారు. జగో బంజారా...మారో నంగారా పేరుతో ప్రతి తండాకు వెళ్లి ఉద్యమిస్తామన్నారు.

సిఎం కెసిఆర్ స్వార్థం కోసం గోదావరి నీళ్లను బలి చేస్తున్నారు

మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: బిఆర్ఎస్ పార్ట పెట్టి తెలంగాణ అస్థి త్వం లేకుండా చేసిన సిఎం కెసిఆర్ ఇప్పుడు రాజకీయ స్వార్థం కోసం గోదావరి నీళ్లను బలి చేస్తున్నారంటూ మండి పడ్డారు. మంగళవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీరు మహా రాష్ట్రకు తోడుకొమ్మని కెసిఆర్ చెప్పడం తెలంగాణాకు తీరని ద్రహం చేయడమే అవుతుందన్నారు.

జీవనది లాంటి శ్రీరాంసాగర్ మహారాష్రన చేతికి ఇస్తే ప్రాజెక్టు పరివాహక ప్రాంతం శ్మశానం అవుతుందన్నారు. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్ నల్గొండ ప్రాంతాలుగా ఎడారిగా మారిపోతాయన్నారు. తెలంగాణ ఉద్యమమే సాగునీటి కోసం వచ్చిందన్నారు. ఇప్పుడు తెలంగాణ హక్కుగా ఉన్న ప్రాజెక్టును మహారాష్ట్రకు అప్పగిస్తామంటే కెసిఆర్‌ని ప్రజలు చీ కొడతారన్నారు. గోదావరిపై మహారాష్ట్ర కడుతున్న బాబ్లీ, ఇతర ప్రాజెక్టుల గురించి ఎన్నో ఉద్యమాలు చేసిన మన ఇప్పుడు నీళ్లను వాళ్లు తోడుకుంటే ఊరుకుందామా అన్నారు. బాబ్లీ మీద పోరాటం చేసిన వాళ్లు ఇప్పుడుమంత్రులుగా ఉన్నారని, వాళ్లు ఏమంటారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోకపోతే రైతు ఉద్య మం చేయకతప్పదన్నారు.

ఆదివాసులపై అన్ని రకాల నిర్బంధాలను ఆపేయాలి

పౌరహక్కుల సంఘం రాష్ట్ర కమిటీ రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్

సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ హరగోపాల్

హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: దండకారణ్య ఆదివాసులపై వైమానిక దాడులు భారత రాజకీయాలపై తీవ్రంగా ప్రభావితం చేసే అవకాశం ఉందని మేధావులు, ప్రజాసంఘాల నేతలు వ్యాఖ్యానించారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో పౌరహక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు ప్రొఫెసర్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఛత్తీజ్‌ఘడ్ ఆదివాసీలపై వైమానిక దాడులను వ్యతిరేకిద్దాం-హక్కుల సంఘాల నిజనిర్ధారణ బృందంపై రాజ్య నిర్బంధాన్ని ఖండిద్దాం పేరుతో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రొఫెసర్ హరగోపాల్, ప్రముఖ సాహితీవేత్త కె.శివారెడ్డి, ప్రొఫెసర్ పిఎల్.విశ్వేశ్వరరావు, ప్రొఫెసర్ కల్పనా కన్నబిరన్, ఎకె.ప్రభాకర్, సజయ, హెచ్ఆర్ఎఫ్ ప్రతినిధి జీవన్‌కుమార్, అంబటి నాగయ్య,పౌరహక్కుల సంఘం రాష్ట్ర నాయకుడు ప్రొఫెసర్ లక్ష్మణ్, సిఎల్‌సి ఉపాధ్యక్షుడు డాక్టర్ గుంటి రవి, కె.రవి, ప్రధాన కార్యదర్శి ఎన్.నారాయణరావు, తిరుమలయ్య, అరుణోదయ విమలక్క, సత్యం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసులపై వైమానిక దాడులలతో సహా అన్ని రకాల నిర్బంధాలను ఆపేయాలని డిమాండ్‌చేశారు. ఈ ధోరణి ఇంకా తీవ్రరూపం దాల్చే అవకాశం ఉందనని, గతంలో ఇలాంటి ప్రభుత్వ చర్యలను పౌరసమాజం తీవ్రంగా నిరసించిందని, పాలకులపై వత్తిడి తెచ్చిందని, పాలకులపై ఒత్తిడి తెచ్చిందని అన్నారు. ఆ పని గతకంటే మరింత ఉమ్మడిగా చేపట్టాల్సిన అవసరం ఉందని, ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఆ దిశగా కృషి చేయడంలో వీరంతా ముందుకు వస్తే తప్ప సమస్య పరిష్కారం కాదని అన్నారు. వైమాణిక దాడులను ఆపాలని, మిలటరీ క్యాంపులను ఎత్తివేయాలని, పేసా చట్టాన్ని అమలు చేయాలని, గ్రామ సభ అనుమతితోనే పరిపాలన చేయాలని సంఘం ప్రభుత్వాలను డిమాండ్ చేసింది.

బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు రూ.50 కోట్లు

రాష్ట్ర బ్రాహ్మణ పరిషత్ పరిపాలన అధికారి రఘురామశర్మ

హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: బ్రాహ్మణ సంక్షమ పరిషత్తు పథకాల అమలు కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.232 కోట్లు కేటాయించిందని బ్రాహ్మణ పరిషత్ పరిపాలన అధికారి రఘురామశర్మ అన్నారు. తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ వివిధ సంక్షేమ పథకాల కింద 7091 మంది లబ్దిదా రులను గుర్తించి వారికి రూ.211 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.50కోట్లు కేయించడ, బ్రాహ్మణ సమాజానికి ముదావహం కలిగించే అంశమన్నారు. ఇది బ్రాహ్మణ సంక్షేమ పట్ల సిఎం కెసిఆర్‌కు ఉన్న నిబద్ధతకు తార్కా ణమంటూ, పరిషత్ చైర్మన్ రమణాచారి కృతజ్ఞతలు తెలిపారు.

ట్రేడ్ లైసెన్సుల నుంచి ప్రైవేట్ జూ. కళాశాలలను మినహాయించాలి

యాజమాన్యం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గౌరిసతీష్

హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో విద్యాసేవ చేస్తున్న ప్రైవేట్ జూనియర్ కళాశాలలకు ట్రేడ్ లైసెన్సుల నుంచి మినహాయించాలని తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గౌరి సతీష్ డిమాండ్ చేశారు. ప్రైవేట్ జూనియర్ కళాశాలల అనుబంధ గుర్తింపును 1,3,5 సంవత్సరాల ప్రాతిపదికన దరఖాస్తు చేసుకునే అవకాశం ఇవ్వడంతో పాటు ఆయా కళాశాలలకు జీఎస్టీ నుంచి పూర్తిగా మినహాయింపు కల్పించాలని, ఆయా సమస్యల సాధన కోసం పెద్దఎత్తున ఉద్యమాన్ని ఉదృతం చేయాలని సమావేశం నిర్ణయించింది. జీఓ 102 ప్రకారం 2014 నుంచి జూనియర్ కళాశాలలకు 10శాతం ఫీజు పెంపు సమస్యను పరిష్కరించాలని, గత 8 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం 10శాతం చొప్పున కళాశాలల ట్యూషన్ ఫీజు పెంచేలా ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని సమావేశం కోరింది. ఆయా సమస్యల సాధించేవరకు రాష్ట్ర కమిటీకి రాష్ట్రంలో జూనియర్ కళాశాలలు శిరసావహిస్తూ అండగా ఉంటామని నిర్ణయించింది.

జెసిసి మెయిన్స్‌లో మెరిసిన తెలంగాణ విద్యార్థులు

ముగ్గురికి 100 ఎన్‌టిఎ స్కోర్
ఏప్రిల్‌లో రెండో విడత పరీక్షలు

మెయిన్ మొదటి విడతలో 20 మందికి 100 ఎన్‌టిఎ స్కోర్

హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: దేశంలోని ఎన్ఐటీ, ఐఐఐటీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జేఈఈ) మెయిన్-2023 తొలి విడత ఫలితాల్లో తెలంగాణ విద్యార్థులు తమ సత్తా చాటారు. మొదటి విడత ఫలితాల్లో 20 మంది విద్యార్థులు 100 ఎన్‌టీయే స్కోర్ సాధించగా.. వారిలో ముగ్గురు విద్యార్థులు తెలంగాణకు చెందిన వారు ఉన్నారు. మరో ఇద్దరు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు ఉన్నారు. మొత్తంగా 5 మంది తెలుగు విద్యార్థులు 100 ఎన్‌టీఏ స్కోర్ సాధించారు. జేఈఈ మెయిన్ మొదటి విడత ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) మంగళవారం ప్రకటించింది. జేఈఈ మెయిన్ మొదటి విడత పరీక్షలు ఈ ఏడాది జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు జరిగిన విషయం తెలిసిందే.

రెండో విడత పరీక్షలను ఏప్రిల్ 6 నుంచి 12 వరకు జరగనున్నాయి. జనవరిలో జరిగిన మొదటి విడత పరీక్షకు 8,23,967 మంది హాజరయ్యారు. వారిలో బాలికలు 2,43,928 మంది ఉండగా.. బాలురు 5,80,037 మంది.. థర్డ్ జండర్ వారు ఇద్దరు ఉన్నారు. పరీక్షను మొత్తం 13 భాషల్లో నిర్వహించిన సంగతి తెలిసిందే. రెండో విడత పరీక్షను ఏప్రిల్‌లో నిర్వహించిన అనంతరం విద్యార్థులకు ర్యాంకులను ప్రకటించనున్నారు. 100 ఎన్‌టీఏ స్కోర్ సాధించిన వారిలో తెలంగాణకు చెందిన వావిలాల చిద్విలాస్‌రెడ్డి, బిక్కిన అభినవ్ చౌదరి, గుత్తికొండ అభిరామ్ ఉండగా.. ఏపీకి చెందిన దుగ్గినేని వెంకట యుగేష్, అభినీత్ మాజేటీ ఉన్నారు.

90 ఎన్‌టీఏ స్కోర్ సాధించారు: మంత్రి సత్యవతి రాథోడ్

మంగళవారం ప్రకటించిన జేఈఈ మెయిన్-2023 మొదటి విడత ఫలితాల్లో గిరిజన విద్యార్థులు సత్తా చాటారని గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. పరీక్షకు 773 మంది హాజరు కాగా వారిలో 467 మంది విజయం సాధించారని తెలిపారు.

జేఈఈ మెయిన్-2023 మొదటి విడత ఫలితాల్లో మహాత్మా జ్యోతి బాపూలే బీసీ గురుకుల విద్యార్థుల్లో ఒకరు 94 ఎన్‌టీఏ స్కోర్ సాధించగా.. ముగ్గురు 92 ఎన్‌టీఏ స్కోర్ సాధించారు. వీరు కాకుండా 81 నుంచి 89 వరకు ఎన్‌టీఏ స్కోర్ సాధించిన వారు 10 మంది విద్యార్థులు ఉన్నారు.

ఉద్దెమర్రి వైన్స్ వద్ద కాల్పుల ఘటన కేసు..

ఇద్దరు నిందితుల అరెస్ట్.. పరారీలో మరొకరు

శామీర్‌పేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: ఉద్దెమర్రి వైన్స్ వద్ద జరిగిన చోరీతో పాటు కాల్పులు జరిపిన కేసులో రాజస్థాన్‌కు చెందిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు మేడ్చల్ జోన్ డిసిపి సందీప్ తెలిపారు. మరొకరు పరారీలో ఉన్నట్లు ఆయన తెలిపారు. మరొకరు రాజస్థాన్‌లో ఓ కేసులో అరెస్ట్‌లో ఉన్నారు. మంగళవారం ఈ కేసుకు సంబంధించి మేడ్చల్ జిల్లా శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేడ్చల్ డిసిపి సందీప్ వివరాలను వెల్లడించారు. అయితే గత జనవరి 23వ తేదీన రాత్రి శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఉద్దెమర్రిలో వైన్స్ వద్ద ముగ్గురు దుండగులు బైక్‌పై వచ్చి వైన్స్‌లో పనిచేస్తున్న ఇద్దరిపై కర్రలతో దాడి చేసి 2లక్షల8,500రూపాయలు చోరీ చేయటం, ఆ దుండగులపై వైన్స్‌లో పనిచేస్తున్న బాలకృష్ణ, జైపాల్‌రెడ్డిలు వారిపై ఎదురు తిరిగి దాడి చేయటంతో దుండగులలో ఒకరు తుపాకితో రెండు రౌండ్లు కాల్పులు జరపటం, తృటిలో ప్రమాదం తప్పటం, కాల్పులు జరిపి వారు పరారీ కావటం తెలిసిందే. ఈ దాడిలో వైన్స్‌లో పనిచేస్తున్న జైపాల్‌రెడ్డికి తీవ్రగాయాలు కావటం, బాలకృష్ణకు స్వల్పగాయాలు అయిన సంగతి విధితమే. ఈ కేసును బాలానగర్ సిసిఎస్, ఎస్ఓటి పోలీసులు, ఎసిపి పేట్‌బషీరాబాద్, శామీర్‌పేట పోలీసులు విచారణ చేపట్టి రంగంలోకి దిగి నిందితులలో ఇద్దరిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేయటం జరిగింది. డిసిపి సందీప్ వివరాల ప్రకారం ఉద్దెమర్రి వైన్స్ వద్ద జరిగిన చోరీ, కాల్పుల కేసులో నిందితులను పట్టుకోవటానికి ఎనిమిది సిసిఎస్,ఎస్ఓటి,పోలీసులు టీమ్‌లను రంగంలోకి దింపటం జరిగిందన్నారు.

దాడి చేసి కాల్పులు జరిపిన వారిలో రాజస్థాన్ రాష్ట్రంలోని భరత్‌పూర్ జిల్లాకు చెందిన సామాన్ అలియాస్ మమ్మద్ సామాన్ ఖాన్ (22), తారీఫ్ అలియాస్ మమ్మద్ తారీఫ్ (30)లతో పాటు ఆరీఫ్‌ఖాన్, మమ్మద్ నసీర్‌అలియాస్ నసీర్ (22) ఉన్నారని విచారణలో తేలింది. అయితే దొంగలమైసమ్మ చౌరస్తా వద్ద వీరిలో ఇద్దరిని పట్టుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. మరో నిందితుడు ఆరీఫ్‌ఖాన్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. మరొకరు మమ్మద్ నసీర్‌ఖాన్ (22)కూడ కీలక వ్యక్తిగ ఉండటం, రాజస్థాన్‌లోని ఓ పిఎస్‌లో అరెస్ట్ ఉన్నారు. అయితే దీనిలో నలుగురిపై కేసు నమోదు అయింది. నసీర్, ఆరీఫ్‌ఖాన్, సామాన్, తారీఫ్‌లు ఉన్నట్లు వీరు అంత రాజస్థాన్‌కు చెందిన వారేనని అన్నారు. నసీర్‌ఖాన్ రాజస్థాన్‌లో అరెస్ట్‌లో ఉండగ, ఆరీఫ్‌ఖాన్ పరారీలో ఉండటం, ఇక సామాన్, తారీఫ్‌లను మాత్రం శామీర్‌పేట పోలీసులు అరెస్ట్ చేయటం జరిగిందన్నారు. వీరి నుంచి 30వేల150రూపాయల నగదు, తపంచ(గన్), బైక్,సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. వైన్స్ వద్ద జరిపిన దానిలో నిందితుడు నసీర్ ఫైర్ చేయటం జరిగిందన్నారు. తృటిలో ప్రమాదం తప్పిందన్నారు. అయితే నిందితులు జెసిబి ఆపరేటర్లుగా పనిచేస్తున్నారని తేలింది. రాజస్థాన్ వారు అయినా నిందితుడు సామాన్ సిద్దిపేట్ జిల్లా కర్కపట్లలో, నిందితుడు తారీఫ్ మేడ్చల్ జిల్లా అల్వాల్‌లో జెసిబి ఆపరేటర్లుగ పనిచేస్తున్నారు. మమ్మద్ నసీర్ కూడ రాజస్థాన్‌లో జెసి

రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 2

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 7: రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు బాగా తగ్గాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 2 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,532 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 3916 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,84,28,185మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,394మంది కోలుకోగా (99.51 శాతం) మంగళవారం ఆరుగురు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 27కు చేరింది. మంగళవారం జిహెచ్ఎంసి పరిధిలో 1 పాజిటీవ్ కేసు నమోదు అయింది.

జెఇఇ మెయిన్-2023 సెషన్-1

ఫలితాల్లో శ్రీచైతన్య సంచలన రికార్డ్

ఆ సంస్థ విద్యార్థులకు నాలుగు 100 పర్సంటైల్స్

హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: మంగళవారం ప్రకటించిన జేఈఈ మెయిన్-2023 సెషన్-1 ఫలితాల్లో శ్రీచైతన్య రికార్డ్ సృష్టించింది. తెలుగు రాష్ట్రాల్లో నాలుగు 100 పర్సంటైల్స్ సాధించిన ఒకే ఒక విద్యాసంస్థగా తన ఆధిపత్యాన్ని కొసాగించింది. వావిలాల చిద్విలాస్ రెడ్డి, దుగ్గినేని వెంకట యుగేష్, గుత్తికొండ అభిరామ్, బిక్కిన అభినవ్ చౌదరి 100 పర్సంటైల్ సాధించి శ్రీచైతన్య సత్తా చాటారు. ఈ సంవత్సరం పేపర్లు కష్టంగా ఉన్నప్పటికీ శ్రీచైతన్య విద్యార్థులు సునాయాసంగా 100 పర్సంటైల్స్ సాధించారని.. సబ్జెక్టు పరంగా 100 పర్సంటైల్స్ సంఖ్య 70కిపైగా ఉండటం చాలా గర్వకారణంగా ఉందని శ్రీచైతన్య విద్యా సంస్థల అకడమిక్ డైరక్టర్ సుష్మ తెలిపారు. ఇంతటి అద్భుత ఫలితాలు శ్రీచైతన్యయే సాధించడానికి తమ ప్రోగ్రామ్‌లు, ఫ్యాకల్టీ, మైక్రోషెడ్యూల్స్, టెస్టింగ్ విధానమే కారణమన్నారు. ఈ ఫలితాల ద్వారా జేఈఈ మెయిన్-2023 ఫైనల్ ఫలితాల్లో ఓపెన్ కేటగిరీలో ఆలిండయా 10లోపు 4 ర్యాంకుల సాధనవైపు శ్రీచైతన్య దూసుకెళ్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. విజేతైన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని శ్రీచైతన్య అధినేత డాక్టర్ బీఎస్ రావు అభినందించారు.

10న చెన్నైకి ఎమ్మెల్సీ కవిత

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 7: ఈ నెల 10న బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చెన్నైలో పర్యటించనున్నారు. ఓ ప్రఖ్యాత సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమంలో ' 2024 ఎన్నికలు- ఎవరు విజయం సాధిస్తారు?' అనే అంశంపై జరిగే చర్చా వేదికలో ఆమె పాల్గొంటారు. బిఆర్ఎసన జాతీయ అజెండా,దేశ అభివృద్ధిపై సిఎం కెసిఆర్ ఆలోచనలను... ఈ వేదిక ద్వారా కవిత చాటి చెప్పనున్నారు. దేశానికే ఆదర్శంగా నిలిచిన రైతుబంధు,దళితబంధు,రైతు బీమా వంటి పథకాల ప్రాముఖ్యత గురించి ప్రసంగించనున్నారు. సోమవారంనాడు ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ వల్ల సామాజికంగా జరిగే లాభాలు,గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై చూపించే సానుకూల ప్రభావం గురించి ఆమె వివరించనున్నారు. అంతేకాకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా,కార్మిక,రైతాంగ వ్యతిరేక విధానాలను ఎండగట్టనున్నారు. ఈ చర్చా వేదికలో ఎమ్మెల్సీ కవితతో పాటు డిఎంకె ఎంపీ తిరుచి శివ,తమిళనాడు బిజెపి అధ్యక్షుడు అన్నామలై,బిజెపి మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు ఎమ్మెల్యే వాసంతి శ్రీనివాసన్,కాంగ్రెస్ జాతీయ అధికార ప్రతినిధి గౌరవ్ వల్లభ్ మాట్లాడనున్నారు.

జెఇఇ మెయిన్-2023(సెషన్-1)లో

చరిత్ర సృష్టించిన నారాయణ!

100 పర్సంటైల్ సాధించిన విద్యార్థి విశ్వజిత్

285 ఆపైన సాధించిన ఆ విద్యాసంస్థ విద్యార్థులు ఐదుగురు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 7: జెఈఈ-మెయిన్

2023 జనవరిలో నిర్వహించిన తొలి విడత ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వెల్లడించింది. 300 మార్కులకు గాను 285 మార్కులతో నారాయణ విద్యార్థి ఎన్.కె.విశ్వజిత్(అప్లికేషన్ నంబర్: 230310366546) 100 పర్సంటైల్‌తో నారాయణ విజయప్రస్థానాన్ని కొనసాగించగా, యు.హేమంత్‌రెడ్డి(అప్లికేషన్ నంబర్: 230310125263), బి.రుత్విక్ (అప్లికేషన్ నంబర్:230310276153), జాయిల్ టెన్నిస్(అప్లికేషన్ నంబర్:230310413898),సాయిదుర్గారెడ్డి(అప్లికేషన్ నంబర్: 230 31027 3976) 285 పైన మార్కులు సాధించి రికార్డ్ సృష్టించారు. 17 మంది నారాయణ విద్యార్థులు 99.99 పర్సంటైల్ సాధించటం ఎంతో గర్వకారణమని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు డాక్టర్ పి.సింధూర నారాయణ, పి.శరణి నారాయణ తెలియజేశారు. ఆలిండియా బాలికల విభాగంలో రామిరెడ్డి మేఘన(అప్లికేషన్ నంబర్: 230310174 215),పి.తేజశ్రీ(అప్లికేషన్ నంబర్:230310130947) ఇద్దరూ విద్యార్థినులు టాప్ 10లో స్థానం దక్కించుకున్నారు. ఈ సంవత్సరం ఎగ్జామ్ పేపర్ చాలా కష్టతరమైనప్పటికీ సబ్జెక్టుల వారీగా 72 మంది 100 పర్సంటైల్ సాధించినట్లు తెలిపారు.

వీరిలో ఎక్కువ మంది నారాయణ స్కూల్స్ విద్యార్థులు కావటం గమనార్హం. ఇలా ఎందరో విద్యార్థులు నారాయణలో చదివి తమ కలలను సాకారం చేసుకుంటున్నారని చెప్పారు.

యావత్ భారతదేశం నుంచి మరి ఏ ఇతర విద్యాసంస్థ ఈ అరుదైన ఘనతను సాధించలేరని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు తెలియజేశారు. ఆన్‌లైన్ ఎగ్జామ్స్ కోసం ప్రత్యేకంగా రూపుదిద్దిన ఎన్-లెర్న్ యాప్ ద్వారానే ఈ విజయం సాధ్యపడిందని వివరించారు.

కరీంనగర్, వరంగల్‌లో సెంట్రల్ వర్సిటీ

శాటిలైట్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయాలి

కేంద్ర విద్యామంత్రికి బోయినపల్లి వినోద్‌కుమార్ లేఖ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 7: రాష్ట్రంలోని విద్యార్థులకు ఉచిత విద్యా అవకాశాలు కల్పించేందుకు కరీంనగర్, వరంగల్‌లలో యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్(సెంట్రల్ యూనివర్సిటీ) శాటి లైట్ క్యాంపస్‌ను ఏర్పాటు చేసి ఐదు సంవత్సరాల(డిగ్రీ,పీజీ కలిపి) ఇంటిగ్రేటెడ్ కోర్సులు ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కోరారు. ఈ మేరకు ఆయన కేంద్ర విద్యాశాఖ మంత్రికి లేఖ రాశారు. రాష్ట్రంలో రెగ్యులర్ విద్యతో పాటు మహాత్మా జ్యోతిబా ఫూలే,అంబేద్కర్‌ల పేరిట ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన 1000 గురుకుల పాఠశాలలో విద్యార్థులు చదువుకుంటున్నారని వినోద్‌కుమార్ తెలిపారు.

త్వరలోనే రోడ్లపైకి డబుల్ డెక్కర్ బస్సులు

● బస్సులను ప్రారంభించిన మంత్రి కెటిఆర్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 7: కొన్ని సంవత్సరాల కిందట మాయమైన డబుల్ డెక్కర్ బస్సులు మళ్లీ హైదరాబాద్ నగరంలో సందడి చేయనున్నాయి. ఈ మేరకు నగరానికి డబుల్ డెక్కర్ బస్సులు చేరుకున్నాయి. మూడు ఎలక్ట్రిక్ డబుల్ బస్సులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మంగళవారంనాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఐఎం శాసనసభా పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసి, ఎంపీ రంజిత్‌రెడ్డి,మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈనెల11న ఫార్ములా ఈ-ప్రిక్స్‌లో భాగంగా ఈ బస్సులు ప్రధానంగా ట్యాంక్‌బండ్,నెక్లెస్ రోడ్, ప్యారడైజ్,నిజాం కాలేజీ స్ట్రెచ్‌లను కవర్ చేసే రేస్ ట్రాక్ చుట్టూ తిరుగుతాయి. 11వ తేదీ తర్వాత నగరానికి పర్యాటకాన్ని పెంపొందించడానికి బస్సులను హెరిటేజ్ సర్క్యూట్‌లో ఉపయోగించాలని ప్రభుత్వం యోచిస్తోంది. గతంలో హైదరాబాద్‌లో డబుల్ డెక్కర్ బస్సులకు చారిత్రక ప్రాధాన్యత ఉంది. సాంప్రదాయ డబుల్ డెక్కర్ బస్సులను నాటి నిజాం ప్రభుత్వం ప్రారంభించింది. 2003 వరకు నగరంలో తిరిగాయి. ట్విట్టర్‌లో పౌరుడి అభ్యర్థన మేరకు ఆ బస్సుల్లో ప్రయాణించిన మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న కెటిఆర్.... డబుల్ డెక్కర్ బస్సులను తిరిగి తీసుకురావడానికి గల అవకాశాలను అన్వేషించాలని అధికారులను గతంలో ఆదేశించారు. ఆయనక సూచనల మేరకు హైదరాబాద్ హెచ్ఎండిఏ 6 ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సుల కోసం ఆర్డర్ ఇచ్చింది. అందులో 3 బస్సులను డెలివరీ చేసి మంగళవారం ప్రారంభించారు. మిగిలిన మూడు బస్సులను కూడా త్వరలో వచ్చే అవకాశం ఉంది. హెచ్ఎండిఏ ఈ బస్సులను 20 వరకు విస్తరించాలని యోచిస్తోంది. ఒక్కో బస్సు ధర రూ.2.16 కోట్లు, బస్సుల్లో డ్రైవర్‌తో పాటు 65 మంది ప్రయాణికులు కూర్చునే సామర్థ్యం ఉంది.

జిఆర్ఇ, టోఫెల్ ఆన్‌లైన్ పరీక్షలో కాపీయింగ్

సిసిఎస్‌కు చిక్కిన నలుగురు ఉన్నత విద్యావంతులు

హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: అమెరికా సహా పలు విదేశాల్లో ఉన్నత చదువుల కోసం వెళ్లే విద్యార్థులు కచ్చితంగా పాస్ అవాల్సిన జిఆర్ఈ, టోఫెల్ ఆన్‌లైన్ పరీక్షలో కాపీయింగ్‌కు పాల్పడుతూ ప్రతిభలేని విద్యార్థుల నుంచి డబ్బులు తీసుకుంటూ ప్రతిభావంతులకు అన్యాయం చేస్తున్న నలుగురు సైబర్ నేరగాళ్లను సిసిఎస్ పో లీసులు అరెస్టు చేశారు. పట్టుబడ్డ నలుగురు నిందితులు ఉన్నత విద్యావంతులు కావడం గమనార్హం. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి కొన్ని మొబైల్ ఫోన్లతో పాటు ఇ ంకొన్ని వస్తువులను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్ మంగళవారం మీడియాకు వెల్లడించారు. నగరానికి చెం దిన ఏడుగురు ఉన్నత విద్యావంతులు కొన్ని నెలల క్రితం ఒక ముఠాగా ఏర్పడి అమెరికా సహా పలు విదేశాల్లో ఉన్నత చదువుల కోసం వెళ్లే విద్యార్థులు కచ్చితంగా పా స్ అవాల్సిన జిఆర్ఈ, టోఫెల్ ఆన్‌లైన్ పరీక్షలో మంచి మార్కులు వచ్చేలా సహాయ పడతామని, కచ్చితంగా ఎంపికయ్యేలా చూస్తామని సోషల్ మీ డియాలో ప్రచారం చేశారు. సోషల్ మీడియాలో వచ్చిన ఈ ప్రకటనను నమ్మిన కొందరు యువకులు వీరిని సంప్రదించారు. అనంతరం ఈ ఏడుగురు ఉన్నత విద్యావంతులు పథకం ప్రకా రం ఒక్కో అభ్యర్థి నుంచి 20 వేల రూపాయలు వసూలు చేసేవారు. దీని తరువాత తమకు డబ్బులు ఇచ్చిన వారిని జిఆర్ఈ, టోఫెల్ ఆన్‌లైన్ పరీక్ష కోసం దరఖాస్తు చేయించే వారు. దీని తరువాత దరఖాస్తు చేసిన అభ్యర్థులను నగర శివార్లలోని హస్తినాపురంలో గల తమ స్నేహితుడి ఇంట్లో పరీక్ష రాయించే వారు.

ఈ సందర్భంగా ఆన్‌లైన్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నా పత్రం బయటకు రాగానే దీనిని అక్కడే వుండే సంతోష్, కిశోర్ అనే నిందితులు వాట్సాప్ ద్వారా ఈ ముఠాలో ఎక్కువ ప్రతిభ కలిగిన శ్రవణ్‌కు పంపుతారు. ఈ ప్రశ్నా పత్రంలోని ప్రశ్నలకు మండల శర్వణ్ కుమార్ తన వద్ద వుండే గైడ్ లేదా ఇతర పుస్తకాల నుంచి సమాధానాలు సేకరించి వా టిని వెంటనే పరీక్ష రాస్తున్న అభ్యర్థులకు పంపేవాడు. దీంతో జిఆర్ఈ, టోఫెల్ ఆన్‌లైన్ పరీక్ష రాసే అభ్యర్థులు ప్రతిభతో సంబంధం లేకుండా మంచి మార్కులు సా ధించడంతో పాటు విదేశాల్లో గల పేరెన్నిక కలిగిన యూనివర్శిటీలలో సీట్లు సంపాదించేవారు. ఈ క్రమంలో అనేక మంది ప్రతిభలేని వారు విదేశాల్లో ఉన్నతస్థానాల్లో వున్న వర్శిటీలలో సీట్లు పొందారు. దీంతో ప్రతిభ కలిగిన అనేక మందికి సీట్లు రాకుండా పోయాయి. ఈ ముఠాకు ఆదిత్య అనే వ్యక్తి నాయకుడు కాగా ఇతనికి డిపూ టీగా వున్న గుణశేఖర్ కూడా సొంతంగా కార్యకలాపాలు నిర్వహించేవాడు. కాగా గుణశేఖర్ ఇదే తరహాలో ఆన్‌లైన్ పరీక్ష పాస్ అయి అమెరికాలోని ఓ ఉన్నత యూ నివర్శిటీలో సీటు పొంది ఉన్నత చదువుల కోసం దొడ్డిదారిన అక్కడు వెళ్లాడు. ఇతగాడి ఫోన్ ఆదిత్య ముఠాలోని కిరణ్ కుమార్ అనే వ్యక్తి దగ్గర వుంది. కాగా జిఆర్ఈ, టోఫెల్ ఆన్‌లైన్ పరీక్ష కాపీయింగ్‌కు సంబంధించి పక్కా సమాచారం అందుకున్న సిసిఎస్ సైబర్ క్రైం పోలీసులు ఈ ముఠాపై నిఘా వుంచగా మండల శర్వణ్ కుమార్, మండల సాయి సంతోష్, కిశోర్, ఆర్కటాల కిరణ్ కుమార్‌లు పట్టుబడ్డారు. ముఠా నాయకుడు ఆదిత్య ఫరారీలో వుండగా అతని సహచరుడు గుణశేఖర్ అమెరికాకు వెళ్లాడు. పట్టుబడ్డ ముఠాపై సైబర్ క్రైంతో పాటు ఐటి చట్టం కింద కేసులు నమోదు చేశారు. పట్టుబడ్డ నిందితుల నుంచి నాలుగు సెల్‌ఫోన్లు, సింకార్డులు, లాప్‌టాప్‌లు జప్తు చేశారు. నలుగురు నిందితులను చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈ కేసులో అమెరికాలో వున్న గుణశేఖర్‌ను భారత్‌కు రప్పించే ప్రయత్నాలు చే యసాగారు. పరారీలో వున్న ఆదిత్య కోసం గాలిస్తున్నారు. హైదరాబాద్‌లో జిఆర్ఈ, టోఫెల్ ఆన్‌లైన్ పరీక్షలో కాపీయింగ్ ముఠా పట్టుబడడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ సమావేశంలో సిసిఎస్ డిసిపి స్నేహ మెహ్రా, సైబర్ క్రైం ఎసిపి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జిఒ 317 ద్వారా ట్రాన్స్‌ఫర్ అయిన

ఉపాధ్యాయుల బదలీలకు అవకాశం

12 నుంచి 14 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: రాష్ట్రంలో 317 జీవో మూలంగా బదలీలు కాబడిన ఉపాధ్యాయులకు కూడా ప్రస్తుత బదలీల్లో అవకాశం కల్పించారు. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వ ఉత్తర్వులు 317లో వేరే జిల్లాకు బదలీ అయిన ఉపాధ్యాయులకు పూర్వ జిల్లా సర్వీసును పరిగణనలోకి తీసుకొని ఉపాధ్యాయ బదలీలకు దరఖాస్తు చేసుకోవడానికి ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు సూచనల మేరకు అవకాశమివ్వనున్నట్లు విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల నేపథ్యంలో తన కార్యాలయంలో మంత్రి విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే ప్రారంభమైన ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల ప్రక్రియ కొనసాగుతుందని మంత్రి తెలిపారు. జీవో 317 కింద బదలీ అయిన ఉపాధ్యాయులు తాజాగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 12 నుంచి 14వ తేది వరకు అవకాశం కల్పించినట్లు మంత్రి స్పష్టం చేశారు. ఉపాధ్యాయులందరికీ సమన్యాయం చేకూర్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. ఇప్పటికే వచ్చిన 59వేల దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయబడిందని మంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం 317 జీవోతో బదలీ పొంది వేరే జిల్లాలకు వెళ్లిన వారి బదలీ దరఖాస్తుల అనంతరం ఉపాధ్యాయుల సీనియారిటీ లిస్టును ప్రకటించనున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్రకటించిన ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల షెడ్యూల్‌లో మార్పులు జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన మార్పు చేయబడిన షెడ్యూల్‌ను ఒకటి, రెండు రోజుల్లో ప్రకటించే అవకాశం ఉంది.

16, 17 తేదీల్లో సీనియారిటీ లిస్టు ప్రకటన

తెలంగాణ రాష్ట్రంలో 317 జీవో ద్వారా బదలీ కాబడిన ఉపాధ్యాయులకు కూడా ప్రస్తుత బదలీలు, పదోన్నతులకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చిన నేపథ్యంలో ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల షెడ్యూల్‌లో మార్పు చోటు చేసుకుంది. మారిన షెడ్యూల్‌ను పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేన మంగళవారం ప్రకటించారు. 12 నుంచి 14 వరకు 317 జీవో ద్వారా బదలీ అయిన ఉపాధ్యాయులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. 14, 15 తేదిలోన వారి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్‌ను పూర్తి చేయాలి. 16, 17 తేదిల్లో వారి సీనియారిటీ లిస్టును ప్రకటిస్తారు. 18 నుంచి 20 వరకు సీనియారిటీ లిస్టుపై అభ్యంతరాలను స్వీకరిస్తారు. 21, 22 తేదిలోన తుది సీనియారిటీ లిస్టును ప్రకటిస్తారు. 23న హెడ్మాష్టర్స్‌కు ఎడిట్ ఆప్షన్ అవకాశం కల్పించారు. 24న హెడ్మాష్టర్స్ బదలీలు చేస్తారు. 25న హెడ్మాష్టర్స్ బదలీల అనంతరం ఖాళీలను ప్రకటిస్తారు. 26 నుంచి 28 వరకు స్కూల్ అసిస్టెంట్స్‌కు హెడ్మాష్టర్స్‌గా పదోన్నతులు కల్పిస్తారు. మార్చి 1, 2 తేదిల్లో స్కూల్ అసిస్టెంట్ వెకెన్సీ లిస్టు

ప్రకటించడం.. స్కూల్ అసిస్టెంట్స్ బదలీలకు వెబ్ ఆప్షన్లు కల్పిస్తారు. మార్చి 3న ఎడిట్ ఆప్షన్ కల్పించారు. మార్చి 4, 5 తేదిల్లో స్కూల్ అసిస్టెంట్ బదలీలను చేపడతారు. మార్చి 6న స్కూల్ అసిస్టెంట్స్ ఖాళీల వివరాలను ప్రకటిస్తారు. మార్చి 7 నుంచి 9 వరకు ఎస్‌జీటీల నుంచి ఎస్ఏలుగా ప్రమోషన్లను చేపడతారు. మార్చి 10 నుంచి 12 ఎస్‌జీటీల వెకెన్సీల లిస్టును ప్రకటించి.. బదలీలకు వెబ్ ఆప్షన్లను ఇస్తారు. మార్చి 13న ఎడిట్ ఆప్షన్ ఇచ్చారు. మార్చి 14న ఎస్‌జీటీల బదలీలను చేపడతారు. మార్చి 16 నుంచి 30 వరకు అన్ని రకాల అభ్యంతరాలను స్వీకరిస్తారు. గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మార్చి 4తో బదలీలు, పదోన్నతుల ప్రక్రియ ముగియనుండగా.. మారిన షెడ్యూల్ ప్రకారం మార్చి 14తో బదలీలు, పదోన్నతుల ప్రక్రియ ముగియనుంది.

మహిళాలోకానికి స్ఫూర్తిప్రదాత రమాబాయి అంబేద్కర్

పార్లమెంటు సభ్యుడు తిరుమావలవన్

ఆమె నిశ్శబ్ద విప్లవం : ప్రజా వాగ్గేయకారుడు గద్దర్

మాతా రమాబాయి అంబేద్కర్ 125వ జయంతి వేడుకలు

మాతా రమాబాయి అంబేద్కర్‌ను త్యాగానికి చిహ్నంగా అభివర్ణిస్తూ తమ సంఘీభావం ప్రకటిస్తున్న తిరుమావలవన్, గద్దర్, మహేశ్వర్‌రాజ్, మదన్‌బాబు తదితరులు

హైదరాబాద్ (రవీంద్రభారతి), ఫిబ్రవరి 7, ప్రభాతవార్త : తన భర్త బి.ఆర్.అంబేద్కర్‌కు చేదోడువాదోడుగా అన్నివిషయాల్లో ఎంతగానో పూర్తి సహాయసహకారాలు అందిస్తూ ఆయన ఆలోచనలు, భావాలను ఆచరిస్తూ యావత్ మహిళాలోకానికి స్ఫూర్తిప్రదాతగా నిలిచి మహిళామణి రమాబాయి అంబేద్కర్ అని పార్లమెంటు సభ్యుడు తిరుమావలవన్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరును దేశ పార్లమెంటు నూతన భవనానికి ఆయన పేరుపెట్టడంలో ఎవ్వరికీ ఏవిధమైన, ఏమాత్రం అభ్యంతరాలు ఉండరాదని స్పష్టం చేశారు. ఆల్ ఇండియా కాన్ఫెడరేషన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ ఆర్గనైజేషన్స్, నూతన పార్లమెంటు భవన నామకరణ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో చారిత్రాత్మక మాతా రమాబాయి అంబేద్కర్ 125వ జయంతి వేడుకలు రవీంద్రభారతి ప్రధాన మందిరంలో మంగళవారం రాత్రి ఘనంగా జరిగాయి. ముందుగా అతిథులు మాతా రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రజావాగ్గేయకారుడు గద్దర్ మాట్లాడుతూ మాతా రమాబాయి అంబేద్కర్ నిశ్శబ్ద విప్లవమన్నారు. దేశంలో మహిళలకు 50శాతం విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్‌చేస్తూ ఆనాడే ఆమెకు మనమిచ్చే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ జాతీయ కోఆర్డినేటర్ కె.మహేశ్వర్‌రాజ్, కమిటీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మదన్‌బాబు, చంద్రప్రభ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాతా రమాబాయి అంబేద్కర్‌ను త్యాగానికి చిహ్నంగా అభివర్ణిస్తూ తమ సంఘీభావం ప్రకటించారు.

మేలో 'సెట్'లు పూర్తి

ఎంసెట్, ఇసెట్, ఐసెట్‌ల షెడ్యూలు విడుదల

హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: రాష్ట్రంలో వివిధ ఉన్నత విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ ఎంట్రన్స్ పరీక్షలు మే నెలలోనే పూర్తి చేయనున్నారు. ఎంసెట్ పరీక్షలతో ప్రారంభించి పీజీ ఈసెట్ పరీక్షలతో సెట్స్ పరీక్షలను ముగించడానికి రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ ఖరారు చేసింది. మే 7 నుంచి ఎంసెట్ పరీక్షలను ప్రారంభించనుంది. మే 7 నుంచి 11 వరకు ఎంసెట్ ఇంజనీరింగ్ విభాగపు పరీక్షలను నిర్వహిస్తారు. మే 12 నుంచి 14 వరకు ఎంసెట్ అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను కొనసాగిస్తారు. రాష్ట్రంలో వివిధ సెట్స్ పరీక్షల నిర్వహణ కోసం మంగళవారం విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రితోపాటు విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ వెంకటరమణ, కార్యదర్శి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. వివిధ ప్రవేశ పరీక్షలను సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణ కోసం అధికారులందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. మే 7 నుంచి 14 వరకు ఎంసెట్ పరీక్షలను నిర్వహించనున్నారు. ఎంసెట్ పరీక్షలను జేఎన్‌టీయూ నిర్వహిస్తుంది. మే 18న ఎడ్ సెట్ పరీక్షను మహాత్మాగాంధీ యూనివర్సిటీ నిర్వహించనుంది. మే 20న ఈసెట్ పరీక్షను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించనుంది. మే 25న లాసెట్, పీజీలాసెట్ పరీక్షను సైతం ఉస్మానియా యూనివర్సిటీనే నిర్వహించనుంది. మే 26, 27 తేదిల్లో ఐ సెట్ పరీక్షను కాకతీయ యూనివర్సిటీ ప్రకటించనుంది. మే 29 నుంచి జూన్ 1 వరకు పీజీ ఈసెట్ పరీక్షలను జేఎన్‌టీయూ నిర్వహించనున్నట్టు మంత్రి ప్రకటించారు.

ఎంసెట్‌లో ఇంటర్ మార్కుల వెయిటేజీపై త్వరలో నిర్ణయం

ఎంసెట్‌లో ఇంటర్ మార్కులకు వెయిటేజీ ఇవ్వడం అంశంపై ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది. గతంలో ఇంటర్ మార్కులకు ఎంసెట్‌లో వెయిటేజీ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే కరోనా నేపథ్యంలో గత రెండేళ్లుగా ఎంసెట్‌లో ఇంటర్ మార్కులకు వెయిటేజీ ఇవ్వలేదు. ఇప్పటికే చాలా ప్రవేశ పరీక్షల్లో వెయిటేజీ మార్కులను తొలగించిన నేపథ్యంలో ఈ ఏడాది నుంచి ఎంసెట్‌లో ఇంటర్ మార్కుల వెయిటేజీని తొలగించే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోంది. ఇంటర్ మార్కులకు వెయిటేజీ ఇవ్వడం వలన పెద్దగా ఉపయోగం ఉండటం లేదని అధికారులు చెబుతున్న నేపథ్యంలో ప్రభుత్వం దీనిపై త్వరలోనే నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ప్రభుత్వ నిర్ణయం అనంతరం ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది.

అమెరికాలో చదువుతూ

విదేశాల్లో చదివే విద్యార్థులకు టోకరా

సిసిఎస్‌కు చిక్కిన ముగ్గురు కేటుగాళ్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ఓ యువకుడు తనతో పాటు కెనడా, అమెరికాలో చదివే 12 మందిని టార్గెట్ చేసి వారిని నిండా ముంచిన ఓ కేటుగాడి ఉదంతమిది. ఈ గోల్‌మాల్‌లో అతగాడి తండ్రితో పాటు మరో వ్యక్తిని సిసిఎస్ పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించారు. దీని కి సంబంధించిన వివరాలను సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్ మంగళవారం మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్‌కు చెందిన దేవరశెట్టి గౌతం అనే యు వకుడు కొంతకాలం క్రితం అమెర

టీం కోసం త్యాగానికి సిద్ధం

నాగ్‌పూర్: ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమ్ మేనేజ్‌మెంట్ కోరితే తన ఓపెనింగ్ స్థానాన్ని త్యాగం చేసేందుకైనా తాను సిద్ధంగా ఉన్నానని టీమిండియా వైస్ కెప్టన్ కెఎల్ రాహుల్ తెలిపాడు. జట్టు అవసరం కోసం మిడిలార్డర్‌లోనైనా బ్యాటింగ్ చేస్తానని చెప్పాడు. ఈ సిరీస్ గెలవడం తమకు చాలా ముఖ్యమని, వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ చేరడమే తమ లక్ష్యమని రాహుల్ స్పష్టం చేశాడు. నాగ్‌పూర్ వేదికగా గురువారంనుంచి ప్రారంభమయ్యే తొలి టెస్ట్‌తో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో టీమిండియా కనీసం రెండు విజయాలు సాధిస్తేనే డబ్ల్యుటిసి ఫైనల్ బెర్త్ దక్కుతోంది. ఈ క్రమంలోనే విజయం కోసం ముమ్మర సాధన చేస్తోంది. ఈ సిరీస్‌లో రోహిత్ శర్మతో కలిసి ఓపెనింగ్ చేసేది ఎవరా? అనే చర్చ జోరుగా సాగుతోంది. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో సెంచరీల మోత మోగించిన శుభ్‌మన్ గిల్‌నే ఓపెనర్‌గా ఆడించాలని హర్భజన్‌సింగ్ వంటి మాజీ క్రికెటర్లు సూచించారు. ఇక తొలిటెస్ట్ నేపథ్యంలో కెఎల్ రాహుల్ మీడియాతో మాట్లాడాడు. తుది జట్టు ఎంపికతో పాటు తన బ్యాటింగ్ పొజిషన్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఇంకా తొలి టెస్టు ఆడే తుది జట్టును నిర్ణయించలేదు. టీమ్‌లో ఇంకా కొన్ని ఖాళీలను పూర్తి చేయాల్సి ఉంది. నేను ఓపెనర్‌గానే రావాలని అనుకోవడం లేదు. జట్టు కోరితే మిడిల్ ఆర్డర్‌లో ఆడడానికి కూడా నాకు ఎలాంటి ఇబ్బంది లేదు. భారత్‌లో టర్నింగ్ ఉంటాయి కాబట్టి ముగ్గురు స్పిన్నర్లతో ఆడాలని మాత్రం అనుకుంటున్నాం. అయితే మ్యాచ్ ప్రారంభ రోజు పిచ్‌ను చూసిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటాం. పరిస్థితులకు తగ్గట్టు బ్యాటింగ్ చేస్తాం. స్వేచ్ఛగా షాట్లు ఆడే అవకాశం ఉంటే దూకుడుగా ఆడుతాం. లేదంటే రెగ్యులర్ టెస్ట్ క్రికెట్ బ్యాటింగ్ టెంప్లెట్ ఉపయోగిస్తాం. ఒక ప్లాన్‌తో బరిలో దిగి అలాగే ఆడాలని అనుకోవడం లేదు. గ్రౌండ్‌లోకి దిగిన తర్వాత ప్లాన్‌లో మార్పులు చేయాల్సి వచ్చినా చేయడానికి సిద్ధంటాఉంటాం. ఆస్ట్రేలియా టీమ్‌ప్రాక్టీస్ గేమ్స్ ఆడటం లేదు. అయితే ప్రాక్టీస్ గేమ్స్ ఆడాలా? వద్దా? అనేది వారిఇష్టం.వార్మప్ మ్యాచ్‌ల వల్ల పెద్దగా ఒరిగేదీ ఏమీ ఉండదని నా అభిప్రాయం. వాళ్ల టీమ్ పటిష్టంగా ఉంది.ఎలాప్రాక్టీస్ చేయాలో వాళ్లకు తెలుసు. ఆస్ట్రేలియాలో చాలా మంది లెఫ్ట్ హ్యాండర్లుఉన్నారు. ఇది మాకుసవాల్‌గా మారవచ్చు. అయితే మహ్మద్ సిరాజ్, రవిచంద్రన్ అశ్విన్‌లకు లెఫ్ట్ హ్యాండర్ బ్యాటర్లపై మంచి రికార్డు ఉంది. వారిని చక్కగా వాడుకుంటాం. ఈ సిరీస్ తప్పకుండా గెలవాలి. అందుకే స్పిన్నర్లను ఎదుర్కొవడానికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాం. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ ఆడటం లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకే ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగాలనుకుంటున్నాం అని రాహుల్ చెప్పుకొచ్చాడు.

గెలవడమే మా లక్ష్యం: కెఎల్ రాహుల్

మియాందాద్‌కు వెంకటేశ్ ప్రసాద్ దిమ్మతిరిగే కౌంటర్!

ముంబయి: పాకిస్తాన్ మాజీ కెప్టెన్ జావెద్ మియాందాద్‌కు టీమిండియా మాజీ ఫాస్ట్‌బౌలర్ వెంకటేశ్ ప్రసాద్ దిమ్మతిరిగే కౌంటర్ ఇచ్చాడు. ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఆసియాకప్ వేదికను మార్చడంలో బిసిసిఐ కీలకపాత్ర పోషించిందంటూ అసహనం వెళ్లగక్కిన మియాందాద్ పాక్‌లో ఆడడానికి నిరాకరిస్తున్న టీమిండియాను గోటూ హెల్ అంటూ వ్యంగ్యంగా పేర్కొన్నాడు. క్రికెట్‌లో పెద్దన్నలా వ్యవహరించాల్సిన బిసిసిఐ తొత్తుగా మారిందన్నాడు. బిసిసిఐచెప్పినట్లు ఆడిగే ఐసిసి ఉండి ప్రయోజనం ఏంటని అసహనం వ్యక్తం చేశాడు. మియాందాద్ వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకున్న వెంకటేశ్ ప్రసాద్ ట్విటర్ వేదికగా భగ్గుమన్నాడు. పాకిస్తాన్‌తో ఆడకపోవడం వల్ల టీమిండియాకు ఒరిగేదేం ఉండదు. ఎటొచ్చి మనతో వాళ్లు ఆడకపోతే వాళ్లే తీవ్రంగా నష్టపోవడం ఖాయం. ఈ విషయం తెలుసుకుంటే బెటర్. మీ వ్యాఖ్యలతో పాక్ క్రికెట్‌ను మరింత ఊబిలోకి నెట్టేస్తున్నారు. నరకానికి వెళ్లేది మేం కాదు మీరే. సిద్ధంగా ఉండండి. ప్రపంచ క్రికెట్‌ను బిసిసిఐ శాసిస్తుందని నిరాధార ఆరోపణలు చేయడం తగదు. మీ వైఖరిని మార్చుకోండి. ప్రస్తుతం మీ దేశంలో శాంతి భద్రతలు సరిగా లేవు. సెక్యురిటీ కారణంగానే టీమిండియా ఆడేందుకు నిరాకరించింది. ఇదే విషయాన్ని కేంద్ర క్రీడామంత్రి అనురాగ్‌ఠాకూర్ కూడా పేర్కొన్నారు. తటస్థ వేదికపై ఆడేందుకు భారత్ అంగీకరించినట్లు గుర్తించడం మానేసి ఇలా పనికిమాలిన ఆరోపణలు చేయడం సరికాదు అని ఆగ్రహం వ్యక్తం చేశాడు.

సీల్ తీయని ఫోన్ పోగొట్టుకున్న కోహ్లి

ఈ బాధ వర్ణనాతీతం అంటూ ట్వీట్!.. జొమాటో ఫన్నీ కామెంట్!



నాగ్‌పూర్: టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి తన కొత్త మొబైల్‌ను పోగొట్టుకున్నాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియాలో జరగనున్న బోర్డర్ గవాస్కర్ సిరీస్ కోసంనాగ్‌పూర్‌లో ఉన్న కోహ్లి నెట్స్‌లో చెమ టోడ్చుతున్నాడు. అయితే మంగళవారం కోహ్లి చేసిన ట్వీట్ నెట్టింట వైరల్‌గా మారింది. కొత్త ఫోన్‌ను కనీసం అన్‌బాక్స్ చేయకుండానే పోగొట్టుకోవడం కంటే బాధాకరమైన విషయం మరొకటి ఉండదు. మీరు ఎవరైనా ఆ ఫోన్‌ను చూశారా? అని విరాట్ కోహ్లి ట్వీట్ చేశాడు. విరాట్ కోహ్లి ఫోన్ పోయిందనే ఈ ట్వీట్ క్షణాల్లో వైరలవగా అతని అభిమానులు అతన్ని ఓదార్చే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే ఫుడ్ డెలివరి సంస్థ జొమాటో విరాట్ కోహ్లికి అదిరిపోయే బదులిచ్చింది. బాబీ ఫోన్‌నుంచి ఐస్‌క్రీమ్ ఆర్డర్‌ఇచ్చేందుకు ఏమాత్రం సందేహించొద్దు.అది ఖచ్చితంగా నీకు సాయపడుతుంది అని రిప్లే ఇచ్చింది. ఈ ట్వీట్‌కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఫ్రీగా తమ బిజినెస్‌ను అడ్వైజ్ చేసుకుంటుందని కొందరు ఫ్యాన్స్ కామెంట్ చేయగా మరికొందరు మాత్రం జొమాటో ఆర్డర్ చేయడం కంటే ఐస్‌క్రీం తినకుండా ఉండటం మేలని కామెంట్ చేస్తున్నారు. మొత్తానికి కోహ్లి మొబైల్ ఫోన్ పోవడం ఏమో కానీ జొమాటో వార్తల్లో నిలిచింది. విరాట్ కోహ్లి తన ఫ్యామిలీ మెంబర్స్ కోసం ఆ ఫోన్‌ను కొనుగోలు చేయగా ఆ మొబైల్‌ను కనీసం ఓపెన్ చేయకుండానే వాళ్లు తీసుకెళ్లిపోయినట్లు నెటిజన్లు అంచనావేస్తున్నారు. మరికొందరు మాత్రం ఏ మొబైల్ కోసం ఈ పెయిడ్ ట్వీట్ అని విరాట్‌ను ప్రశ్నిస్తున్నారు. వివో ఫోన్ ప్రమోషన్స్‌లో భాగంగానే ఈ ట్వీట్ చేశాడని కామెంట్ చేస్తున్నారు. అయితే విరాట్ తన ట్వీట్‌లో ఎలాంటి బ్రాండ్ మెన్షన్ చేయలేదని, నిజంగానే అతని మొబైల్ పోయినట్లుందని మరికొందరు అంటున్నారు.

భారత్‌తో తొలి టెస్ట్‌మ్యాచ్‌కు కామెరూన్ గ్రీన్ దూరం

హైదరాబాద్: భారత్, ఆస్ట్రేలియా మధ్య జరగనున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి రంగం సిద్ధమైంది. గురువారం నుంచి నాగ్‌పూర్ వేదికగా జరిగే తొలి టెస్ట్‌తో ఈ నాలుగు టెస్ట్‌ల సిరీస్ ప్రారంభం కానుంది. ఇప్పటికే ఇరు జట్లు తమ సన్నాహకాలను పూర్తి చేసుకున్నాయి. 2004 నుంచి సొంతగడ్డపై టీమిండియాను ఓడించలేకపోతున్న ఆస్ట్రేలియా ఈ సారి ఆ ముచ్చట తీర్చుకోవాలనుకుంటుంది. ఈ క్రమంలోనే భారత కండిషన్స్‌కు తగ్గట్లు స్పిన్ బౌలింగ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు బెంగళూరు సమీపంలో ప్రాక్టీస్ క్యాంప్‌లో చెమటోడ్చింది. వారం రోజుల శిక్షణ అనంతరం నాగ్‌పూర్ చేరుకుంది. అయితే టీమ్ కాంబినేషన్ ఇప్పుడు ఆ జట్టుకు సమస్యగా మారింది. వేలి గాయానికి గురైన కామెరూన్ గ్రీన్ తొలి టెస్ట్ ఆడటం లేదని ఆ జట్టు సీనియర్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ ఇప్పటికే స్పష్టం చేశాడు. దాంతో తుది జట్టు ఎంపిక ఆసీస్‌కు సవాల్‌గా మారింది. ముఖ్యంగా మూడు సమస్యలు ఆ జట్టును వేధిస్తున్నాయి. గాయంతో దూరమైన కామెరూన్ గ్రీన్ స్థానంలో మాథ్యూరెన్‌షాను ఆడించాలా? లేక పీటర్ హ్యాండ్స్‌కోంబ్‌కు అవకాశం ఇవ్వాలా? అనేది ఆసీస్ మేనేజ్‌మెంట్ తేల్చుకోలేకపోతోంది. ఇక ఎడమ పాదం గాయంతో జోష్ హాజెల్ వుడ్ కూడా తొలి టెస్ట్ ఆడటంపై సందేహాలు నెలకొన్నాయి. ఒకవేళ అతను దూరమైతే అతని స్థానంలో లాన్స్ మోరిస్, స్కాట్ బోలాండ్‌లో ఎవర్ని ఆడించాలనేది కూడా తేల్చుకోలేకపోతోంది. టర్నింగ్ ట్రాక్‌లపై స్పెషలిస్ట్ స్పిన్నర్ నాథన్ లియోన్‌కు జతగా ఎవర్ని ఎంపిక చేయాలనే కూడా ఆసీస్‌మేనేజ్‌మెంట్‌కు సమస్యగా మారింది. ఓపెనర్లుగా ఉస్మాన్ ఖవాజా, డేవిడ్ వార్నర్‌లు బరిలోకి దిగనున్నారు. ఈ ఇద్దరూ సొంతగడ్డపై అద్భుత ప్రదర్శన కనబర్చారు. అదే జోరును భారత్‌లోనూ కొనసాగించాలనుకుంటున్నారు. భారత పరిస్థితులపై వార్నర్‌కు మంచి అనుభవం ఉంది. మిడిలార్డర్‌లో మార్నస్ లబుషేన్, స్టీవ్‌స్మిత్ ఆడనుండగా కీపర్‌గా అలెక్స్ క్యారీ బరిలోకి దిగనున్నాడు. స్మిత్ సూపర్ ఫామ్‌లో ఉండటం ఆ జట్టుకు కలిసొచ్చే అంశం. గాయంతో దూరమైన కామెరూన్ గ్రీన్ స్థానంలో పీటర్ హ్యాండ్స్‌కోంబ్ ఆడే అవకాశం ఉంది. గ్రీన్ గైర్హాజరీతో ఆసీస్‌కు ఓ బౌలింగ్ ఆప్షన్ తగ్గనుంది. జోష్ హాజెల్ వుడ్ గాయంపై క్లారిటీ లేకపోయినప్పటికీ దూరమైతే స్కాట్ బోలాండ్ జట్టులోకి రానున్నాడు. అతనికి అన్‌క్యాప్ ప్లేయర్ లాన్స్ మోరిస్ పోటీ ఎదురవనుంది. నాథన్ లియోన్‌కు అండగా అష్టన్ అగర్, అనామక ప్లేయర్ టోడ్ మూర్ఫీ బరిలోకి దిగే అవకాశం ఉంది. ఆసీస్ సైతం ముగ్గురు స్పిన్నర్లు, ఇద్దరు పేసర్లతో బరిలోకి దిగే అవకాశం ఉంది. గ్రీన్ స్థానంలో ఆల్‌రౌండర్ కావాలనుకుంటే ట్రావిడ్ హెడ్ జట్టులోకి వస్తాడు. ఉస్మాన్ ఖవాజా, డేవిడ్ వార్నర్, మార్నస్ లబుషేన్, స్టీవ్‌స్మిత్, అలెక్స్ క్యారీ, ట్రావిస్ హెడ్, అష్టన్ అగర్, నాథన్ లియోన్, ప్యాట్ కమిన్స్, జోష్ హాజెల్ వుడ్, టోడ్ మూర్ఫీలు తుది జట్టులో ఉంటారని అంచనా.

టీమిండియా, ఆస్ట్రేలియా టెస్టు

వన్డే సిరీస్ పూర్తి షెడ్యూల్

న్యూఢిల్లీ: ఈ నెల 9 నుంచి భారత్‌లో ఆస్ట్రేలియా జట్టు పర్యటన షురూ కానుంది. ఒకటిన్నర నెల పాటు ఈ పర్యటన సాగనుంది. ఇందులో భాగంగా టీమిండియా, ఆస్ట్రేలియా జట్ల మధ్య 4 టెస్టులు, 3 వన్డేలు జరగనున్నాయి. బోర్డర్స్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా జరిగే తొలి టెస్టుకు నాగ్‌పూర్ వేదిక కానుంది. టెస్టుల్లో ప్రస్తుతం ఆస్ట్రేలియా నెంబర్ వన్ ర్యాంకులో కొనసాగుతుండగా, టీమిండియా రెండో స్థానంలో ఉంది. ఈ టెస్టు సిరీస్‌ను టీమిండియా కైవసం చేసుకుంటే ఐసిసి ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం లభిస్తుంది. ప్రస్తుతం ఐసిసి ప్రపంచ టీ20, వన్డే ర్యాకింగ్స్‌లో టీమిండియానే నెం.1 స్థానంలో ఉంది. ఆసీస్‌తో టెస్టు సిరీస్ కూడా నెగ్గితే అయిదు రోజుల ఫార్మాట్లోనూ అగ్రపీఠం భారత్ వశమవుతుంది.

టీమిండియా, ఆసీస్ మధ్య మ్యాచ్‌ల వివరాలు తొలి టెస్టు ఫిబ్రవరి 9 నుంచి 13 వరకు నాగ్‌పూర్‌లో జరుగుతుంది. రెండో టెస్టు ఫిబ్రవరి 17 నుంచి 21 వరకు ఢిల్లీలో ఉంటుంది. మూడో టెస్టు మార్చి 1 నుంచి 5 వరకు ధర్మశాల వేదిక కానుంది. నాలుగో టెస్టు మార్చి 9 నుంచి 13 వరకు అహ్మదాబాద్‌లో ఉంటుంది. తొలి వన్డే మ్యాచ్ మార్చి 17న ముంబయిలో జరగనుంది.

రెండో వన్డే మార్చి 19న విశాఖపట్నంలో, మూడో వన్డే మార్చి 22 చెన్నైలో జరుగుతుంది. చివరిసారిగా భారత్, ఆసీస్ మధ్య 2020, 21లో టెస్టు సిరీస్ జరగ్గా 2,1తో భారత్ విజేతగా నిలిచింది. ఆస్ట్రేలియా గడ్డపై జరిగిన ఈ సిరీస్ భారతటెస్టు చరిత్రలో చిరస్మరణీయంగా మిగిలిపోతుంది.

అంతకుముందు, 2018,19లో 2,1తోనూ, 2016,17లో 2,1తోనూ ఆస్ట్రేలియాపై భారత్ సిరీస్‌లను కైవసం చేసుకోవడం విశేషం. ఈ నేపథ్యంలో సొంతగడ్డపై జరగనున్న 4 టెస్టుల సిరీస్‌లోనూ టీమిండియానే ఫేవరెట్‌గా బరిలో దిగుతోంది.

ఎయిరిండియా విస్తరణకు టాటాల ఫోకస్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: ఎయిరిండియా టాటాల గూటికి తిరిగొచ్చి యేడాది గడుస్తోంది. అప్పుల ఊబిలో కూరుకుపోయిన ప్రభుత్వ రంగ విమానయాన సంస్థను నాలుకు డిమాండ్ గణనీయంగా పెరుగుతుందని కంపెనీ భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే చైనాకు వెలుపల తమ ఈవీ తయారీ ప్లాంట్ కోసం ప్రణాళిక కలిగి ఉన్నట్లు పలు నివేదికలు పేర్కొన్నాయి. అయితే ప్లాంటు ఏర్పాటు ఎక్కడ ఉండాలనే దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని, భారత్‌లో ఏర్పాటు అవకాశాలున్నాయని కంపెనీ గ్లోబల్ సిఇఒ అన్నారు. ప్రధానంగా లాజిస్టిక్ ఖర్చులు, ఇతర ప్రయోజనాలను పరిగణలోకి తీసుకుని ఆసియాలో అవకాశాలను అన్వేషిస్తున్నామని జిమ్ రోవాన్ వెల్లడించారు. గతేఆది కంపెనీ భారత మార్కెట్లో తన వ్యాపారాన్ని విస్తరించాలని ప్రకటించింది. ముఖ్యంగా సెకండ్ హ్యాండ్ వాహనాల విభాగం నుంచి మూడింట ఒక కాపాడే బాధ్యతను తిరిగి టాటాలే తీసుకున్నారు. తమ మహారాజాను తిరిగి వెనక్కి కొనుగోలు చేసిన టాటా గ్రూప్ దానిని లాభదాయకమైన కంపెనీగా మార్చే పనిలో పడింది. దేశంలో అతిపెద్ద విమానయాన సంస్థగా ఎదిగే క్రమంలో కంపెనీ భారీ విస్తరణకు ప్లాన్ చేసింది. ఇందుకోసం బోయింగ్, ఎయిర్ బస్ సంస్థలకు పెద్ద ఆర్డర్లను అందించింది. వారి నుంచి దాదాపు 200 ఎయిర్ క్రాఫ్ట్‌లను కొనుగోలు చేయనున్నట్లు తెలుస్తోంది. ఎయిరిండియా దేశీయ దిగ్గజ ప్రభుత్వ బ్యాంకులైన స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, బ్యాంకు ఆఫ్ బరోడా నుంచి సుమారు రూ.18వేల కోట్ల రుణాన్ని పొందాలని యోచిస్తోంది. ఈ మొత్తాన్ని ప్రస్తుతం కంపెనీకి ఉన్న అప్పుల స్వల్పకాల రీఫైనాన్సింగ్ కోసం వినియోగించాలని టాటలు నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీర్ఘకాలిక రుణ వ్యూహాన్ని ఖరారు చేసే వరకు ఈ చర్యలు ఉపయోగపడతాయని నివేదిక పేర్కొంది. టాటాలు ఎయిర్ ఇండియాను కొనుగోలు చేసిన తర్వాత ముందుగా ఫోకస్ పెట్టింది దాని పనితీరును మెరుగుపర చడంపైనే.

ఆన్-టైమ్ పనితీరును మెరుగుపరచడానికి, విమాన వ్యవధి ఆధారంగా భోజనం, సేవా స్థాయిలను ప్రామాణీకరించడానికి ఖాళీలను పూరించింది. దీనికి తోడు ఆపరేటింగ్ ఎఫిషియన్సీని పెంచేందుకు విమానయానంలోని తన అన్ని కంపెనీలను ఏకతాటిపైకి తెచ్చి ఒకటే సంస్థగా మార్చాలని నిర్ణయించింది. దీని వల్ల టాటాలకు ఖర్చులు కూడా తగ్గుతాయి.

భారత్‌లో వోల్వో ఈవీ ప్లాంట్!



ముంబై, ఫిబ్రవరి 7: అదానీ గ్రూప్ కంపెనీల్లో పోర్ట్స్ వ్యాపారం కూడా మంచి పనితీరుతో ముందుకు సాగుతోంది. అయితే హిండెన్‌బెర్గ్ ఉదంతం తర్వాత షేర్ల తాకట్టు నుంచి విడిపించాలని గ్రూప్ నిర్ణయించడంతో ఇన్వెస్టర్లలో నమ్మకం కొంతమేర పెరిగింది. దీంతో చాలా అదానీ కంపెనీల షేర్లు మంగళవారం లాభాల్లోకి వచ్చాయి. అయితే మూడో త్రైమాసిక ఫలితాలను అదానీ పోర్ట్స్ మంగళవారం విడుదల చేసింది. అయితే ఇవి అంచనాలకు పూర్తి భిన్నంగా ఉన్నాయి. మార్కెట్ వర్గాల అంచనాలను అందుకోవడంలో పూర్తిగా కంపెనీ వెనకబడింది. విడుదలైన ఫలితాల ప్రకారం త్రైమాసికంలో కంపెనీ నికర లాభం 16శాతం మేర క్షీణించి రూ.1,316 కోట్లుగా నమోదైంది. అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ కంపెనీ ఈ యేడాది నిరాశపరిచినప్పటికీ గత యేడాది ఇదే కాలంలో రూ.1,567 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. మార్కెట్లో బ్రోకరేజ్ సంస్థలు సగటున కంపెనీ మూడవ త్రైమాసికంలో 11.8 శాతం మేర పెరిగి రూ.1,647.1 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేశాయి. అయితే యేడాది ప్రాతిపదికన ఆదాయం 25శాతం మేర పెరిగి కార్గో రవాణా 4శాతం మేర తగ్గినట్లు తేలింది. ప్రస్తుతం అదానీ గ్రూప్ కంపెనీలు భారీ రుణ భారాన్ని మోస్తున్నాయని హిండెన్ బెర్గ్‌తో పాటు మరింత మంది చెబుతున్న సంగతి విదితమే. అయితే 2024 ఆర్థిక సంవత్సరంలో వ్యాపారం ద్వారా వచ్చే అదనపు ఆదాయాన్ని కంపెనీ తన రుణాల చెల్లింపునకు వినియోగించాలని నిర్ణయించింది. దీని ద్వారా కంపెనీ దాదాపు రూ.5వేల కోట్ల రుణాన్ని గడువుకు ముందుగా చెల్లించాలనుకుంటున్నట్లు తెలిపింది.

అదానీ పోర్ట్స్ లాభాల్లో 16% క్షీణత

ముంబై, ఫిబ్రవరి 7: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా రెండో రోజూ నష్టాలతో ముగిసాయి. ఉదయం ఊగిసలాట మధ్య ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. ఉదయం సెన్సెక్స్ 60,511.32 వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైంది. ఇంట్రాడేలో 60,655.14-60,063.49 పాయింట్ల మధ్య ట్రేడయింది. చివరికి సెన్సెక్స్ 220.86 పాయింట్లు క్షీణించి 60,286.04 పాయింట్ల వద్ద నిలిచింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 17,790.10 పాయింట్ల వద్ద ట్రేడింగ్ ప్రారంభించి ఇంట్రాడేలో 17,811.15-17,652.55 పాయింట్ల మధ్య ట్రేడయింది. చివరికి నిఫ్టీ 43.10 పాయింట్లు క్షీణించి 17,721.50 పాయింట్ల వద్ద నిలిచింది. కోటక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, బజాన్ ఫిన్‌సర్వ్, ఎల్‌అండ్‌టి, ఎస్‌బిఐ, టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సి, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టాటా స్టీల్, ఐటిసి, సన్‌ఫార్మా, మారుతి సుజుకి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టాటా మోటార్స్, హిందుస్థాన్ యూనిలీవర్, విప్రో, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఇన్ఫోసిస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. గత కొన్ని రోజులుగా తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్న అదానీ గ్రూప్ కంపెనీల షేర్లలో మంగళవారం కొంత శాతంపెరిగి రూ.399.40 వద్ద అప్పర్ సర్క్యూట్‌ని తాకింది. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ కూడా లాభాల్లో ముగిసింది. రామ్‌కో సిమెంట్స్ మూడో త్రైమాసిక ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. లాభంలో 18 శాతం క్షీణత నమోదైంది. ఇంధనం, విద్యుత్ సహా నిర్వహణ వ్యయాలు పెరగడమే దీనికి కారణమని తెలిపింది. కంపెనీ షేరు 2.59 శాతం పెరిగి రూ.701.20 వద్ద నిలిచింది.

వాణిజ్యం

స్టాక్ సూచీలకు రెండోరోజూ నష్టాలే

పసిడి ధరలు పైపైకి

ముంబై, ఫిబ్రవరి 7: బంగారం కొనే వారికి ఇది ఊహించని షాక్ అనే చెప్పాలి. రికార్డుస్థాయిలో ధరలు పెరుగుతున్నాయి. ఇక మంగళవారం కూడా బంగారం ధరలు మళ్లీ పెరిగాయి హైదరాబాద్‌లో 10గ్రాముల బంగారం ధర రూ.52,650గా ఉంది. 24 క్యారెట్ల బంగారం ధర రూ.57,440గా ఉంది. మంగళవారం 10 గ్రాముల బంగారం ధర రూ.250 పెరిగింది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.52,650గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.57,440గా ఉంది. కిలో వెండి ధర రూ.74 వేలుగా ఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.52,800గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,590గా ఉంది. వెండి ధర రూ.71,200గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.52,650గా ఉంది. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు 57,440రూపాయలుగా ఉంది.

చాట్‌జిపిటికు పోటీగా గూగుల్ బార్డ్

వాషింగ్టన్, ఫిబ్రవరి 7: గూగులకి సవాల్‌గా దూసుకొచ్చిన చాట్‌జిపిటికి షాకింగ్ న్యూస్. టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ భారీ పెట్టుబడులతో శరవేగంగా వస్తున్న చాట్‌జిపిటి ఓపెన్‌ఎఐకి చెక్ చెప్పేందుకు గూగుల్ సిద్ధమవుతోంది. చాట్‌జిపిటికి పోటీగా సెర్చ్ ఇంజిన్ దిగ్గజం గూగుల్ సరికొత్త ఎఐ బేస్డ్ చాట్‌బాట్ 'బార్డ్'ను తీసుకొస్తోంది. దీనికి సంబంధించిన టెస్టింగ్‌ను కూడా మొదలుపెట్టింది. అతి త్వరలోనే దీన్ని అందుబాటులోకి తీసుకురానుంది. వినియోగదారుల ఫీడ్‌బ్యాక్ కోసం ఈ ఏఐ సర్వీస్ బార్డ్‌ను రిలీజ్ ఓపెన్ చేస్తున్నామని, దీని తర్వాత త్వరలోనే పబ్లిక్‌గా విడుదల చేస్తామని గూగుల్, ఆల్ఫాబెట్ సిఇఒ సుందర్ పిచాయ్ వెల్లడించారు. ఈ విషయాన్ని ప్రకటించిన ఆయన రానున్న కొద్ది వారాల్లోనే పబ్లిక్‌గా విడుదల చేస్తామని తెలిపారు. అలాగే ఏఐ వ్యవస్థలలో ఒకటైన ఆంథ్రోపిక్‌లో గూగుల్ దాదాపు 400 మిలియన్ డాలర్లు పెట్టుబడి పెడుతున్నట్లు పిచాయ్ చెప్పారు. నిజానికి ప్రయోగాత్మక సంభాషణ కృత్రిమ మేధతో కూడిన సర్వీస్ బార్డ్‌ను రెండేళ్ల క్రితమే గూగుల్ ఆవిష్కరించింది. ఎల్ఎఎండిఎ (లాంగ్వేజ్ మోడల్ ఫర్ డైలాగ్ అప్లికేషన్స్) ద్వారా అందిస్తోందని పేర్కొన్నారు. తమ విశాలమైన భాషా మోడల్స్ ఇది గొప్ప పవర్ ఇంటిలిజెన్స్, క్రియేటివిటీ కలబోతగా ఉంటుందన్నారు. కాగా టిక్‌టాక్, ఇన్‌స్టాగ్రామ్‌లను అధిగమించి చరిత్రలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న యాప్‌గా చాట్‌జిపిటి వార్తల్లో నిలిచింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Superior Printers (P) Ltd. and published at plot No. 4 - 40/1, Alugunoor, Karimnagar-505527, Ph:2223355, 2277034, 35, FAX:2277036 ; Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. RNI No.APTEL/2001/7563.Postal Licence Regd. No. H/KAR/89/12-14